శ్రీః

శ్రీమతే రామానుజాయనమః

భగవద్యామునాచార్యులవారు ప్రసాదించిన

# గీతార్థసంగ్రహమ్

(12వ అధ్యాయం)

**భక్తేః శ్రైష్ఠ్యముపాయోక్తిరశక్తస్యాఽఽత్మనిష్ఠతా।**
**తత్ప్రకారాస్త్వతిప్రీతిర్భక్తే ద్వాదశ ఉచ్యతే॥ 16**

శ్రీభగవద్యామునమునివిరచితగీతార్థసంగ్రహవ్యాఖ్యా

కవితార్కికసింహసర్వతన్త్రస్వతన్త్రశ్రీమద్వేదాన్తదేశికవిరచితా శ్రీమద్గీతార్థసంగ్రహరక్షా॥

॥ద్వాదశాధ్యాయవిషయా॥

శ్రీమాన్ వేంకటనాథార్యః కవితార్కికకేసరీ। వేదాంతాచార్యవర్యో మే సన్నిధత్తాం సదా హృది॥

మానత్వం భగవన్మతస్య మహతః పుంసస్తథా నిర్ణయస్త్రిస్రసిద్ధయ ఆత్మసంవిదఖిలాధీశానతత్త్వాశ్రయాః।

గీతార్థస్య చ సంగ్రహః స్తుతియుగం శ్రీశ్రీశయోరిత్యమూన్యర్థస్థానననసద్ధే యతిపతిస్తం యామునేయం నుమః॥ 1 ॥

శ్రీమద్వేఙ్కటనాథేన యథా భాష్యం విధీయతే । భగవద్యామునమునేయోక్తగీతాసంగ్రహరక్షణమ్॥ 2 ॥

## ॥శ్రీ గీతార్థసంగ్రహః॥

16.తా॥చం॥ అత్ర చ **భాష్యమ్**- *అనన్తరమాత్మప్రాప్తిసాధనభూతాదాత్మోపాసనాద్భక్తిరూపస్య భగవదుపాసనస్య స్వసాధ్యనిష్పాదనే శైఘ్ర్యాత్సుసుఖోత్పాదానత్వాచ్చ శ్రైష్ఠ్యం భగవదుపాసనోపాయశ్చ తదశక్తస్యాక్షర-నిష్ఠతా తదపేక్షితాశ్చోచ్యన్త ఇతి। అత్రాతిప్రీతిర్భక్తే ఇత్యస్యోపాదానముపసంహారమాత్రతావ్యఞ్జనార్థమ్। **ఉపాయోక్తిః**-అథ చిత్తం సమాధాతుం(12.9) ఇత్యాదిశ్లోకద్వయేన కృతా। భగవతి చిత్తం సమాధాతుమశక్తస్య భగవద్గుణాభ్యాసస్తత్రాప్యశక్తస్య ప్రీతిపూర్వకభగవదసాధారణకర్మకరణమ్, తస్మిన్నప్యసమర్థస్యాత్మనిష్ఠేతి క్రమః। తత్ప్రకారాః-కర్మయోగాద్యపేక్షితాః అద్వేష్టా సర్వభూతానామ్(12.13) ఇత్యాదినోక్తా ఉపాదేయగుణప్రకారాః। తథాచ తత్ర భాషితం- అనభిసంహితఫలకర్మ-నిష్ఠస్యోపాదేయాన్ గుణానాహ ఇతి। అతిప్రీతిర్భక్తే యే తు ధర్మ్యామృతమిదం యథోక్తమ్(12.20) ఇత్యాదినా అధ్యాయాన్తిమ-శ్లోకేనోక్తా। తదభిప్రేతం చైవముక్తమ్। (త)అస్మాదాత్మనిష్ఠాద్భక్తియోగనిష్ఠస్య శ్రైష్ఠ్యం ప్రతిపాదయన్నథోపక్రమ-ముపసంహరతి ఇతి॥ 16 ॥

---

### యామునమునులు(ఆళవందార్) సాయించిన

## గీతార్థసంగ్రహం

16.ప్రతిపదార్థం:-**భక్తేః శ్రైష్ఠ్యం** = (ఆత్మోపాసనకంటెను)భగవదుపాసనమనెడి భక్తియొక్కశ్రేష్ఠత, **ఉపాయోక్తిః** = ఆ భక్తికి ఉపాయాన్ని తెలుపటమును, **అశక్తస్య** = భక్తిలో శక్తిలేనివానికి **ఆత్మనిష్ఠతా** = ఆత్మోపాసనమును, **తత్ప్రకారాః** = కర్మయోగం మొదలైనవాటికి కావలసిన గుణాలయొక్క ప్రకారములును **భక్తే అతిప్రీతిః తు** = తన భక్తునిపై అతిప్రీతియు **ద్వాదశే** = పన్నెండవ అధ్యాయములో **ఉచ్యతే** = చెప్పబడుచున్నవి.

మోక్షలాభాన్నిచ్చే స్వభావంచేత(కృష్ణుడు) ప్రసాదించిన గీతలో పన్నెండవ అధ్యాయము భక్తియోగం తెలిసినవానికి స్వీకరించవలసిన పలు గుణములను, ఆ భక్తియోగమందు (సర్వేశ్వరునికిగల)అతిప్రీతియు నిశ్చయమైనది, అందరిచేతను అనుంధింపబడదగిన వాక్యములతో బాగుగా చెప్పును.

శ్రీః

# ॥ అథ ద్వాదశోఽధ్యాయః ॥

**భా॥ భక్తియోగనిష్ఠానాం ప్రాప్యభూతస్య పరస్య బ్రహ్మణో భగవతో నారాయణస్య నిరఙ్కుశైశ్వర్యం సాక్షాత్కర్తుకామాయార్జునయానవధికాతిశయకారుణ్యౌదార్యసౌశీల్యాదిగుణసాగరేణ సత్యసఙ్కల్పేన భగవతా స్వైశ్వర్యం యథావదవస్థితం దర్శితమ్; ఉక్తం చ తత్త్వతో భగవజ్జ్ఞానదర్శనప్రాప్తీనామైకాన్తికా-త్యన్తికభగవద్భక్త్యేకలభ్యత్వమ్। అనన్తరమాత్మప్రాప్తిసాధనభూతాదాత్మోపాసనాత్ భక్తిరూపస్య భగవ-దుపాసనస్య స్వసాధ్యనిష్పాదనే శైఘ్ర్యాత్సుసుఖోపాదానత్వాచ్చ శ్రైష్ఠ్యమ్, భగవదుపాసనోపాయశ్చ తదశక్త-స్యాక్షరనిష్ఠతా, తదపేక్షితాశ్చోచ్యన్తే। భగవదుపాసనస్య ప్రాప్యభూతోపాస్యశ్రైష్ఠ్యాత్ శ్రైష్ఠ్యం తు *యోగినా మపి సర్వేషాం మద్గతేనాన్తరాత్మనా। శ్రద్ధావాన్ భజతే యో మాం స మే యుక్తతమో మతః॥(6.47) ఇత్యత్రోక్తమ్।**

1.తా.చం.॥ ప్రసక్తాయా భక్తేశ్శ్రైష్ఠ్యాదికముచ్యత ఇతి ద్వాదశాధ్యాయార్థసఙ్గతిం వక్తుం పూర్వోక్త-మనువదన్ భక్తియోగప్రకరణే వైశ్వరూప్యప్రదర్శనసఙ్గతిమప్యర్థాద్వివనక్తి - **భక్తియోగనిష్ఠానా**మితి। సాక్షాత్కృతే హి పూర్ణోపాసనం శక్యమ్, ఉపాస్యత్వఫలత్వోపయుక్తాకారేణ తత్ప్రకాశనం చ యుక్తమితి భావః। ప్రస్తుత-సాక్షాత్కారాదికారణప్రధానసఙ్గతిస్థలమాహ-**ఉక్తం చే**తి। స్వప్రకాశనహేతుః కారుణ్యాదికమ్। తదైవ కార్యసిద్ధ్యర్థం సత్యసఙ్కల్పత్వోక్తిః। ఉపాయఫలనిర్దేశానన్తరం ఫలావిలమ్బాద్యుక్తిరితి సఙ్గతిమాహ-**అనన్తర**మితి। ఏతేన భక్తేః శ్రైష్ఠ్యముపాయోక్తిరశక్తస్యాత్మనిష్ఠతా। తత్ప్రకారాస్త్వతిప్రీతిర్భక్త ద్వాదశ ఉచ్యతే ॥ (16)ఇతి సంగ్రహశ్లోకోఽపి వ్యాఖ్యాతః। *అతిప్రీతిరిత్యాదినా సంగృహీతస్య ద్వాదశాధ్యాయాన్తిమశ్లోకార్థస్య భాష్యే చకారేణ సంగ్రహః। ఉపక్రాన్తోపసంహార-మాత్రరూపత్వాత్తస్య పృథగనుక్తిః। అస్మిన్నధ్యాయే యోగవిత్తమయుక్తతమాదిశబ్దైః ప్రశ్నోత్తరగతైస్తారతమ్యమాత్ర ముచ్యతే। తచ్చోపాస్యప్రకర్షహేతుకఫలతారతమ్యనిబన్ధనం కిం న స్యాదిత్యత్రాహ- **భగవదుపాసనస్యే**తి। సంప్రతి-

## శ్రీకృష్ణస్వామిదాసుడు రచించిన గీతార్థవివరణము- పన్నెండవ అధ్యాయము వెనుకటి అధ్యాయముతో సంగతియు, ఈ అధ్యాయార్థసంగ్రహమును.

వెనుకటి అధ్యాయం చివరన ప్రస్తావించబడిన భక్తియోగశ్రేష్ఠతనీ, భక్తితో సంబంధమున్న విషయాలనీ ఈ అధ్యాయంలో చెప్తున్నాడు. సర్వేశ్వరుడి విశ్వరూపసాక్షాత్కారం కలిగితేనే పూర్ణమైన ఉపాసనం చేయటం సాధ్యం గనుక, భక్తియోగనిష్ఠులకు ప్రాప్యమైనవాడు, పరబ్రహ్మం, జ్ఞానాదిగుణాలు నిండుగానున్న భగవానుడైన నారాయణుడి అప్రతిహతమైన ఐశ్వర్యాన్ని ప్రత్యక్షంగా దర్శించాలని కోరిన అర్జునుడికి అనంతమైన పరత్వంగల దయ, ఔదార్యం, సౌశీల్యం మొదలైన గుణాలకు సముద్రమైనవాడు, అప్రతిహతసంకల్పంగల భగవానుడు తన ఐశ్వర్యాన్ని యథావస్థితంగా చూపేడు. కరుణ, ఔదార్యం సౌశీల్యం గలవాడుగనుక తనను తానే దర్శింపజేసేడు. అప్రతిహతమైన సంకల్పంగలవాడుగనుక అతడు చూపటానికి ఆటంకమేమీ లేదు. వెనుకటి అధ్యాయం చివరన భగవానుడిని యథావస్థితంగాతెలిసికొని దర్శించిపొందటానికి అనంతమైన అనన్యభక్తియే ఉపాయమని చెప్పబడింది. ఈవిధంగా ఉపాయాన్నీ, ఫలాన్నీ వెనుకటి అధ్యాయంచివరన చెప్పిన తరువాత, ఈ ఉపాయం ఈ ఫలాన్ని తొందరగానూ దుర్లభత్వంలేకుండా సాధించిస్తుందని చూపటానికి ఆత్మని పొందటానికి సాధనంగానున్న ఆత్మోపాసనంకంటే భక్తిరూపమైన భగవదుపాసనం తనఫలాన్ని సాధించిస్తుందని ఈ అధ్యాయారంభంలో చూపబడు తున్నది. ఆ తరువాత భగవదుపాసనానికి ఉపాయమూ, భగవదుపాసనంలో శక్తిలేనివాడు ఆత్మను ఉపాసిస్తాడు అనే విషయమూ, కర్మయోగం మొదలైనవాటికి కావలసిన గుణాల ప్రకారాలు, ఆత్మోపాసకుడికంటే భక్తియోగనిష్ఠుడి శ్రేష్ఠత చెప్పబడుతున్నవి. భక్తియోగంచేత పొందబడే ప్రాప్యమైన సర్వేశ్వరుడు ఆత్మోపాసనచేత పొందబడే జీవాత్మకంటే శ్రేష్ఠుడన్నదానితో భగవదుపాసనానికి ఆత్మోపాసనకంటే ఉన్న శ్రేష్ఠత 'యోగినామపి" (6.47) అని ఆరంభమయే శ్లోకంలోనే చెప్పబడింది గనుక ఇక్కడ ఆవిషయం అర్జునుడిచేత అడగబడలేదు.

**అర్జున ఉవాచ-**

**ఏవం సతతయుక్తా యే భక్తాస్త్వాం పర్యుపాసతే ।**
**యే చాప్యక్షరమవ్యక్తం తేషాం కే యోగవిత్తమాః ॥ 1**

**భా॥ ఏవం-*మత్కర్మకృత్(11.55) ఇత్యాదినోక్తేన ప్రకారేణ, సతతయుక్తాః-భగవన్తం త్వామేవ పరం ప్రాప్యం మన్వానాః, యేభక్తాః, త్వాం-సకలవిభూతియుక్తమనవధికాతిశయసౌన్దర్య-సౌశీల్యసార్వజ్ఞ్య సత్యసఙ్కల్పత్వాద్యనన్తగుణసాగరం పరిపూర్ణముపాసతే; యే చాప్యక్షరం-ప్రత్యగాత్మ-స్వరూపం, తదేవ చావ్యక్తం-చక్షురాదికరణానభివ్యక్త స్వరూపముపాసతే; తేషాముభయేషాం కే**

---

పన్నాంశే పునః ప్రశ్నో న యుక్త ఇతి భావః।

అవ్యవహితవాక్యసఙ్గతివ్యఞ్జనార్థమాసత్తివశాదౌచిత్యాచ్చైవంశబ్దానూదితమాహ-**మత్కర్మకృదిత్యాదినోక్తేన ప్రకారేణే**తి। సతతయుక్తశబ్దోఽత్ర సతతయోగాశంసాపర ఇత్యభిప్రాయేణాహ-**భగవన్తం త్వామేవ పరం ప్రాప్యం మన్వానా** ఇతి। *మత్పరమ ఇతి హి పూర్వశ్లోకోక్తమ్। సుగ్రహత్వానుగుణాకారసూచనార్థం **సకలే**త్యాదినా *త్వామితి నిర్దేశస్య ప్రాగుపదేశదివ్యచక్షుర్భ్యాం ప్రతిపన్నవిభూత్యాదివైశిష్ట్యపరత్వం దర్శితమ్। యద్వా *పర్యుపాసతే ఇత్యత్రోపసర్గాభిప్రేతోక్తిరియమ్। తదాహ-**పరిపూర్ణమి**తి। అక్షరశబ్దస్య ప్రకృతావీశ్వరే చ ప్రయోగాదిహ తద్వ్యావృత్త్యర్థ

---

1.ప్రతిపదార్థం: **అర్జునః ఉవాచ** = అర్జునుడు చెప్పెను- **ఏవం** = వెనుకటి శ్లోకంలో చెప్పినప్రకారం **సతతయుక్తాః** = నీతో ఎల్లప్పుడును చేరియుండవలెనని భావించిరో, **యే భక్తాః** = ఏ భక్తులు **త్వాం** = నిన్ను **పర్యుపాసతే** = పరిపూర్ణముగా ఉపాసించుచున్నారో, **యే చాపి** = ఎవరుకూడ **అవ్యక్తం** = ఇంద్రియాలచేత తెలియబడని **అక్షరం** = జీవాత్మస్వరూపాన్ని (ఉపాసిస్తున్నారో) **తేషాం** = ఈ రెండువర్గాలవారిలో **కే** = ఎవరు **యోగవిత్తమాః** = తమ ఫలమును తొందరగా పొందుదురు?

వ్యా. వెనుకటి అధ్యాయంలో చెప్పబడిన భగవదుపాసకులు ఆత్మోపాసకులు అనే ఇద్దరిలో ఎవరు తమ ఫలాన్నితొందరగా పొందుతారని అర్జునుడు అడుగుతున్నాడు. (**ఏవం**) "**మత్కర్మకృత్**"(11.55) అని ఆరంభమయే వెనుకటి శ్లోకంలో చెప్పినరీతిలో "**భక్తాస్త్వాం పర్యుపాసతే**" అని తరువాత భగవదుపాసకులనే ఎత్తుకొనటంవలన ముందరి శ్లోకంలో చెప్పబడిన భక్తియోగనిష్ఠులని ఇక్కడ "**ఏవం**" అని అనువదించటం ఉచితం. (**సతతయుక్తాః యే భక్తాః**) భగవానుడవైన నిన్నే ఎల్లప్పుడు చేరియుండాలని భావిస్తున్న భక్తులెవరో. "**యుక్తాః**" అన్నప్పుడు "**క్త**"ప్రత్యయం, "**ఆశంసాయాం**" (కోరికయందు) అనే అర్థంలో వచ్చినది. సాధనదశ అనిగాని సాధ్యదశ అనిగాని భేదంలేకుండా వీరు ఎప్పుడూ సర్వేశ్వరునితో చేరియుండాలనే కోరుతున్నవారు. అందుచేత శ్లోకంతాలూకు ఉత్తరార్ధంలో చెప్పబడే ఆత్మోపాసకులు సాధనదశలో సర్వేశ్వరుడితో చేరియుండాలని కోరినా, సాధ్యదశలో సర్వేశ్వరుడితో చేరియుండటం కోరనివారని తెలుస్తున్నది. ఈ విధంగా ఇతడిని వీరు ప్రాప్యముగకూడా భావించటానికి కారణం ఏమిటంటే (**త్వాం**) వెనుక ఉపదేశించినప్రకారం, విశ్వరూపంలో చూపినప్రకారం నిత్యవిభూతి, లీలావిభూతి అనే లోకాలనే రెండు పెద్దసంపదలను గలవాడై, అనన్తమైన పరత్వంతోనున్న సౌందర్యం. సౌశీల్యం, సమస్తమూ తెలియటమనే(సర్వజ్ఞత్వ) లక్షణం, అప్రతిహతమైన సంకల్పం, మొదలైన కల్యాణగుణాలకు స్థానమైన సముద్రంగా నీవున్నందున నీతో ఎప్పుడూ చేరియుండాలని కోరుతున్నారని భావం. "**మత్పరమః**" అని వెనుకటి శ్లోకంలో చెప్పినట్లుగా "నిన్నే పరమప్రాప్యంగా తలచేవారు" అని తాత్పర్యార్థం. (**యే త్వాం పర్యుపాసతే**) ఎవరు ఈవిధంగా నిన్ను పరిపూర్ణంగా ఉపాసిస్తున్నారో. (**యే చాపి అక్షరం అవ్యక్తం**) ఎవరు కన్ను మొదలైన ఇంద్రియాలతో దర్శించలేని తమాత్మస్వరూపాన్ని ఉపాసిస్తున్నవారో. (**అక్షరం**) అక్షరశబ్దం పరమాత్మవిషయంలోనూ అచేతనమైన ప్రకృతివిషయంలోనూ ఉపయోగించబడుతున్నప్పటికీ ఇక్కడ ప్రకరణబలంచేతనూ, ఔచిత్యంచేతను

**యోగవిత్తమాః- కే స్వసాధ్యం ప్రతిశీఘ్రగామిన ఇత్యర్థః। *భవామి న చిరాత్పార్థ (7) ఇత్యుత్తరత్ర యోగవిత్తమత్వం శైఘ్ర్యవిషయమితి హి వ్యఙ్జయిష్యతే॥ 1 ॥**

**శ్రీభగవానువాచ-**

**మయ్యావేశ మనో యే మాం నిత్యయుక్తా ఉపాసతే ।**
**శ్రద్ధయా పరయోపేతాస్తే మే యుక్తతమా మతాః ॥ 2**

**భా॥ అత్యర్థమత్ప్రియత్వేన మనో మయ్యావేశ్య శ్రద్ధయా పరయోపేతాః నిత్యయుక్తాః-**

---

మాహ- ప్రత్యగాత్మస్వరూపమితి। అవ్యక్తశబ్దస్యాక్షరశబ్దసమభివ్యాహృతాచిద్విశేషత్వవ్యుదాసాయాహ-**తదేవ చావ్యక్త**మితి। యచ్ఛబ్దత్రయాభావాదుత్తరే చ విశేషణవిశేష్యవ్యక్తేరత్రోపాస్యత్రయపరత్వమనుచితమితి భావః। *పఞ్చవింశక-మవ్యక్తం షడ్వింశః పురుషోత్తమః । ఏతజ్ఞ్జాత్వా విముచ్యన్తే యతయశ్శాన్తబుద్ధయః॥ ఇతి **యమస్మృతి**వచనేఽపి పురుషోత్తమాదర్వాచీన ఏవావ్యక్తశబ్దః। అత్ర యోగవిత్తమశబ్దాభిప్రేతమాధిక్యం దర్శయతి-**కే స్వసాధ్య**మితి। ప్రశ్నస్యో-పాస్యాధిక్యాదిపరత్వం మా భూత్; ఉక్తార్థపరత్వే కిం ప్రమాణమిత్యత్రాహ-**భవామీ**తి। ప్రశ్నాన్యథానుపపత్త్యైవ పారిశేష్యాదయమర్థస్సిద్ధః; ఉత్తరవాక్యే తు స్పష్టః। *క్లేశోఽధికతరస్తేషామ్(5) ఇతి చాక్షరనిష్ఠాత్ప్రకర్ష ఉచ్యత ఇతి భావః॥1॥

---

జీవస్వరూపాన్నే చెప్పుతున్నది. (**అవ్యక్తం**) "**అవ్యక్తమక్షరే లీయతే**"(సుబాల.) మొదలైన వాక్యాల్లో అక్షరశబ్దంతో కలిపి చెప్పబడే అవ్యక్తశబ్దం అచేతనాన్నే చెప్పేదైనా, ఇక్కడ "**యే యే**" అని రెండుసారులు యచ్ఛబ్దం చెప్పబడటంచేత మూడవదైన అచేతనాన్ని ఉపాసించటాన్ని ఇక్కడ చెప్పటానికి సాధ్యంకాదు. కనుక అక్షరశబ్దానికి విశేషణంగానే అవ్యక్తశబ్దాన్ని గ్రహించాలి. కన్ను మొదలైన ఇంద్రియాలకి అందని అక్షరం(జీవుడు) అని అర్థం తేరుతున్నది. "**పంచవింశకమవ్యక్తంషడ్వింశః పురుషోత్తమః॥ ఏతత్ జ్ఞాత్వా విముచ్యన్తే యతః శాన్త బుద్ధయః॥**" (ఇరవైయైదవ తత్త్వమైన జీవుడు అవ్యక్తమనబడుతున్నాడు. ఇరవైయారవ తత్త్వమైన పరమాత్మ పురుషోత్తముడే. దీనిని తెలిసికొని ఇంద్రియనిగ్రహమున్న యతులు మోక్షాన్ని పొందుతున్నారు) అని యమస్మృతిలోకూడా అవ్యక్తశబ్దం పురుషోత్తముడి కంటే తక్కువవాడైన జీవుడినిగురించే ప్రయోగించబడింది. (**తేషాం కే యోగవిత్తమాః**) భగవదుపాసకులు, ఆత్మోపాసకులు అనే రెండురకాలైనవారిలో ఎవరు తమఫలాన్ని తొందరలో పొందుతున్నారు? ఉపాసించబడే వస్తువుతో ఉపాసకులకున్న శ్రేష్ఠత ఆరవ అధ్యాయంలో చివరి శ్లోకంలోనే తెలుపబడింది. కనుక దాన్ని గురించి ఇక్కడ ప్రశ్నించవలసిన ఆవశ్యకతలేదు. కనుక, తొందరలో ప్రయోజనాన్ని పొందటమనే శ్రేష్ఠతని గురించే ఇక్కడ ప్రశ్నించబడినట్లు గ్రహించవలెను. "**భవామి న చిరాత్ పార్థ**"(7)అని ఏడవశ్లోకంలో సమాధానం చెప్పేటప్పుడు తొందరలో ఫలాన్ని పొందేవారు తన ఉపాసకులే అని కృష్ణుడు చూపటం దీనిని బలపరుస్తున్నది. అయిదవ శ్లోకంలో "**క్లేశోధికతరస్తేషాం అవ్యక్తాసక్తచేతసామ్**" అని ఆత్మోపాకులు భగవదుపాసకులవలె తొందరలో సులభంగా తమ ఫలాన్ని పొందటంలేదని చెప్పటం దీన్నే చూపుతున్నది. 1.

2.ప్రతిపదార్థం:**శ్రీభగవాన్ ఉవాచ** = భగవానుడు చెప్పుచున్నాడు **మనః** = తమ మనసును **మయి** = నామీద **ఆవేశ్య** = పెట్టి **పరయా శ్రద్ధయా ఉపేతాః** = గొప్పదైన శ్రద్ధతో **నిత్యయుక్తాః** = నాతో ఎల్లప్పుడును కలసియుండాలనే కోరుతున్నవారై **యే మాం ఉపాసతే** = ఎవరు నన్ను (ప్రాప్యముగా) ఉపాసిస్తున్నారో, **తే** = వారు **మే యుక్తతమాః మతాః** = నాచే శ్రేష్ఠులైన యోగులుగా భావించబడుతున్నారు.

వ్యా. నన్నే ప్రాప్యంగా భావించి ఉపాసించేవారే ఆత్మోపాసకులకంటెను శ్రేష్ఠులు అని అంటున్నాడు. (**మయి మనః ఆవేశ్య**) తమమనసులో నన్నే ప్రాప్యముగా తలుచుకొనేవిధంగా ఆశింపజేసి. ఆత్మోపాసకుడు కూడా సర్వేశ్వరుడిని ఉపాయంగాభావించి మనస్సులో అభినివేశంకలిగి ఉంటారుగనుక అటువంటి ఆత్మోపాసకుడికంటే శ్రేష్ఠుడు ఇతడని, ఇతడివిషయంలో అంతమాత్రమే కాకుండా, "నన్ను ప్రాప్యంగానూ

**నిత్యయోగం కాంక్షమాణాః యే మాముపాసతే- ప్రాప్యవిషయం మనో మయ్యావేశ్య యే మాముపాసత ఇత్యర్థః। తే యుక్తతమాః మే మనాః- మాం సుఖేనాచిరాత్ప్రాప్నువన్తీత్యర్థః॥ 2 ॥**

***యేత్వక్షరమనిర్దేశ్యమవ్యక్తం పర్యుపాసతే।***
***సర్వత్రగమచిన్త్యం చ కూటస్థమచలం ధ్రువమ్॥*** ***3***

***సన్నియమ్యేన్ద్రియగ్రామం సర్వత్ర సమబుద్ధయః***
***తే ప్రాప్నువన్తి మామేవ సర్వభూతహితే రతాః॥*** ***4***

***క్లేశోऽధికతరస్తేషామవ్యక్తాసక్తచేతసామ్।***
***అవ్యక్తా హి గతిర్దుఃఖం దేహవద్భిరవాప్యతే॥*** ***5***

**భా॥ యే త్వక్షరం-ప్రత్యగాత్మస్వరూపం, అనిర్దేశ్యమ్-దేహాదన్యతయా దేవాదిశబ్దా-**

2.తా.చం.॥ మయ్యావేశ్యేత్యత్రోపాసనాన్యథానుపపత్తిలభ్యవిషయీకరణమాత్రపరత్వే నిష్ప్రయోజన-త్వాదక్షరనిష్ఠస్యాప్యుపాయతయా భగవతి చిత్తావేశసామ్యాత్తద్వ్యవచ్ఛేదార్థమాహ-**ప్రాప్యవిషయ**మితి॥ 2 ॥

భావించి మనసును అభినివేశపరచి" అన్నంతగా అర్థం చెప్పుకొనవలెను. (**పరయా శ్రద్ధయా ఉపేతాః**)నన్ను పొందవలెననే నిశ్చయంచేత చాలా శ్రద్ధతో భక్తియోగానుష్ఠానం చేస్తున్నారు అని భావం. (**నిత్యయుక్తాః**) ఉపాయదశలో మాత్రమేకాకుండా ప్రాప్యదశలోకూడా నాతో కలిసి ఉండాలనే కోరుతున్నవారు. వెనుకటి శ్లోకంలో సతతయుక్త శబ్దంవలె ఈ నిత్యయుక్తశబ్దంకూడా సాధనదశలోమాత్రం సర్వేశ్వరుడితో కలిసియుండాలని కోరే ఆత్మోపాసకుల కంటెను భిన్నత్వాన్ని చూపుతున్నది. (**యే మాం ఉపాసతే**) ఎవరు నన్ను ఉపాసించుచున్నారో. (**తే యుక్తతమాః మే మతాః**) వారు ఆత్మోపాసకులకంటె శ్రేష్ఠమైన యోగ్యులని నాచే భావింపబడుతున్నారు. సుఖంగా (దుర్లభులుగా కాకుండా) తొందరలోనే నన్ను పొందుతున్నారని భావం. 2.

3-5.ప్రతిపదార్థం:***అనిర్దేశ్యం*** = (దేహముకంటెను వేరైనందున దేవాది శబ్దములచేత) చెప్పబడలేనిది, ***అవ్యక్తం*** = (కన్ను మొదలగు ఇంద్రియములచేత గ్రహించబడలేనిది, ***సర్వత్రగం*** = అన్నిదేహములోనున్నను ***అచిన్త్యం చ*** = (ఆయా దేహస్వరూపముగ) తలచుటకుగూడ సాధ్యము కానిదియు, ***కూటస్థం*** = అన్ని దేహములకును సామాన్యమైనదియు ***అచలం*** = తన స్వరూపమును వదలనిది, ***ధ్రువం*** = నిత్యమైనదియునగు ***అక్షరం*** = జీవాత్మస్వరూపమును ***ఇన్ద్రియగ్రామం సన్నియమ్య*** = నేత్రాది ఇంద్రియములను వాటివాటి పనులలో అభినివేశము పొందకుండునట్లు నియమించుచు ***సర్వత్ర సమబుద్ధయః*** = అన్ని దేహములయందును ఉండునట్టి ఆత్మలపైనను (జ్ఞానముచేత) అవి సమమైనవే అనుబుద్ధిగలవారు ***సర్వభూతహితే రతాః*** = అన్ని జీవరాసులకును హితమును చేయవలెనను కోరికతోనున్న ***యేతు పర్యుపాసతే*** = ఎవరు ప్రాప్యముగా ఉపాసించుచున్నారో ***తే*** = వారు ***మాం ప్రాప్నువన్తి ఏవ*** = నాతోసమానమైన జ్ఞానస్వరూపముగల (తమ)ముక్తాత్మస్వరూపమును పొందుటయే చేయు చున్నారు. ***అవ్యక్తాసక్తచేతసాం తేషాం*** = (తమ)జీవాత్మస్వరూపముయందు ఆశపడిన ఆ కైవల్యనిష్ఠులకు ***క్లేశః*** = శ్రమము ***అధికతరః*** = జ్ఞానులశ్రమముకంటెను ఎక్కువైనది. ***అవ్యక్తా గతిః*** = జీవాత్మస్వరూపమందు అభినివేశముచెందు మనసుయొక్క దశ ***దేహవద్భిః*** =దేహాత్మాభిమానులచేత ***దుఃఖం అవాప్యతే హి*** = చాల శ్రమపడి పొందుతున్నారుగదా!

వ్యా. జ్ఞానియొక్క శ్రేష్ఠతని వెనుకటి శ్లోకంలో చెప్పేడు. ఆ జ్ఞానికంటెను కైవల్యనిష్ఠుడి తక్కువతనం ఇక మూడు శ్లోకాలలో చెప్తున్నాడు. (**అనిర్దేశ్యం**) దేహంకంటెను వేరైనది గనుక, దేహాన్ని చెప్పే దేవ,మనుష్యాది శబ్దములచేతచెప్పబడదగనిది. అన్నివిధాలుగను చెప్పబడదగినది కాదని చెప్తే, తాను చెప్పియుండటం, వేదశాస్త్రాలు ఈ ఆత్మని చెప్పటమూ, కుదరకపోవునుగనుక, ఈ విధంగా అర్థం చెప్పటమే ఇక్కడ తగును. సాధారణంగా

**నిర్దేశ్యం, (అ)తత ఏవ చక్షురాదికరణానభివ్యక్తం, సర్వత్రగమచిన్త్యం చ-సర్వత్ర-దేవాదిదేహేషు వర్తమానమపి తద్విసజాతీయతయా తేనతేన రూపేణ చిన్తయితుమనర్హం, తత ఏవ కూటస్థం- సర్వ సాధారణం, తత్తద్దేవాద్యసాధారణాకారాసంబద్ధమిత్యర్థః, అపరిణామిత్వేన స్వాసాధారణాకారాన్న చలతి**

3-5.తా.చం.॥ అక్షరనిష్ఠస్యాపకర్షమాహ-*యే త్వక్షరమిత్యాదిశ్లోకత్రయేణ। సర్వప్రకారనిర్దేశనిషేధస్య స్వవచనవిరోధాదిదుష్టత్వాద్యథావస్థితస్వరూపే నిషేధ్యతయా వివక్షితం నిర్దేశవిశేషం సహేతుకమాహ- **దేహాదన్యతయే**తి। యద్యపి దేహాదన్యస్మిన్నపి దేహిని దేహద్వారా దేవాదిశబ్దాః ప్రవర్తన్తే; తథాఽపి వివిచ్య నిర్దేష్టవ్యే ప్రకృతిసంబన్ధరహితే చాపవృక్తాత్మస్వరూపే తావత్తాదృశవృత్తిరపి న సంభవతీత్యభిప్రాయః। **తత ఏవ**-దేహాదన్యత్వాదేవేత్యర్థః। అత్యన్తానభివ్యక్తత్వవివక్షాయాం *ఉపాసత ఇతి స్వవాక్యేనాపి విరోధ ఇత్యభిప్రాయేణాహ-**చక్షురాదికరణానభివ్యక్త**మితి। సర్వత్రగమిత్యత్రాణుత్వశ్రుతివిరోధపరిహారాయాహ-**దేవాదిదేహేష్వి**తి। యద్వా నిషేధస్య చిన్త్యత్వస్య ప్రసక్త్యర్థం *సర్వత్రగమిత్యుక్తమిత్యాహ-**దేవాదిదేహేషు వర్తమానమపీ**తి। **తేనతేన రూపేణే**తి ఆత్మచిన్తావిధివిరోధాచ్చిన్త్యత్వమాత్రనిషేధో న శక్యత ఇతి భావః। **తత ఏవ కూటస్థ**మితి తత్తద్విలక్షణత్వాదిత్యర్థః। అనేకేషాం సంతన్యమానానాం పురుషాణాం సాధారణో హి పూర్వః పురుషః కూటస్థః; అత్ర తు సాధారణ్యమాత్రం లక్ష్యత ఇత్యాహ-**సర్వసాధారణ**మితి। తేన కూటశబ్దనిర్దిష్టమాయాధ్యక్షత్వం వా రాశివత్స్థితత్వమ్ వా వదన్తః

దేహంకంటే వేరైన ఆత్మని, దేహాన్ని చెప్పే శబ్దాలు చెప్తున్నప్పటికీ, ఇక్కడ విడదీసి చెప్పబడే ప్రకృతిసంబంధంలేని ముక్తాత్మస్వరూపానికి దేహం లభించదు గనుక, దేహాన్ని చెప్పే శబ్దంచేత దానిని చెప్పటం కుదరదని గుర్తించదగును. (**అవ్యక్తమ్**) ఈవిధంగా దేహంకంటే వేరైనదిగనుకనే కన్ను మొదలైన ఇంద్రియాలచేత తెలియబడదు. "అసలు తెలియబడేది కాదు" అని అర్థం చెప్తే, తరువాత '**పర్యుపాసతే**' అని ఈ ఆత్మని ఉపాసించుతున్నట్లు చెప్పటం కుదరకపోవునుగనుక ఇలాగే అర్థం చెప్పుకొనవలెను. (**సర్వత్రగం**) దేవ,మనుష్యతిర్యక్ స్థావరమనే నాలుగురకాల దేహాలలోనూ ఉండేది. అణువైన ఆత్మ అంతటా ఒకే సమయంలో ఉండటం కుదరదు గనుక, ప్రతీకాలంలోనూ అన్నిరకాలైనదేహాల్లోనూ ఉన్నదని అర్థం చెప్పాలి. లేదా, తరువాత (**అచిన్త్యం**) అని చెప్పబడటాన్ని అనుసరించి దానికి ప్రతికోటియైన చింత్యవస్తువులైన దేవాదిదేహాలు 'సర్వత్ర' శబ్దంచేత ఎత్తుకొనబడుతున్నవని చెప్పవచ్చు. (**అచిన్త్యం చ**) ఈ విధంగా అన్ని దేహాలలో ఉన్నప్పటికీ, వాటికంటే వేరైనదిగనుక, ఆయా దేహాలుగా తలుచు కొనటానికి తగినదికాదు. 'అచిన్త్యం' అన్నపదానికి "అన్నివిధాలుగను తలుచుకొనటానికి అసాధ్యమైనది" అని అర్థంచెప్తే, ఆత్మని తలుచుకొనేటట్లు విధించే వేదవాక్యాలు వ్యర్థమౌతాయిగనుక ఈ విధంగా అర్థం చెప్పుకొనవలెను. (**కూటస్థం**) ఈ విధంగా ఆయాదేహాలకంటే భిన్నమైనది గనుక, అన్ని దేహాలకీ సామాన్యమైనది. ఒక సంతతిలోనున్న మనుష్యులకు సామాన్యమైన మూలపురుషుడు 'కూటస్థుడు అనబడుతున్నాడు. ఇక్కడ కూటస్థశబ్దం లక్షణావృత్తిచేత వంశస్థులందరికీ సామాన్యమైయుండటాన్ని చెప్తున్నది. కొందరు కూటస్థశబ్దానికి 'మాయ' అని అర్థం చెప్పి కూటస్థశబ్దం మాయాధ్యక్షమైన నిర్విశేషచిన్మాత్రమును చెప్తుందని చెప్తారు. కొందరు కూటస్థశబ్దానికి రాశి(పోక)పోయబడిన అని అర్థం చెప్పి కూటస్థశబ్దానికి పోక(కుప్ప)లా ఉంటుందని చెప్తారు. కూటస్థశబ్దానికి ప్రసిద్ధమైన అర్థాన్ని వదలివేయటంచేతను ప్రమాణానికి విరుద్ధమైన విషయాలని చెప్పటంచేతను ఈ అర్థాలు త్యాజ్యాలు. కూటశబ్దానికి ఇనుమును లేదా బంగారాన్ని సుత్తితో కొట్టి వివిధరూపాలుగా మార్చటానికి ఆధారమైన ఇనుపదిమ్మను (Anvil) అర్థంగా చెప్పి దానివలె చలనంలేనిదీ పెరగటంగాని, తరగటంగాని లేనిది అని అర్థం చెప్పటంకూడా కూటస్థశబ్దానికి ప్రసిద్ధమైన అర్థాన్ని వదలివేసినందున ప్రకరణవిరుద్ధమూ, తగనిదియు. "ఒకే సమయంలోఅన్ని శరీరాలకీ సామాన్యమైనది కుదరదు. కాలభేదంచేత నాలుగురకములైన శరీరాలనీ ఎత్తుకొనినా, ఒక్కొక్కరకానికీ చెందిన శరీరాలన్నింటికీ ఒక్కొక్క చేతనుడిని ఎత్తుకొనటం చెప్పటంకూడా కుదరదు. కనుక అన్ని శరీరాలకీ సామాన్యమైనది ఆత్మవస్తువు అని చెప్పటం ఎలా కుదురుతుంది? అంటే, "ఒక్కొక్క చేతనుడూ ఎత్తుకొనబడదగిన ఆయా దేవ,మనుష్య,తిర్యక్,స్థావరశరీరాలచేత స్పృశించబడనిది ఈ ముక్తాత్మస్వరూపం"

**న చ్యవత ఇత్యచలం, తత ఏవ ధ్రువం-నిత్యమ్। సన్నియమ్యేన్ద్రియగ్రామం-చక్షురాదికమిన్ద్రియగ్రామం సర్వం స్వవ్యాపారేభ్యస్సమ్యఙ్నియమ్య, సర్వత్ర సమబుద్ధయః- సర్వత్ర దేవాదివిషమాకారేషు దేహేష్వ-**

ప్రసిద్ధార్థపరిత్యాగాదిభిర్నిరస్తా। అతః కూట ఏవ నిశ్చలం వృద్ధిక్షయాదిరహితమిత్యత్ర మన్దమ్। నన్వేకదా సర్వ-సాధారణత్వమసిద్ధమ్, కాలభేదేన సర్వజాతీయశరీరపరిగ్రహేఽపి సర్వవ్యక్తిపరిగ్రహో నాస్తి, అతః కథం సర్వసాధారణత్వమిత్యత ఆహ-**దేవాదీ**తి। నహ్యసాధారణా దేవత్వాదయ ఆత్మన్యవ్యవధానేన సంబధ్యన్త ఇతి భావః। ఉత్క్రాన్త్యాదిమతో జీవస్య స్పన్దనిషేధాదేరనుపపన్నత్వాదత్రాచలశబ్దవివక్షితమాహ-**అపరిణామిత్వేనే**తి। అనిత్యత్వం హి పరిణామేన వ్యాప్తమ్। తతశ్చవ్యాపకాభావాద్వ్యాప్యాభావో వివక్షిత ఇత్యపునరుక్తిరిత్యాహ-**తత ఏవ ధ్రువమి**తి। **సమ్యఙ్నియమ్యే**తి *అహింసా సత్యమస్తేయం బ్రహ్మచర్యాపరిగ్రహః (వి.ధ.104.3) ఇత్యాదికమభిప్రేత్యోక్తమ్। *శునిచైవ శ్వపాకే చ పణ్డితా స్సమదర్శినః (5.18) ఇత్యాదికమభిప్రేత్య **ఆత్మసు జ్ఞానైకా-కారతయా సమబుద్ధయ** ఇత్యుక్తమ్। **తత ఏవ**-సమబుద్ధిత్వాదేవ । **య ఏవమక్షరముపాసతే**-అక్షరశబ్దవాచ్యం ప్రత్యగాత్మానం ప్రాప్యతయా నిశ్చిత్య పరమాత్మానం తత్ప్రాపకతయోపాసతే। **తేఽపీ**తి మద్వ్యతిరిక్తప్రాప్యాన్తర-

---

అనే తాత్పర్యంగా చెప్పటానికి లోటులేదు. (**అచలం**) పరిణామంలేనిదిగనుక తనకే చెందిన స్వరూపమును చేజార్చుకొననిది. "జీవుడుఊర్ధ్వలోకాలకీ, అధోలోకాలకీ వెళ్ళును" అని శాస్త్రాలు చెప్పటంవలన దానికి విరోధం లేకుండా తన స్వరూపాన్ని వదలుకొననిది అని అర్థంచెప్పుకొనబడుతున్నది. (**ధ్రువం**) ఈవిధంగా పరిణామం లేనిది గనుక నిత్యమైనది. పరిణామాస్పదమైన వస్తువుగదా అనిత్యం కాగలదు! '**అచలం**' అని స్వరూపంనుండి జారకపోవటాన్నీ, '**ధ్రువం**' అని నిత్యత్వాన్నీకూడా చెప్పుతుందిగనుక, పునరుక్తి లేదు. (**ఇంద్రియగ్రామం సన్నియమ్య**) కన్ను మొదలైన ఇంద్రియాలన్నింటినీ తమతమ కార్యాలలో మునగకుండేటట్లు నియమించి స్వచ్ఛంగా ఉంటుంది గనుక, దానికి ఉపకరించే బాహ్యేంద్రియాలని కట్టియుంచటమే ఇక్కడ చెప్పబడుతున్నట్లు గ్రహించాలి. బాగా కట్టుబడటమంటే "**అహింసాసత్యమస్తేయం బ్రహ్మచర్యాపరిగ్రహః।**" (వి.ధ.104.3) ఏ జీవరాశికీ అహితాన్ని కలిగించకపోవటం, సత్యాన్ని చెప్పటం, దొంగతనం చెయ్యకపోవటం, బ్రహ్మచర్యం, యాచనచేయకపోవటం) మొదలైన ఆత్మగుణాలు కలిగేంతవరకు ఇంద్రియాలను నియమించటమని భావం. (**సర్వత్ర సమబుద్ధయః**) దేవతలు, మనుష్యులు మొదలైన భేదములున్న దేహాలన్నింటిలో ఉండే ఆత్మలన్నీ జ్ఞానమొక్కదానినే స్వరూపంగాగలవి గనుక వాటియందు సమత్వబుద్ధిని కలిగియున్నవారు. "**శునిచైవ శ్వపాకే చ పణ్డితాస్సమదర్శినః**"(5-18) అని గీతలోనే ఈ అర్థాన్ని వివరించటం జరిగిందిగదా! (**సర్వభూతహితేరతాః**) ఈవిధంగా అన్ని ఆత్మల స్వరూపమూ సమమైనదని తెలిసి ఆవిధంగానే ఏ జీవరాశికీ అహితాన్ని కలిగించనివారు. దేవ, మనుష్యాదిశరీరాలనే ఆత్మలుగా తలిస్తేనేకదా ఎవరైనా మరొకరికి చెడు చేస్తారు! (**యే తు అక్షరం పర్యుపాసతే**) ఎవరు ఈ విధంగా తమ ఆత్మను ప్రాప్యముగా నిశ్చయించి, పరమాత్మను ఆ ఆత్మప్రాప్తికి సాధనంగా ఉపాసిస్తున్నారో. "**తు**"శబ్దం వెనుకటి శ్లోకంలో చెప్పడిన జ్ఞానికంటే భిన్నత్వాన్ని చూపుతున్నది. "**పరి**" అనే ఉపసర్గతో చేరిన "**ఉపాసతే**" అనే పదం ప్రాప్యంగా నిశ్చయించి ఉపాసించటాన్ని చూపుతున్నది. (**తే**) నాకంటే వేరు వస్తువును కోరుతున్న ప్రయోజనాంతర పరులుకూడ. "**ఉదారాస్సర్వ ఏవైతే**" (7.18) అని నానుండి ఏదో ఒకదానిని పొందుతున్నవారుకూడా నాకు సకలఫలప్రదత్వమనే మహత్త్వాన్ని కలిగిస్తున్నారని తలుచుకొనటంచేత, వారికిని వారుకోరినదాన్ని నేను ప్రసాదిస్తున్నానని అర్థం. (**మాం ప్రాప్నువన్తి ఏవ**) నాతో సమానమైన జ్ఞానాకారం గలవారు, సంసారసంబంధంలేని తమ ఆత్మస్వరూపాన్ని పొందటమే చేస్తున్నారు. "**విష్ణుశక్తిః పరా ప్రోక్తా**"(వి.పు.6.7.61) అనిన్నీ, "**అవిభాగేన దృష్టత్వాత్**"(బ్ర.సూ.4.4.4) అనిన్నీ చెప్పినట్లుగా, సర్వేశ్వరుడినుంచి వేరుగాలేని విశేషణంగా ముక్తస్వరూపమున్నదిగనుక. (**మాం**)నన్ను అనియే దానిని ప్రయోగిస్తున్నాడు. "**తే మామేవ ప్రాప్నువన్తి**" అని శ్లోకంచెప్పబడటాన్ని అనుసరించి "కైవల్యనిష్ఠుడికి కూడా భగవత్ప్రాప్తి తరువాత ఒకప్పుడు కలగటానికి అవకాశమున్నదని అర్థం చెప్పటానికి అవకాశమున్నప్పటికీ, భాష్యకారులు ఆవిధంగా తీసుకొనకుండా, వారు తమ ముక్తస్వరూపాన్నే

**వస్థితేష్వాత్మసు జ్ఞానైకాకారతయా సమబుద్ధయః, తత ఏవ సర్వభూతహితే రతాః-సర్వభూతాహితరతిత్వా న్నివృత్తాః, సర్వభూతాహితరతిత్వం హ్యాత్మనో దేవాదివిషమాకారాభిమాననిమిత్తమ్; య ఏవమక్షర ముపాసతే, తేఽపి మాం ప్రాప్నువన్త్యేవ- మత్సమానాకారమసంసారిణమాత్మానం ప్రాప్నువన్త్యేవేత్యర్థః। *మమ సాధర్మ్యమాగతాః(14.2) ఇతి హి వక్ష్యతే। శ్రూయతే చ *నిరఞ్జనః పరమం సామ్యముపైతి (ముం.3.1.3)ఇతి। తథా అక్షరశబ్దనిర్దిష్టాత్కూటస్థాదన్యత్వం పరస్య బ్రహ్మణో వక్ష్యతే *కూటస్థోఽక్షర ఉచ్యతే। ఉత్తమః పురుషస్త్వన్యః(15.16)ఇతి। అథ పరా యయా తదక్షరమధిగమ్యతే(ముం1.1.5) ఇత్యక్షరవిద్యాయాంతు అక్షరశబ్దనిర్దిష్టం పరమేవ బ్రహ్మ, భూతయోనిత్వాదేః। తేషామవ్యక్తాసక్తచేతసాం క్లేశస్త్వధికతరః। అవ్యక్తవిషయా మనోవృత్తిః, దేహవద్భిః-దేహాత్మాభిమానయుక్తైః, దుఃఖేనావాప్యతే;**

---

నిశ్చయవన్తోఽపీత్యర్థః। **మాం ప్రాప్నువన్త్యేవ**- *విష్ణుశక్తిః పరా ప్రోక్తా(వి.పు.6.7.61) ఇత్యుక్తప్రకారేణ *అవిభాగేన దృష్టత్వాత్ (బ్ర.సూ.4.4.4) ఇత్యపృథక్సిద్ధవిశేషణభూతం ముక్తస్వరూపం మత్సమానాకారం ప్రాప్నువన్తీత్యర్థః। ప్రమేయశరీరం సాధీయః, యది ప్రమాణముపలభామహ ఇత్యాశఙ్క్య సోపబృంహణశ్రుతిముదాహరతి-**పరమం సామ్యముపైతీ**తి। నను *అథ పరా యయా తదక్షరమధిగమ్యతే(ముం.1.1.5) *అక్షరమమ్బరాన్తధృతేః (బ్ర.సూ. 1.3.9)ఇత్యాదిషు పరబ్రహ్మాసాధారణతయా ప్రయుజ్యమానమక్షరపదం కథం జీవాత్మవాచకమ్? ఉచ్యతే- *అమృతాక్షరం హరః(శ్వే.1.9), *కూటస్థోఽక్షర ఉచ్యతే(15.16) ఇత్యాదిషూక్తత్వాదిత్యాహ- **తథాఽక్షరశబ్దనిర్దిష్టాది-** త్యాదినా। *పఞ్చవింశకమవ్యక్తం షడ్వింశః పురుషోత్తమః। ఏతజ్జ్ఞాత్వా విముచ్యన్తే యతయశ్శాన్తబుద్ధయః॥ (య. స్మృ.) ఇత్యుక్తప్రకారేణావ్యక్తజీవాత్మాసక్తచేతసాం క్లేశస్త్వధికతరః, మయ్యావేశితచేతస్త్వాభావాత్। అవ్యక్తవిషయా మనోవృత్తిస్సర్వేన్ద్రియోపరతిరూపా। నను దేహవత్త్వం సనకాదీనామపి సంభవతీత్యాశఙ్క్య **దేహాత్మాభిమానయుక్తై**రిత్యుక్తమ్॥ 3-5 ॥

---

పొందుతారని అర్థంచెప్పటాన్నిబట్టి "కైవల్యానుభవానికి తరువాత భగవత్ప్రాప్తి కలుగుతున్నది" అనేపక్షం, వారు ఆదరించినది కాదని తెలుస్తున్నది. ఈవిధంగా కైవల్యనిష్ఠుడు తన ముక్తాత్మస్వరూపాన్ని ప్రాప్యంగా పొందుతున్నా దన్నదానిని "**మమ సాధర్మ్యం ఆగతాః**" (14.2) అని కృష్ణుడే ప్రసాదించబోతున్నాడుగదా!, "**నిరఞ్జనః పరమం సామ్యముపైతి**"(ముం.3.1.3)అని శ్రుతిలోనూ ఈ అర్థమే పఠించబడింది. "**కూటస్థోఽక్షర ఉచ్యతే, ఉత్తమః పురుషస్త్వన్యః**(15.16) అన్నప్పుడు అక్షరశబ్దంచేత చెప్పబడే ముక్తస్వరూపాన్ని కూటస్థశబ్దంతో ఎత్తుకొని అతడికంటే పరబ్రహ్మం వేరైనదని గీతలో చెప్పబడియుండటం ఇక్కడ గమనీయం. "**అథ పరా యయా తదక్షరమధిగమ్యతే**" (ముం.1.1.5)అనే వేదవాక్యంలోనూ, "**అక్షరమమ్బరాన్తధృతే**"(బ్ర.సూ.1.3.9)అని బ్రహ్మసూత్రాల్లోనూ పరబ్రహ్మన్ని అక్షరశబ్దానికి అర్థంగాచెప్తున్నామే. ఇక్కడజీవాత్మని అర్థంగా ఎలాచెప్పగలం? అంటే, అక్కడ అక్షరానికి "**భూత-యోనిత్వం**" (జగత్కారణత్వం)మొదలైన మహత్త్వాలను చెప్పటంచేత పరబ్రహ్మమే అక్షరశబ్దంచేత చెప్పబడుతున్నట్లు గ్రహించాలి. ఇక్కడ అటువంటి గొప్పతనాలేవీ లేనందునను, పరమాత్మోపాసకుడికంటెను అక్షరోపాసకుడిని వేరుగా ఎత్తుకొనటంవలన "**అమృతాక్షరం హరః**"(శ్వే.1.9), "**కూటస్థోఽక్షర ఉచ్యతే**"(15.16) మొదలైన స్థలములలో వలె అక్షరశబ్దం ఇక్కడ జీవుడిని చెప్తున్నదనే గ్రహించాలి. (**అవ్యక్తాసక్త చేతసాం తేషాం**) మొదటి శ్లోకంలో అవ్యక్తశబ్దానికి ఉన్నవ్యాఖ్యానంలో చూపబడిన యమస్మృతిప్రకారం అవ్యక్తమనబడే జీవస్వరూపంమీద ఆశపడుతున్నవారికి (**క్లేశస్త్వధికతరః**) జ్ఞాని తనఫలాన్ని పొందటానికిపడే శ్రమకంటే చాల ఎక్కువశ్రమ ఉన్నది. ఎందుకంటే, (**అవ్యక్తా హి గతిః దేహవద్భిః దుఃఖం అవాప్యతే హి**) జీవస్వరూపంలో అభినివేశంగల మనస్థితి, దేహమే ఆత్మ అనిభావించే సంసారికి చాలశ్రమతోడనే పొందబడుతుందిగదా! దేహంలో సంగమున్నవారికి అన్ని ఇంద్రియాలను బాగానియమించటంవలన కలిగే జీవస్వరూపచిన్తనం పొందటానికి చాలా అరుదైనదని భావం. (**దేహవద్భిః**)దేహంమీద సంగంలేని సనకాదులకే ఇట్టి మనస్థితి కలుగుతుందిగనుక, దానిమీద సంగమున్నవారికి సులభంగా కలుగదన్నమాట. ఈ విధంగాజ్ఞానికంటెను కైవల్యనిష్ఠుడికున్న అల్పత్వం చెప్పబడింది. 3-5

**దేహవన్తో హి దేహమేవాత్మానం (మన్వతే)మన్వన్తే॥ 3-5 ॥**

**భా॥ భగవన్తముపాసీనానాం యుక్తతమత్వం సువ్యక్తమాహ-**

**యే తు సర్వాణి కర్మాణి మయి సంన్యస్య మత్పరాః ।**
**అనన్యేనైవ యోగేన మాం ధ్యాయన్త ఉపాసతే ॥ 6**

**తేషామహం సముద్ధర్తా మృత్యుసంసారసాగరాత్।**
**భవామి నచిరాత్పార్థ మయ్యావేశితచేతసామ్ ॥ 7**

**భా॥ యే తు లౌకికాని దేహయాత్రాశేషభూతాని దేహధారణార్థాని చాశనాదీని కర్మాణి, వైదికాని చ యాగదానహోమతపఃప్రభృతీని సర్వాణి సకారణాని సోద్దేశ్యాన్యధ్యాత్మచేతసా మయి సంన్యస్య, మత్పరాః-మదేకప్రాప్యాః, అనన్యేనైవ యోగేన- అనన్యప్రయోజనేన యోగేన మాం ధ్యాయన్త**

6,7.తా.చం.॥ *యే తు సర్వాణీతి। **దేహయాత్రాశేషభూతాని** కృష్యాదీని, **సకారణాని** సంధ్యావన్దన-సహితాని, సోద్దేశ్యాని స్వర్గాద్యుద్దేశేన చోదితాని। **అధ్యాత్మచేతసా**-ఆత్మని పరమాత్మని యచ్చేతః, తదధ్యాయాత్మ-(చేతః)మ్; తేన చేతసా। మత్పరాః- అహం పరః పరమప్రాప్యం యేషాం తే మత్పరా ఇతి హృది నిధాయ **మదేకప్రాప్యా** ఇత్యుక్తమ్। **అనన్యప్రయోజనేనే**తి। ఉపలక్షణం భగవద్ధ్యానం *సతతం కీర్తయన్తః(9.14) ఇత్యాద్యుక్తానామ్। భగవత్ప్రాప్త్యుపాయే ప్రయోజనవత్త్వధీర్భగవతి తద్బుద్ధే(ర్వృద్ధి)ర్విధిరితి భావః। **స్వయమేవే**తి-

6,7. ప్రతిపదార్థం:**పార్థ** = అర్జునా! **యే తు** = ఎవరైతే **సర్వాణి కర్మాణి** = తినుట, యాగము చేయుట మొదలైన సమస్తకర్మలను **మయి సంన్యస్య** = నావద్ద సమర్పించి **మత్పరాః** = నన్నే ప్రయోజనముగా గలవారో, **అనన్యేన యోగేన ఏవ** = ఇతరప్రయోజనమును తలంచని యోగముచేత **మాం ధ్యాయన్తః ఉపాసతే** = నన్నే ధ్యానించుట, అర్చించుట మొదలైనవాటినిచేయుచు ఉపాసించుచున్నారో, **మయి ఆవేశిత చేతసాం తేషాం** = నాపైన మనసుపెట్టినవారికి **అహం** = నేను **మృత్యుసంసారసాగరాత్** = (నన్ను పొందుటకు అడ్డుగానున్నందున) ఆత్మనాశమును కలిగించు సంసారమనెడి సముద్రమునుండి **నచిరాత్** = తొందరగా **సముద్ధర్తా భవామి** = చేతినందించి మీదికి లేవనెత్తేవాడిని అగుచున్నాను.

వ్యా. భగవానుడైన తనను ఉపాసించువారే యోగ్యులలో శ్రేష్ఠులని రెండవశ్లోకంలో చెప్పినదానికంటె చాలస్పష్టంగా ఈ రెండుశ్లోకాల్లో చెప్తున్నాడు. (**యే తు**) 3నుండి 5వ శ్లోకంవరకూ చెప్పబడిన కైవల్యనిష్ఠులకంటె వేరైనవారని రెండవశ్లోకంలో చెప్పబడిన భగవదుపాసకులను చెప్పుతున్నది. **యచ్ఛబ్దం** రెండవ శ్లోకంలో ఇదివరకే చెప్పబడినవారనిన్నీ, **తు**కారం 3-5 శ్లోకాల్లో చెప్పబడినవారికంటే వేరైనవారు వీరని చూపుతున్నది. (**సర్వాణి కర్మాణి**) అన్నికర్మలను; కర్మలు లౌకికకర్మలు, వైదికకర్మలు అని రెండురకాలు. లౌకికాలుకూడ దేహయాత్రకు చెందిన వ్యవసాయం చేయటం మొదలైనవి అనిన్నీ, ప్రాణాలు నిలుపుకుందికి అవశ్యమైన భుజించటం మొదలైన వనిన్నీ రెండు రకాలు. వైదికకర్మలుకూడా, యాగ,దాన,హోమ,తపస్ మొదలైనవిగా ఎన్నోరకాలు. ఈ కర్మలు అన్నింటినీ చెప్తున్నవి. ఈ కర్మలని చెప్పటం వీటిని చేయటానికి అర్హతను తెలిపే సంధ్యావందనాదులకీ, వీటికి ఉద్దేశ్యమైన స్వర్గాది ఫలాలకీ ఉపలక్షణం. (**మయి సంన్యస్య**) తనకు ఆత్మయైన పరమాత్మని మనస్సులోనుంచుకొని, ఆ పరమాత్మయైన నాకు సమర్పించి. (**మయి ఆవేశిత చేతసాం**) అని తరువాతి శ్లోకంచివరలో ఈ పదాలు వివరించబడుతున్నవనేదానిని "**అధ్యాత్మచేతసా మయి సంన్యస్య**" అనే వాక్యఖండంచేత భాష్యకారులు తెలుపుతున్నారు. మూడువిధాలైన త్యాగాలనీ "**సంన్యస్య**" అనే పదం తెలుపుతున్నది. (**మత్పరాః**) "**అహం పరః-పరమప్రాప్యం యేషాం తే మత్పరాః**" అనే వ్యుత్పత్తిప్రకారం నన్నే పరమప్రాప్యముగా గలవారని అర్థం వస్తున్నది. (**అనన్యేనైవ యోగేన**) ఇతరప్రయోజనాన్ని తలవనేనా తలవని భక్తియోగంచేత. భక్తియోగం మోక్షసాధనంగా

**ఉపాసతే- ధ్యానార్చనప్రణామస్తుతికీర్తనాదీని స్వయమేవాత్యర్థప్రియాణి ప్రాప్యసమాని కుర్వన్తో మాముపాసత ఇత్యర్థః। తేషాం మత్ప్రాప్తివిరోధితయా మృత్యుభూతాత్సంసారాఖ్యాత్సాగరాదహమచిరేణైవ కాలేన సముద్ధర్తా భవామి ॥ 6,7 ॥**

**మయ్యేవ మన ఆధత్స్వ మయి బుద్ధిం నివేశయ ।**
**నివసిష్యసి మయ్యేవ అత ఊర్ధ్వం న సంశయః ॥ 8**

**భా॥ అతోతిశయితపురుషార్థత్వాత్సులభత్వాదచిరలభ్యత్వాచ్చ మయ్యేవ మన ఆధత్స్వ-**

న తు ఫలాపేక్షయేత్యర్థః। **మృత్యుభూతాత్సంసారాఖ్యా**దితి-నిషాదస్థపతిన్యాయాత్సమానాధికరణసమాస ఉచితః। హేయత్వార్థం చ విశేషణమత్రోపయుక్తమితి భావః। **మత్ప్రాప్తివిరోధితయే**తి మృత్యుత్వోపచారనిమిత్తమ్। సత్యాం హి భగవత్ప్రాప్తౌ అమృతత్వమ్। నేత్యస్య వ్యస్తతయా క్రియాన్వయభ్రమవ్యుదాసాయ అచిరేణైవ కాలేన **సముద్ధర్తే**త్యన్వయః ఉక్తః ॥ 6,7 ॥

8.తా.చం.॥ సామాన్యేనోక్తం కర్తవ్యమర్థం *మయ్యేవేత్యాదినా శ్రోతర్యర్జునే నివేశయతీతి సఙ్గతి ప్రదర్శనాయాహ- **అత** ఇతి। ప్రాగుక్తమత్రత్యం చ సముచ్చిత్య హేతుత్రయముక్తమ్-**అతిశయితపురుషార్థత్వా-**

విధించబడినప్పటికీ, మోక్షాన్నికూడా దీనికిప్రయోజనమనిభావించక, స్వయంప్రయోజనంగాభావించి, భక్తియోగాన్ని అనుష్ఠించటమే సర్వేశ్వరుడికి చాలాప్రీతిని కలిగిస్తుందనిన్నీ, ఉపాసకుడినికూడా స్వయంప్రయోజనభక్తినిష్ఠుడైన సిద్ధోపాయనిష్ఠుడినిగా చేయటమే భక్తివిధిశాస్త్రములకు లక్ష్యమనిన్నీ తెలుపుతున్నాడు. (**మాం ధ్యాయన్తః ఉపాసతే**) "**సతతం కీర్తయన్తో మామ్**"(9.14) మొదలైన శ్లోకాల్లో చెప్పినట్లు ధ్యానం, అర్చనం, ప్రణామం, స్తుతి, సంకీర్తనం మొదలైనవాటిని, చాలా ఇష్టమైనవిగనుకనే, మోక్షాన్నికూడా వీటికి ఫలంగా తీసికొనకుండా వీటిని చేస్తూ నన్ను ఉపాసిస్తున్నారని భావం. '**ధ్యాయన్తః**"అని ధ్యానాన్ని చెప్పటం, అర్చనం మొదలైనవాటన్నింటికీ ఉపలక్షణం. (**మయ్యావేశిత చేతసాం తేషాం**) "**మయి సంన్యస్య**" అన్నప్పుడు చెప్పినపద్ధతిలోనే నామీదనే మనసుగలవారికి. (**మృత్యుసంసారసాగరాత్**) నన్ను పొందటానికి అడ్డుగానున్నందున ఆత్మకి యముడివలె స్వరూపనాశాన్ని కలిగించే సంసారమనే సముద్రంనుండి. నిషాదస్థపతిన్యాయంచేత, వేరుసమాసాలను తీసికొనకుండా "మృత్యువైయుండే సంసారమనే సాగరం" అని సామానాధికరణ్యసమాసం గ్రహించబడింది. ఆత్మయొక్క స్వరూపనిరూపకధర్మమైన శేషత్వాన్ని నశింపజేసి, సర్వేశ్వరుడిని పొందటానికి వీలులేకుండా చేస్తుందిగనుక సంసారానికి '**మృత్యు**'(యముడు) అని ఔపచారికమైన పదం ప్రయోగించబడింది. (**నచిరాత్ అహం సముద్ధర్తా భవామి**) తొందరలోనే నేను వీరికి చేతిని అందించి ఆ సముద్రంలోనుండి ఉద్ధరించేవాడిని అవుతున్నాను అని అంటున్నాడన్నమాట. '**నచిరాత్**' అన్నపదంలో '**నఞ్**'ని విడదీసి అర్థంచెప్పుకుంటే కుదరదు గనుక, ఏకపదంగా తీసికొనబడి "**అచిరేణ**" (తొందరగా) అని అర్థం చెప్పబడింది. (**పార్థ!**) నా మేనత్తకుమారుడివైన నీకుకూడా ఈవిధంగా చేయందించాలనే భక్తియోగానికి అంగంగా స్వధర్మమైన యుద్ధాన్ని అనుష్ఠించవలెనని చెప్పుతున్నాను అని అర్థం. 6,7.

8.ప్రతిపదార్థం:(ఈ కారణంచేతనే)***మయి ఏవ*** = నాయందే ***మనః ఆధత్స్వ*** = మనసును లగ్నము చేయుము. ***మయి*** = నాయందు ***బుద్ధిం నివేశయ*** = (పరమప్రాప్యమని) నిశ్చయించుకొనుము ***అతః ఊర్ధ్వం ఏవ*** = ఈ విధంగానిశ్చయించినవెంటనే ***మయి ఏవ నివసిష్యసి*** = నాయందే నివసించుదువు ***న సంశయః*** = ఇందులో సందేహం లేదు.

వ్యా. "వెనుక చెప్పిన కారణాలవలన నామీద భక్తిని కలిగియుండటమే శ్రేష్ఠంగనుక, నువ్వు నామీద భక్తితోనుండు" అని విధిస్తున్నాడు కృష్ణపరమాత్మ. (**మయి ఏవ మనః ఆధత్స్వ**) ఆరవ అధ్యాయంచివరన చెప్పినట్లు నీఆత్మకంటే నేనే శ్రేష్ఠమైన పురుషార్థంగనుకను, ఇక్కడ చెప్పినట్లు సులభంగా పొందదగినవాడవు

**మయి మనస్సమాధానం కురు। మయి బుద్ధిం నివేశయ-అహమేవ పరమప్రాప్య ఇత్యధ్యవసాయం కురు। అత ఊర్ధ్వం మయ్యేవ నివసిష్యసి- అహమేవ పరమప్రాప్య ఇత్యధ్యవసాయపూర్వకమనోనివేశ-నానన్తరమేవ మయి నివసిష్యసీత్యర్థః॥ 8 ॥**

**అథ చిత్తం సమాధాతుం న శక్నోషి మయి స్థిరమ్।**
**అభ్యాసయోగేన తతో మామిచ్ఛాప్తుం ధనఞ్జయ॥ 9**

**భా॥ అథ సహసైవ మయి స్థిరం చిత్తం సమాధాతుం న శక్నోషి, తతోభ్యాసయోగేన**

దిత్యాదినా । సమాధ్యుపక్రమపరత్వవ్యక్త్యర్థం-**మయి మనస్సమాధానం కుర్వి**త్యుక్తమ్। ఉపాయభూతమన-స్సమాధానేన పునరుక్తిపరిహారాయ బుద్ధిశబ్దార్థం ప్రాప్యభూతం తద్విషయవిశేషం చాహ- **అహమేవే**తి। *అత ఊర్ధ్వమిత్యుపదేశకాలానన్తర్యపరత్వవ్యుదాసాయాహ-**అధ్యవసాయపూర్వకమనోనివేశనానన్తర**మితి। అవ్యవధాన-విషయేణ *అత ఊర్ధ్వమిత్యనేన అవధారణం ఫలితమితి వా, తత్రైవకారస్యాన్వయమభిప్రేత్య వా **అనన్తరమేవే**-త్యుక్తమ్। **మయి నివసిష్యసి**- నివత్స్యసీతి యావత్। అత్రాధారత్వమాత్రం సర్వదాఽస్తి, తద్బుద్ధిశ్చ శ్రవణత ఏవ జాతేతి న తత్పరత్వమత్రోచితమ్; అతో మనోనివేశనానన్తరమేవ ముక్తవద్భవిష్యసీత్యర్థః। యద్వా దృష్టాదృష్టసర్వప్రకారరక్షకే మయి, ఆచార్యే శిష్యవత్ పితరి పుత్రవదస్థిత ఇతి నిర్భయో భవేత్యభిప్రాయః। భగవ-దుపాసనస్య స్వసాధ్యనిష్పాదనే శైఘ్ర్యాత్సుసుఖోపాదానత్వాచ్చ శ్రైష్ఠ్యముక్తమ్। తస్మిన్మయ్యధ్యవాయం కురుష్వేతి చార్జునం ప్రత్యనుశిష్టమ్॥ 8 ॥

9. అథ శబ్దాదివిషయవాసనాకృష్టచేతసోత్యన్తాదృష్టపూర్వే త్వయి కథం చిత్తసమాధానం శక్యమిత్యర్జునాశయమున్నీయ తదుపాయముపదిశతి-*అథ చిత్తమితి।కదాచిదప్యశక్యత్వేఽనుపదేశ్యత్వమేవ,

గనుకను, తొందరలో పొందదగినవాడవు గనుకను, నామీదనే మనసు పెట్టుము. నన్ను ధ్యానించటం మొదలుపెట్టు అని అంటున్నాడన్నమాట. (**మయి బుద్ధిం నివేశయ**) నేనే ఉత్తమమైన ప్రాప్యం(ఫలం) అనే నిశ్చయబుద్ధిని కలిగియుండుము. ఈవిధంగా రెండు సముచ్చయాలకీ అర్థం వేరుగనుక పునరుక్తిదోషం లేదు. (**అతః ఊర్ధ్వం ఏవ**) నన్నే పరమప్రాప్యమనే నిశ్చయంతో నామీద మనసును పెట్టగానే. ఏవకారాన్ని మూడవపాదంతోనే అన్వయించినందువలన, ఇక్కడ అర్థసిద్ధంగా ఏకారం వస్తుంది. (**మయి ఏవ నివసిష్యసి**) నాయందే నివసించుము. ఇక్కడ సర్వేశ్వరుడిలో నివసించటమంటే అతడిని ఆధారంగా కలిగియుండటం అని అంటే, అది ఎప్పుడూ ఉన్నది. దానిని తెలిసికొనటమే జీవించటమంటే, అది వినగానే కలుగుతుంది, నిశ్చయం అవసరం లేదు, కనుక ఆ అర్థం కూడా కుదరదు. కనుక, ఈవిధంగా నిశ్చయంతో మనసును పరమాత్మయందు పెట్టగనే నువ్వు ముక్తుడివంటివాడివి అవుతావు అనే భావం చెప్పబడాలి. లేదా, ఈ జన్మలోనూ, మరుసటి జన్మలోనూ, నిన్ను అన్నివిధాలుగనూ, రక్షించేవాడుగా నేను ఉండటంలో, ఆచార్యుడివిషయంలో శిష్యునివలెను, తండ్రివిషయంలో కుమారునివలెను, ఉండేనువ్వు, నీ రక్షణగురించి చింతలేనివాడవై ఉండు అని అర్థంకావచ్చు. ఇట్లు భగవదుపాసనం తనప్రయోజనాన్ని పొందించటంలో ఆత్మోపాసనంకంటే తొందరగా పొందిస్తుందిగనుకను, సులభమైనదిగనుకను, నన్ను పరమప్రాప్యమని నిశ్చయించుకొని నామీద మనసుపెట్టని అర్జునుడికి చెప్పినట్లయింది. 8

9.ప్రతిపదార్థం:**ధనఞ్జయ** = అర్జునా! **మయి** = నాయందు **అథ స్థిరం చిత్తం సమాధాతుం న శక్నోషి** = స్థిరముగా మనసును ఉంచలేనిచో, **తతః** = అదే కారణముగా **అభ్యాసయోగేన** = (సకలకల్యాణగుణోపేతుడనైన నాయందు) సాటిలేని ప్రీతినికలిగిన స్మరణమును మరలమరలచేయుటద్వారా (నిశ్చయముగా మనసును పెట్టగలిగి) **మాం ఆప్తుం ఇచ్ఛ** = నన్ను పొందగోరుము.

వ్యా. ఇక, “శబ్దస్పర్శాదులలోనే అనాదికాలంగా పండిపోయి వాటిమీదికి లాగుకొనబడిన మనసుగల నేను, బాగా చూచి, పూర్వస్మృతే లేని నీ విషయంలో మనసును దృఢంగా ఎలా పెట్టగలను?”అనే అర్జునుడి

**మామాప్తుమిచ్ఛ-స్వాభావికానవధికాతిశయసౌన్దర్యసౌశీల్యసౌహార్దవాత్సల్యకారుణ్యమాధుర్యగామ్భీ-ర్యౌదార్యశౌర్యవీర్యపరాక్రమసార్వజ్ఞ్యసత్యకామత్వసత్యసంకల్పత్వసర్వేశ్వరత్వసకలకారణత్వాద్యసంఖ్యేయ-**

తదుపాయోపదేశశ్చ వ్యర్థస్స్యాదిత్యత్రాహ-**సహసైవే**తి। **స్థిర**మితి క్రియావిశేషణమ్; మనసశ్చలస్వభావత్వాన్న తద్విశేషణత్వముచితమ్। **అథే**తి ప్రశ్నార్థః; యద్యర్థవిశ్రాన్తో వా। **తత** ఇతి-సాక్షాచ్చిత్తసమాధానాశక్తత్వాదిత్యర్థః। ఏవముత్తరత్రిప్యథతతశ్శబ్దయోరర్థో గ్రాహ్యః। కిం విషయోఽభ్యాసః, కథం చ తస్యాపి శక్యత్వమ్, కథంవా తేన త్వత్ప్రాప్తిరిత్యత్రాహ-**స్వాభావికే**తి। ఇతరపరిహారహేతుభూతగుణవతి తు విశేషేణ సజ్జన్త ఇత్యభిప్రాయేణ గుణగణగ్రహణమ్। అయమేవాభిప్రాయః *మద్గుణానుసన్ధానకృతేత్యత్ర(11.భా) వ్యక్తో భవిష్యతి। తత్తద్గుణానాం ప్రత్యేకం చిత్తాకర్షకత్వప్రకారో యథాసమ్భవమనుసన్ధేయః। సకలకారణత్వవచనం పితృత్వేన ప్రీత్యర్థమాశ్చర్యత్వార్థం చ। గుణవత్యపి యత్కిఞ్చిద్దోషదర్శనేఽపి మాత్రయా విరజ్యేరన్నితి తత్పరిహారాయ నిఖిలహేయప్రత్యనీకత్వోక్తిః।

సందేహాన్ని తెలిసికొని, ఈ శ్లోకంలోదానికి పరిహారం చెప్తున్నాడు కృష్ణపరమాత్మ. (**అథ మయి స్థిరం చిత్తం సమాధాతుం న శక్నోషి**) ఇక నామీద మనసును చటుక్కున దృఢంగా ఉంచటానికి కుదరకపోతే. మనసును పూర్తిగా ఉంచటం సాధ్యంకాలేదంటే, వెనుకటిశ్లోకంలో "మనసును నాపైనుంచుము అని చెప్పినది కుదరకపోతుంది గనుక, "చటుక్కున" అనే పదం అధ్యాహరించుకొనబడింది. మనసు చాంచల్యంగలది గనుక, స్థిరం (స్థిరమైన) అనే పదాన్ని దానికి విశేషణంగా చెయ్యటం సాధ్యంగాదు. అందుచేత క్రియావిశేషణంగా చేసి, "దృఢంగా మనసుపెట్టటం కుదరకపోతే" అని అర్థం చెప్పబడింది. "**అథ**" అనే శబ్దాన్ని ప్రశ్నార్థంగానో, లేదా 'యది' అనే శబ్దార్థం గలదనిగాని, గ్రహించాలి. (**తతః**) మనసును నామీద పెట్టటం కుదరకపోయినందున. (**అభ్యాసయోగేన మాం ఆప్తుం ఇచ్ఛ**) సకలకల్యాణగుణోపేతుడనైన నన్ను సాటిలేని ప్రీతితో స్మరించటం సంతతంచేయటంద్వారా నిశ్చయంగా, దృఢంగా మనసును నామీద పెట్టగలిగి నన్ను పొందాలని కోరుకొనుము. ఇక్కడ అభ్యాసయోగం అని సామాన్యంగా చెప్పివేసినా,ఎక్కువగా విషయాలమీదికే వెళ్ళగోరే మనసును వాటినుండి తప్పించి సర్వేశ్వరుడి మీదికి తీసుకొనివెళ్ళటానికి ఉపయోగించేవి ఆయన కల్యాణగుణాలే. వాటిని అనుసంధించటమే సులభమైన మార్గంగనుక అభ్యాసయోగం అని చెప్పబడే దాన్నే ఇక్కడ అనుష్ఠించాలి. ఇతరులగుణములు సహజమైనవి కాక, పరిమితములైయుంటాయి. కాని సర్వేశ్వరుడి గుణాలు, సహజమైనవీ, అపరిమితములైనవీగనుక అపరిమితమహత్త్వాన్నిగలవి. కనుక మనసుని ఆకర్షించేవిగా ఉంటాయి. అటువంటి గుణాలను వర్ణించిన వర్ణనములు కొన్నింటిని ఇక్కడ ఉట్టంకించుతున్నాము. అవి అనుసంధేయాలు. 1."**కుழలழకర్ వాయழకర్ కణ్ణழకర్ కొప్పూழిల్ ఎழுక్కమలప్పూవழకర్** - అందమైన కేశములు గలవాడు, అందమైన అధరము గలవాడు, అందమైన నేత్రములు గలవాడు, నాభికమలంతో అందాన్ని పొందినవాడు " (నా.తి.11.2) అనే అవయవాల అందాలు. 2.సుగ్రీవుడనే వానరం, ఆటవికుడైన గుహుడు, ఆటవికి అయిన శబరి, యాదవకులంలోని యశోదవంటి నిమ్నజాతులకు చెందినవారితో మహోన్నతుడైన సర్వేశ్వరుడు ఎటువంటి అరమరికలు లేకుండా కలసిపోవటమనే సౌశీల్యం సాటిలేనిదిగదా! 3. "**సుహృత్ నారాయణః**"(సుబాల) అని చెప్పినట్లు అందరి హితాన్నీ కోరటమనే సౌహార్దత. 4 "**శెయ్త కుఱ్ఱమ్ నఱ్ఱమాకవే కొళ్ ఞాలనాతనే** - (శిశుపాలుడు) చేసిన తప్పును గుణముగనే భావించిన (మోక్షాన్ని ప్రసాదించి) జగత్తుకే శేషియైనవాడా!"(తిరుచ్చం.111)మొదలైన స్థలాల్లో చెప్పబడిన తన ఆశ్రితుల దోషాలని గుణములుగా భావించే వాత్సల్యం, 5. "**వ్యసనేషు మనుష్యాణాం భృశం భవతి దుఃఖితః**" (రా.అయో.2.40) (మనుష్యులకి దుఃఖములు కలిగితే వారికంటె ఎక్కువగా దుఃఖపడేవాడు రాముడు) అని చెప్పబడిన కరుణ, 6. అపరిమితమైన ప్రీతిని కలిగించే మాధుర్యం, 7. "**సముద్ర ఇవ గాంభీర్యే**"(రా.బా.1.17) అని చెప్పినట్లున్న సముద్రంవంటి లోతుతెలియని భావములుగలిగియుండటమనే గాంభీర్యం, 8. "**ఎనక్కే తన్నై తన్ద కఱ్పకమ్**- తనను నాకొఱకే ఇచ్చుకొనిన కల్పకవృక్షం" (తి.వా.మొ.2.7.11)

**గుణసాగరే నిఖిలహేయప్రత్యనీకే మయి నిరతిశయప్రేమగర్భస్మృత్యభ్యాసయోగేన స్థిరం చిత్తమాధానం లబ్ధ్వా మాం ప్రాప్తుమిచ్ఛ ॥ 9 ॥**

**అభ్యాసేఽప్యసమర్థోఽసి మత్కర్మపరమో భవ ।**
**మదర్థమపి కర్మాణి కుర్వన్ సిద్ధిమవాప్స్యసి ॥** **10**

**భా॥ అథైవంవిధస్మృత్యభ్యాసేఽప్యసమర్థోఽసి, మత్కర్మపరోభవమదీయాని కర్మాణ్యాలయనిర్మాణోద్యానకరణప్రదీపారోపణమార్జనాభ్యుక్షణోపలేపనపుష్పాహరణపూజాప్రవర్తననామసంకీర్తనప్రదక్షిణస్తుతినమస్కారాదీని, తాన్యత్యర్థప్రియత్వేనాచర; అత్యర్థప్రియత్వేన మదర్థం కర్మాణి**

హిరణ్యాదివద్విపరీతాభ్యాసపరిహారాయ-**నిరతిశయప్రేమగర్భే**త్యుక్తమ్। ఆలమ్బనే పునఃపునస్స్థాపనమభ్యాసః; స ఏవ యోగః। అభ్యాసవైరాగ్యాభ్యాం చిత్తనిరోధశ్చ యోగానుశాసనేఽస్మిన్నపి శాస్త్రే పూర్వమేవోక్తః। అభ్యాసమాత్రవ్యవధానేన ప్రాప్తిహేతుత్వవ్యుదాసాయ స్థిరం చిత్తసమాధానం లబ్ధ్వేత్యుక్తమ్॥ 9 ॥

10.తా.చం.॥ చిరాభ్యస్తేషు ప్రత్యక్షేషు శీఘ్రులభ్యేషు భోగ్యేషు ప్రసక్తస్య మనసో దుర్నిగ్రహత్వాద్గుణవతి విశుద్ధేఽపిత్వభ్యాసో న శక్యః; కర్మస్వేవ హి తేషుతేషువాసనా; తతః కర్మస్వేవమనః ప్రవర్తేతేత్యర్జునాభి-

అని చెప్పినట్లు తననీ, తనకిచెందినవాటినీ తన ఆశ్రితులకొరకని ఇచ్చే ఔదార్యం, 9 "**శెన్రు కొన్రు వెన్రికొణ్డ వీరనే**-లంకానగరానికి అతడున్నచోటికి వెళ్ళి, (రావణాసురుడిని)అతడిని నాశంచేసి(చంపి) జయమును పొందిన వీరుడా" (తిరుచ్చం.56) అని చెప్పినట్లున్న శత్రువులు తనమీద యుద్ధంచేయటంకోసమని ఎదురుచూడక వారి సేనలో అది తనసేనే అన్నట్లు ప్రవేశించి వారిని జయించే శూరత్వం, 10. ఈవిధంగా జయించినప్పుడు తనలో ఎట్టివికారాలు లేని వీర్యత, 11. మూలబలంవంటి పెద్దసేనలలో ప్రవేశించి వాటిని ఛిన్నాభిన్నం చేయగల దృఢపరాక్రమం, 12. సమస్తాన్నీ ఏకకాలంలో ప్రత్యక్షంగా తెలిసికొనటమనే సర్వజ్ఞత్వం, 13. కోరబడుతున్న కల్యాణగుణాలను, ఉభయవిభూతులను కలిగియుండటమనే సత్యకామత్వము, 14. తలచుకొన్నదానిని తృటిలో చేయగల సత్యసంకల్పత్వం, 15. స్వేతరసమస్తాన్నీ నియమించే సర్వేశ్వరత్వము, 16. స్వేతరసమస్తానికీ సమస్తకారణమైన సర్వకారణత్వము. ఇటువంటి గుణాలున్నప్పటికీ, దోషాలుకూడా ఉంటే ఉన్న గుణాలుకూడా లేనట్లే అవుతుంది. కాని అటువంటి దోషాలకి ఎదిరియైన హేయప్రత్యనీకుడైనవాడు. ఈ విధంగా ఇటువంటి నాకల్యాణగుణాలను అనుసంధించటమనే అభ్యాసయోగంద్వారా నామీద దృఢంగా మనసుపెట్టి నన్ను పొందగోరుము అని చెప్పినట్లు అయింది. (**ధనఞ్జయ!**) ఈ అభ్యాసయోగమే యథార్థమయిన సంపద. దానిని పొందటంలో జయంపొందితేనే ధనంజయుడనే పేరు సార్థకమగును అని భావం. 9

10.ప్రతిపదార్థం:**అభ్యాసే అపి అసమర్థః అసి** = నాయందు స్మరణమును మరలమరలచేయుటకు అసమర్థుడవు అగుచున్నట్లైతే **మత్ కర్మపరమః భవ** = నావిషయమైనకర్మలను చేయుటలో గొప్ప ప్రీతితో అభినివేశమును పొందుము. **మదర్థం కర్మాణి కుర్వన్ అపి** = ఈవిధముగా నావిషయమైన కర్మలను చేయటవలనను **సిద్ధిం అవాప్స్యసి** = (తొందరలోనే అభ్యాసయోగంచేత నామీద దృఢమైన మనసునుగలిగి, నన్ను పొందుదువు.

వ్యా. "నా మనస్సు చాలాకాలంగా, ప్రత్యక్షాలు, తొందరలో పొందదగినవి, ఇంద్రియాలకి ఇష్టమైనవి అయిన శబ్దాదివిషయాలలో అభినివేశంతోనున్నది. హేయతలేకుండా, కల్యాణగుణాలు నిండుగా గలవాడివిగా నువ్వున్నప్పటికీ, ఆ విషయాలనుండి మనసును వెనకకి తేవటం నీమీదపెట్టటం సాధ్యంకావటం లేదే, ఆ కర్మలే నాకు అలవాటైనవి. కనుక ఆకర్మలమీదికే నా మనస్సు పోతున్నది" అనే అర్జునుడి మనోఘర్షణ తెలిసికొని, "నా విషయంగా కర్మలను ఇష్టంగాచేయాలని ఆశించి అభ్యాసయోగాన్ని పొంది వెనుక చెప్పిన పద్ధతిలో నన్ను పొందుము" అని ఈ శ్లోకంలో ఉపదేశిస్తున్నాడు. (**అభ్యాసే అపి అసమర్థః అసి**) ఇక సాటిలేని ప్రీతితో నా స్మరణను అలవాటు చేసుకొనటానికికూడా నువ్వు అసమర్థుడివైతే. వెనుకటి శ్లోకంలోనున్న "**అథ**" అనే పదాన్ని

**కుర్వన్నపి అచిరాదభ్యాసయోగపూర్వికాం మయి స్థిరాం చిత్తస్థితిం లబ్ధ్వా మత్ప్రాప్తిరూపాం సిద్ధిమవాప్స్యసి॥ 10॥**

***అథైతదప్యశక్తోఽసి కర్తుం మద్యోగమాశ్రితః ।***
***సర్వకర్మఫలత్యాగం తతః కురు యతాత్మవాన్ ॥*** **11**

---

ప్రాయమున్నీయ శీలితసజాతీయమభ్యాసోపాయముపదిశతి *అభ్యాసేఽపీతి। అథశబ్దోఽత్రానుషక్తః। ఏవంవిధత్వం నిరతిశయప్రేమగర్భత్వమ్। *సర్వకర్మేతి సర్గాద్యజ్ఞాదికర్మణాం సర్వాన్తరత్వేన వక్ష్యమాణత్వాదత్ర చ *మత్కర్మేతి విశేషతో నిర్దేశాచ్చ భగవదసాధారణం భక్త్యన్తరఙ్గం *సతతం కీర్తయన్తో మామిత్యాదిభిః(9.14) ప్రాక్ప్రపఞ్చిత-మితిహాసపురాణభగవచ్ఛాస్త్రాదిప్రసిద్ధం కర్మాత్ర వివక్షితమిత్యభిప్రాయేణ-**ఆలయనిర్మాణే**త్యాదికముక్తమ్। పరమ-శబ్దాభిప్రేతమాహ-**తాన్యత్యర్థప్రియత్వేనాచరే**తి। *మామిచ్ఛాప్తుమితి పూర్వశ్లోకోక్తా ప్రాప్తిరేవాత్రాపి సిద్ధిశబ్దేన వివక్షితేతి తత్స్థానప్రాప్త్యా ప్రతీయతే। తత్ర పూర్వప్రక్రియయా పరంపరయైవాస్యాపి కర్మణస్సాధకత్వమిత్యపిశబ్దేన ద్యోత్యత ఇతి జ్ఞాపనాయాహ-**అభ్యాసయోగపూర్వికా**మితి। తత్తత్కర్మణామతిపవిత్రత్వాత్ప్రతికర్మ తచ్చిన్తనాచ్చ తత్స్మృత్యభ్యాసోఽచిరాత్సిధ్యతీత్యర్థసిద్ధమిత్యభిప్రాయేణ **అచిరాది**త్యుక్తమ్ ॥ 10 ॥

---

ఇక్కడకూడా అధ్యాహరించుకొనాలి. (**మత్ కర్మ పరమో భవ**)ఆలయనిర్మాణం, నందవనాన్ని ఏర్పాటు చేయటం, దీపాలు వెలిగించటం, అర్చామూర్తి వేంచేసియున్న స్థలాలను తుడిచి శుభ్రం చేయటం, నీటిని శుభ్ర పరచటం, నేలని అలకటం, అలంకరించటం, ముగ్గులు వెయ్యటం, పూలు తేవటం, తిరువారాధనం చేయించటం, తిరునామసంకీర్తనం, కోవెలకి ప్రదక్షిణాలుచేయటం, స్తుతించటం, నమస్కరించటం, మొదలైన భగవంతుని విషయమైన కర్మలు మహాప్రీతితో చేయుము. తరువాతి శ్లోకంలో "**సర్వకర్మ**" అని తనకిచెందిన వర్ణాశ్రమకర్మలు దీనికి క్రిందిమెట్టుమీదివని చెప్పబడబోతున్నవిగనుక, దానికంటెను వేరైనకర్మమే ఇక్కడ మత్కర్మ అని చెప్పబడుతున్నది. అటువంటి కర్మమేది? అని పరిశీలిస్తే సర్వేశ్వరుడికే తగినది, భక్తిలోఅంతర్భాగమైయుండేదీ, '**సతతం కీర్తయన్తః**"(9.14)అని గీతలో ఇదివరకే వివరించబడినది, ఇతిహాసపురాణాలు, భగవచ్ఛాస్త్రం మొదలైన వాటిలోప్రసిద్ధమైన ఆలయనిర్మాణం, తిరునామసంకీర్తనం మొదలైన కర్మలే ఇక్కడ "మత్కర్మ" అని చెప్పబడుతున్నదని తెలుస్తున్నది. "**మత్కర్మపరమః**" అన్నదానితో ఆ పనులను మహాప్రీతితో ఇతడు చేయవలెను అని తెలుస్తున్నది. (**మదర్థం కర్మాణి కుర్వన్నపి**) ఈవిధంగా నా విషయమైన కర్మలను చేసినను. "**అపి**"శబ్దంచేత ఈ కర్మలు వెనుకటి శ్లోకాల్లో చెప్పిన గొప్పవైనవరుసలలో ఉన్నవని తెలుపబడుతున్నది. (**సిద్ధిమవాప్స్యసి**)నన్ను పొందుదువు. తొందరలోనే వెనుకటి శ్లోకంలో చెప్పిన అభ్యాసయోగంవలనే నామీద దృఢంగా మనసుపెట్టటం అనే భక్తియోగాన్ని పొంది, నన్ను పొందుము. వెనకటి శ్లోకంలో నాలుగవపాదంలో "**మాం ఆప్తుం ఇచ్ఛ**" అని చెప్పబడిన భగవత్ప్రాప్తియే ఇక్కడ అదే నాలుగవ పాదంలో "**సిద్ధి**" శబ్దంచేత చెప్పబడుతున్నదని తెలుస్తున్నది. మున్ముందు క్రింది మెట్టులని చెప్పటంవలన ఇక్కడ చెప్పబడే భగవత్కర్మమూ, మీదిమెట్టైన అభ్యాసయోగమూ మొదలైనవాటిని కలిగించే భగవత్ప్రాప్తికి ఉపకరించేవి అవుతాయని తెలుస్తున్నది. అతిపవిత్రమైన భగవత్కర్మలు ఎన్నింటినో ఇతడు చేసినందువలననూ, ప్రతికర్మనీ చేసేటప్పుడు, సర్వేశ్వరుడిని ఇతడు తలుచుకొంటూంటాడుగనుక, సర్వేశ్వరుడినిగురించిన స్మరణలు అలవాటుకావటం ఇతడికి తొందరలోనే సిద్ధిస్తుందనే భావంచేత భాష్యంలో "**అచిరాత్**" (తొందరలో) అనేపదం ప్రయోగించబడింది. 10.

11.ప్రతిపదార్థం: ***అథ*** = ఇక ***మద్యోగమాశ్రితః*** = నావిషయమైన భక్తియోగాన్ని ఆశ్రయించినవాడవై ***ఏతత్ అపి కర్తుం అశక్తః అసి*** = (భక్తియోగంతాలూకు ఆరంభదశయైన నా విషయమైన) ఈ కర్మనుకూడ చేయటానికి అశక్తుడవైతే, ***తతః*** = అప్పుడు ***యతాత్మవాన్*** = కర్మయోగంవలన మనసును నియమించగలవాడివై ***సర్వకర్మఫలత్యాగం కురు*** = (పరభక్తిని కలిగించేదీ, ఆత్మని ఆలోచింపజేసే జ్ఞానయోగాన్ని అనుష్ఠించేవాడుగా దానికి అంగంగా) సర్వకర్మఫలత్యాగాన్ని చేయుము.

**భా॥ అథ మద్యోగమాశ్రిత్యైతదపి కర్తుం న శక్నోషి-మద్గుణానుసన్ధానకృతమదేక-ప్రియత్వాకారం భక్తియోగమాశ్రిత్య భక్తియోగాఙ్కురరూపమేతన్మత్కర్మాపి కర్తుం న శక్నోషి, తతోఽక్షరయోగ-మాత్మస్వభావానుసన్ధానరూపం పరభక్తిజననం పూర్వషట్కోదితమాశ్రిత్య తదుపాయతయా సర్వకర్మఫల-త్యాగం కురు। మత్ప్రియత్వేన మదేకప్రాప్యతాబుద్ధిర్హి ప్రక్షీణశేషపాపస్యైవ జాయతే। యతాత్మవాన్-**

11.తా.చం.॥ స్వార్థేష్వేవ కర్మసు నిబద్ధచిత్తస్య కథం త్వదర్థేషు కర్మస్వత్యర్థప్రియత్వేన ప్రవృత్తి-స్సంభవేదిత్యత్ర తదుపాయపరంపరాకాష్ఠాభూతం కర్మయోగం ప్రత్యభిజ్ఞాపయతి- *అథైతదితి। *మద్యోగ-మాశ్రితః ఇత్యస్యాక్షరయోగవిషయేణోత్తరార్ధేన అన్వయవ్యుదాసాయ పూర్వార్ధాన్వయమాహ- **అథ మద్యోగ**మితి। తస్యాశక్యత్వజ్ఞాపనాయాహ-**మద్గుణే**తి।భక్తియోగావస్థావిశేషేష్వతః పూర్వావస్థాస్తీతి వ్యఞ్జనాయ **భక్తియోగా-ఙ్కురరూప**మిత్యుక్తమ్। *మద్యోగమిత్యనేన జీవాత్మయోగవ్యవచ్ఛేదః। తతశ్చ మద్యోగమాశ్రిత్య తదఙ్కురే కర్మణ్యసమర్థశ్చేజ్జీవాత్మయోగమాశ్రిత్య తదఙ్కురే కర్మయోగే ప్రవర్తస్వేతి వాక్యార్థః। తదేతదభిప్రేత్యాహ-**తతో ఽక్షరేతి**। అక్షరయోగస్యావ్యవధానేన మోక్షోపాయత్వవ్యుదాసాయ **పరభక్తిజననమి**త్యుక్తమ్। సప్రకరాక్షరయోగ-ప్రత్యభిజ్ఞాపనార్థం, మధ్యమషట్కోదితాక్షరయోగవ్యవచ్ఛేదార్థం చ **పూర్వషట్కోదితమి**త్యుక్తమ్। సర్వకర్మఫలత్యాగ-

వ్యా. "నా ఆనందానికే లౌకికకర్మలలో అభినివేశంచెందే మనసుగల నేను నీకోసమే అయిన కర్మలలో మహాప్రీతితో అభినివేశంపొందటం కుదరటంలేదే" అని అర్జునుడిమనస్సులో ఉన్నచింత అనిభావించి భక్తియోగానికి ఆరంభదశయైన భగవత్కర్మకి, చివరికారణమైన కర్మయోగాన్ని అనుష్ఠించమని చెప్పుతున్నాడు కృష్ణపరమాత్మ. (**అథ**) ఇక. వెనుకటి శ్లోకాల్లోవలెనే ఈ పదాన్ని ప్రశ్నార్థకంగానో "యది" శబ్దంతాలూకు అర్థాన్ని గలదిగానో గ్రహించాలి. (**మద్యోగమాశ్రితః**) నా గుణాలననుసంధించటంవలన నామీది అభినివేశంచెందటమనే భక్తియోగాన్ని సాధనంగా ఆశ్రయించినవాడివై. "**మద్యోగమ్**" (నాయోగం) అనటంవలన, శ్లోకం ఉత్తరార్ధంలో చెప్పబడిన అక్షరయోగంకంటే వేరైన తనవిషయమైన భక్తియోగమే చెప్పబడుతున్నదని తెలుస్తున్నది. (**ఏతదపి కర్తుం అశక్తః అసి**) నా గుణాలననుసంధించి దానివలన నామీద అభినివేశంపొంది, ఈ కర్మలను చెయ్యవలెనుగనుక భక్తియోగారంభదశయైన వీటిని చెయ్యటంకూడా నీకు సాధ్యంకావటంలేదంటే; ఇక శ్లోకం ఉత్తరార్ధంతో భక్తియోగాన్ని అవలంబించి దాని ఆరంభదశయైన భగవత్కర్మని చేయసాధ్యంకానివారికి జీవాత్మయోగాన్ని అనుష్ఠించటానికి దాని ఆరంభదశయైన కర్మయోగాన్ని అనుష్ఠించవలెనని చెప్తున్నాడు. (**తతః**) భక్తియోగారంభ-దశయైన భగవత్కర్మను అనుష్ఠించలేకపోతే, (**యతాత్మవాన్**) మనసును కట్టిపెట్టగలవాడు; ఫలంలో కోరికలేని, నా ఆరాధనమైయున్న కర్మయోగాన్ని అనుష్ఠించటంవలన మనస్సును నియమించగలుగుతాడు అని అర్థం. ఈవిధంగా కర్మయోగాన్ని అనుష్ఠించటంవలన ఆత్మధ్యానం కలుగుతుంది. దానివలన సర్వేశ్వరుడికి శేషముగా ఉండడమే స్వభావంగా గల తన ఆత్మను కప్పివేసే అవిద్య అనబడే అజ్ఞానం, పుణ్యపాపకర్మలు, శబ్దాదివిషయాలలో రుచి, వాటివాసన అనేవన్నీ తొలగిపోతాయి. తన ఆత్మని సాక్షాత్కరించుకొనటం కలుగుతుంది. దానివలననే సర్వేశ్వరుడిమీద పరభక్తి తనంతటతానే కలుగుతుంది. ఈవిధంగా పరభక్తి కలగటానికి కారణమైనది, మొదటి షట్కంలో చెప్పబడినది, ఆత్మ స్వభావానుసంధానమైన అక్షరయోగమనబడే జ్ఞానయోగాన్ని అనుష్ఠించేవాడై దానికి ఉపాయంగా అన్నికర్మలఫలాన్నీ సర్వేశ్వరుడికి సమర్పించు అంటున్నాడు- (**సర్వకర్మఫలత్యాగం కురు**) అన్నికర్మల ఫలాన్నీ నాకు సమర్పించు. ఇక్కడ సర్వకర్మఫలత్యాగం చెప్పబడినా, అది తిన్నగా భక్తియోగాన్ని కలిగించేది గనుక ఆత్మచిన్తనమనే జ్ఞానయోగానికి అంగంగా సర్వకర్మఫలత్యాగాన్ని చెయ్యి అనే అంటున్నాడని గ్రహించవలెను. ఈ జ్ఞానయోగమనే అక్షరయోగం మొదటి షట్కంలో భక్తిని కలిగించే ఉపాయంగా చెప్పబడినదే. 7,8 అధ్యాయాల్లో కైవల్యమోక్షానికి అంగంగా చెప్పబడిన అక్షరయోగంకంటే ఇది వేరైనది. మొదటి షట్కంలో చెప్పినట్లుగా శేషత్వానుసన్ధానం, త్రివిధపరిత్యాగం, అనేవాటితో కర్మయోగాన్ని అనుష్ఠించి అది పూర్తి అయినందున ఇతడు

**యతమనస్కః తతోఽనభిసంహితఫలేన మదారాధనరూపేణానుష్ఠితేన కర్మణా సిద్ధేనాత్మధ్యానేన నివృత్తావిద్యాదిసర్వతిరోధానే మచ్ఛేషతైకస్వరూపే ప్రత్యగాత్మని సాక్షాత్కృతే సతి మయి పరా భక్తిః**

స్యావ్యవధానేన భక్తియోగజనకత్వవ్యుదాసాయ **తదుపాయతయే**త్యుక్తమ్। కర్మయోగపూర్వకాత్మసాక్షాత్కారస్య భక్త్యుత్పత్త్యుపయోగిత్వప్రకారం ప్రకరణాన్తరోక్తం దర్శయతి **మత్ప్రియత్వేనే**తి। *మయ్యేవ మన ఆధత్స్వేతి పూర్వం పరమాత్మని మనస్సమాధానం విహితమ్; తదశక్తం ప్రత్యుపదిశ్యమానాక్షరయోగాఙ్కురరూపే కర్మణి ప్రవృత్తస్య తు పూర్వషట్కప్రపఞ్చితైశ్చతుర్భిః మనోనియమనశక్యత్వం *యతాత్మవానిత్యుక్తమిత్యభిప్రాయేణ **యతమనస్క** ఇత్యుక్తమ్। కర్మయోగస్యానన్తరశ్లోకేఽభిధాస్యమానక్రమేణ పరమ్పరయా భక్తియోగజనకత్వప్రకార-మాహ-**తతోఽనభిసంహితే**తి। ఫలత్యాగం కుర్వీతి సాధ్యాంశత్యాగవచనేన తత్పూర్వకసాధనానుష్ఠానం వివక్షితమితి జ్ఞాపనాయ **అనభిసంహితఫలేనే**త్యాదికముక్తమ్। అనన్తరాభిధాస్యమానమనశ్శాన్తిద్వారాఽఽత్మధ్యానసిద్ధిః। అవిద్యా సంసారకారణం కర్మ, *అవిద్యా కర్మసంజ్ఞా ఇత్యుపక్రమ్య *యయా క్షేత్రజ్ఞశక్తిస్సా వేష్టితా (వి.పు.6.7.61) ఇతి వచనాత్। ఆదిశబ్దేన *అనాత్మన్యాత్మబుద్ధిర్యా (వి.పు.6.7.11) ఇత్యాద్యుక్తసంగ్రహః। యద్వాఽత్ర అవిద్యా దేహాత్మ-భ్రమాదిః; ఆదిశబ్దేన కర్మవాసనాదిసంగ్రహః। పరభక్తిజనకత్వసిద్ధ్యర్థముక్తం-**మచ్ఛేషతైకస్వరూప** ఇతి। యథా బాల్యే బాలక్రీడాప్రసక్తేన నరేన్ద్రభవనాన్నిష్క్రాన్తస్య మార్గాద్భ్రష్టస్య వ్యాధగృహీతస్య పక్కణే వర్తమానస్య

బ్రహ్మాన్నితప్ప వేరొకదాన్ని ప్రాప్యంగా భావింపజేసే పాపం తొలగి, బ్రహ్మంమీద ప్రాప్యత్వబుద్ధి కలుగుతుంది. అప్పుడు ఇతడు బ్రహ్మాన్నిపొందించే భక్తియోగానికి ఉపాయమైన ఆత్మచిన్తనరూపమైయుండే జ్ఞానయోగాన్ని అనుష్ఠించి దానివలన ఆత్మసాక్షాత్కారం కలిగి, దానివలన భక్తి కలిగి, ఆ భక్తియోగం పూర్తికాగానే బ్రహ్మాన్ని పొందుతాడు. కర్మయోగం పూర్తికాకపోయినప్పుడు ఇతడి పాపఫలంగా ఇతడికి తన ఆత్మనే మోక్షంలో పొంది అనుభవించాలనే భావం కలగటంకూడా ఉన్నది. అప్పుడు ఇతడు ఆ భావనకి అనుగుణంగా మిగతా రెండు యోగాలనీ అంగంగాగల కర్మయోగాన్నో లేక, జ్ఞానయోగాన్నో లేదా భక్తియోగాన్నో తన ఆత్మను అనుభవించటమనే కైవల్యమోక్షానికి ఉపాయంగా అనుష్ఠిస్తాడు. ఇతడి ఈ భావన తగ్గటానికి సర్వేశ్వరుడు తన దివ్యమంగళవిగ్రహాన్ని తలుచుకొంటూండటం, శేషత్వానుసంధానం, త్రివిధపరిత్యాగం, అనేవాటిని ఇతడి ఉపాయానికి అంగంగా విధించియున్నాడు. అంతిమస్మృతివరకూ ఎన్నో జన్మలను ఈ అంగములతోనున్న ఉపాయాన్ని అనుష్ఠించిన తరువాతకూడా ఇతడికి తన ఆత్మయే ప్రాప్యమనే బుద్ధి తగ్గకపోతే, అన్నికర్మలనీ తొలగించి ఇతడు కోరుకొన్న కైవల్యమోక్షాన్నే పరమాత్మ ఇతడు అనుష్ఠించిన సాధనకి ఫలంగా ప్రసాదించుతాడు. మొదటి షట్కంలో చెప్పిన అక్షరయోగానికి ఉన్న ఈ వాసి గుర్తించదగినది. ఈ అధ్యాయంలో 5వ శ్లోకంవరకూ 7,8 అధ్యాయాల్లో చెప్పబడిన అక్షరయోగం చెప్పబడింది. ఈ శ్లోకంలో మొదటి షట్కంలో చెప్పబడిన అక్షరయోగమనే జ్ఞానయోగం చెప్పబడుతున్నదనికూడా గుర్తించవలెను. ఆరవశ్లోకంనుంచి ఇంతవరకు చెప్పిన విషయాల సారం – ఫలంమీద కోరికలేకుండా సర్వేశ్వరుడికి ఆరాధనగా అనుష్ఠించబడే కర్మయోగంవలన సర్వేశ్వరుడిమీద ప్రాప్యబుద్ధి, తరువాతి శ్లోకంలో చివరిపాదంలో చెప్పబోయబడే మనశ్శాంతీ కలుగుతాయి. దానివలన, ఆత్మచింతనరూపమైన జ్ఞానయోగం కలిగి, దానిఫలంగా "**అవిద్యాకర్మసంజ్ఞాన్యా**" (వి.పు.6.7.61) అని చెప్పబడిన పుణ్యపాపరూపకర్మలు, "**అనాత్మన్యాబుద్ధిర్యా అస్వే స్వమితి యా మతిః**"(వి.పు.6.7.11) (ఆత్మకాని దేహాన్ని ఆత్మగా భావించటమనే అహంకారమూ, తనవికానివాటిని తనవిగా భావించటమనే మమకారమూ) అని చెప్పబడే దేహాత్మభ్రమ, మమకారం మొదలైనవికూడా తొలగిపోయి భగవచ్ఛేషత్వాన్నే స్వభావంగాగల తన ఆత్మయొక్క సాక్షాత్కారం కలుగుతుంది. దానివలన మోక్షసాధనమైన పరభక్తి తనంతటతానే కలుగుతుంది. దీనికి ఈ క్రింది దృష్టాంతంకూడా చెప్పబడుతూంటుంది. ఒక రాజకుమారుడు చిన్నవయస్సులో ఆడుకొనటానికి రాజప్రాసాదంనుండి బయటికి వచ్చి దారి తప్పిపోయినప్పుడు ఆటవికుడిచేత తీసుకొనిపోబడి, వాళ్ళగూడెంలో వారివలెనే ఎన్నో సంవత్సరాలు జీవిస్తూండేవాడు. ఒకనాడు ఈ పిల్లవాడిని చూచిన ఆప్తుడొకడు ఇతడి రూపంబట్టి చిన్నవయసులో తప్పిపోయిన

**స్వయమేవోత్పద్యతే। తథా చ వక్ష్యతే సర్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విన్దతి మానవః(18.46) ఇత్యారభ్య విముచ్య నిర్మమశాన్తో బ్రహ్మభూయాయ కల్పతే। బ్రహ్మభూతః ప్రసన్నాత్మా న శోచతి న కాంక్షతి।**

రాజకుమారస్యాప్తోపదేశాత్స్వాత్మనస్తథాత్వం మత్వా విస్మృతతస్స్వాత్మని రాజసామ్యమఙ్గప్రత్యఙ్గాదిషు పశ్యతస్తస్మిన్ యథా పితృత్వప్రీతిర్నిరతిశయా జాయతే; ఏవమస్యాపి యథోపదేశం భగవచ్ఛేషభూతే స్వాత్మనితత్సామ్యాకారేణ సాక్షాత్కృతే భక్తిసిద్ధ్యర్థం న కిఞ్చిత్కర్తవ్యమస్తీత్యభిప్రాయేణ **మయి పరా భక్తిస్స్వయమేవోత్పద్యత** ఇత్యుక్తమ్। ఏతేనాధ్యాయారమ్భే *యే చాప్యక్షరమవ్యక్తమ్(1) ఇత్యుక్తాక్షరయోగోఽప్యక్షరసాక్షాత్కారద్వారా పరభక్తిముత్పాద్య పరమాత్మప్రాప్తౌ విశ్రామ్యతీతి సిద్ధమ్। స ఏవ హ్యత్రాపిప్రథమషట్కోక్తోఽక్షరయోగః ప్రస్పష్టముచ్యతే। నను యదశక్యం ప్రతి యదుపదిశ్యతే, తత్తత్తుల్యఫలమశక్తాధికారం సాధనాన్తరం దృష్టమ్; యథావగాహనాశక్తస్య స్నానాన్తరాణి। ఉచ్యతే చాన్యత్ర క్రియాయోగస్య సాక్షాన్మోక్షసాధనత్వం- *మోక్షకారణమవ్యక్తమచిన్త్యమపరిగ్రహమ్। తమారాధ్య జగన్నాథం క్రియాయోగేన ముచ్యతే॥ (వి.ధ.1.54)ఇతి। యథాఽత్రాపి కిం న స్యాదితి శఙ్కాయాం కర్మయోగస్య భక్తియోగసాధనత్వం అష్టాదశాధ్యాయే వక్ష్యమాణం దర్శయతి-**తథా చే**తి। అన్యత్ర చాప్యయంక్రమస్స్ఫుటః-

రాజకుమారుడే ఇతడని తెలిసికొని, అతడిని రాజుగారి వద్దకు పిలుచుకుపోయి, "ఇతడే మీ నాయనగారు" అని ఉపదేశిస్తాడు. రాజకుమారుదుకూడా తన తండ్రిని ప్రత్యక్షంగా చూచి, తండ్రికీ తనకీ ఉండే పోలికలను పరిశీలించి, "ఇది నిజమేనని" తెలిసికొని తండ్రిగారిమీద గొప్ప ప్రీతి కలుగుతుంది. అదేవిధంగా ఈ ఉపాసకుడుకూడా ఉపదేశంచేత తాను సర్వేశ్వరుడికి శేషభూతుడని తెలిసికొని, సర్వేశ్వరుడివలె జ్ఞానానందమయమైన తన ఆత్మను సాక్షాత్కరించటంవలన మరిదేన్నీ ఆశించక, ఎదురుచూడక సర్వేశ్వరుడిమీద అతిశయించిన ప్రీతి అనే భక్తిని పొందుతాడుగదా! ఇక్కడ క్రిందివిధంగా ఒక ఆక్షేపం వస్తున్నది- ఒక సాధనలో శక్తిలేనివాడు అదే ఫలాన్ని కలిగించే వేరొక సాధనాన్ని అనుష్ఠించవలెను అని శాస్త్రం విధించటం చాలాచోట్ల చూస్తున్నాం, ఉదాహరణగా అవగాహన(జలప్రదేశంలో స్నానంచేయటం)స్నానానికి శక్తిలేనివాడు వేరుస్నానాలు చేసినా అదే శుద్ధిఅనే ఫలం కలుగుతుందని శాస్త్రాలు చెప్తున్నాయి. ఉదాహరణంగా "**మోక్షకారణమవ్యక్తం అచిన్త్యం అపరిగ్రహమ్। సమారాధ్య జగన్నాథం క్రియాయోగేన ముచ్యతే**(వి.ధ. 1.54) (మోక్షకారణమై, స్పష్టంగా తెలిసికొనలేనివాడు, ఇంతవాడని తలవటానికికూడా సాధ్యంకానివాడు, స్వీకరించబడటానికి అర్హతలేనివాడు, జగన్నాథుడిని ఆరాధించి కర్మయోగంతో ముక్తిని పొందుతున్నాడు) అని కర్మయోగంవలన ప్రత్యక్షంగానే ముక్తిపొందుతున్నట్లు చెప్పబడింది. ఈవిధంగా ఉన్నప్పుడు, "భక్తియోగం చేయలేనివాడు కర్మయోగంద్వారా భక్తియోగాన్ని పొంది దానివలన ముక్తి పొందుతున్నాడు'" అన్నది ఎలాకుదురుతుంది? అనే ఆక్షేపం ఇక్కడ వస్తున్నది. దీనికి సమాధానం- ఈ గీతాశాస్త్రం 18వ అధ్యాయంలో కర్మయోగంచేత భక్తియోగాన్నిపొంది దానివలన ముక్తిని పొందుతున్నాడని స్పష్టంగా చెప్పటంవలనను, విష్ణుధర్మంతో కూడా, ఈ విషయం తరువాతి ప్రకరణంలో స్పష్టపరచబడినది గనుకను ఇది సరియైనదే. అంటే "**స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విన్దతి మానవః**" (18,46) (తనకి చెందిన కర్మచేతనే ఆయా దేవతలకు అంతర్యామియైన పరమాత్మను ఆరాధించి అతడి కటాక్షంవలన మనుష్యుడు పరమాత్మప్రాప్తి అనే సిద్ధిని పొందుతున్నాడు) అని ఆరంభించి "**విముచ్య నిర్మమః శాన్తో బ్రహ్మభూయాయ కల్పతే। బ్రహ్మభూతః ప్రసన్నాత్మా న శోచతి న కాంక్షతి। సమః సర్వేషు భూతేషు మద్భక్తిం లభతే పరామ్॥**" (18.53,54) (కామం క్రోధం మొదలైనవాటిని వదలి, మమకారంలేనివాడై, ఆత్మానుభవంలోనే ప్రీతిగలవాడు ధ్యానయోగాన్ని అనుష్ఠించేవాడై సంసారబంధంనుండి విడిపడి, యథావస్థమైన ఆత్మయొక్క అనుభవాన్ని పొందుతున్నాడు. ఆత్మసాక్షాత్కారాన్ని పొంది, క్లేశం, కర్మం మొదలైనవాటివలన కలతచెందని స్వరూపం గలవాడై అతడు నన్నుతప్ప వేరుదేనినీ పొందటానికి శ్రమించడు. దేనినీ కోరడు. నన్నుతప్ప సమస్తభూతాలను ఒకేవిధంగా అనాదరిస్తాడు. ఇటువంటివాడు నావిషయమైన పరభక్తిని పొందుతున్నాడు) అని గీతలో కర్మయోగంచేత భక్తియోగాన్ని పొందుతున్నాడుఅనే విషయం చెప్పబడింది.

**"తత్ర చిత్తం సమావేష్టుం న శక్నోతి భవాన్ యది। తదభ్యాసపరస్తస్మిన్ కురు యోగం దివానిశమ్॥**

**సమస్సర్వేషు భూతేషు మద్భక్తిం లభతే పరామ్(54)ఇతి॥11 ॥**

***శ్రేయో హి జ్ఞానమభ్యాసాజ్జ్ఞానాద్ధ్యానం విశిష్యతే ।***
***ధ్యానాత్కర్మఫలత్యాగస్త్యాగాచ్ఛాన్తిరనన్తమ్॥*** ***12***

**భా॥ అత్యర్థప్రీతివిరహితాత్కర్కశరూపాత్ స్మృత్యభ్యాసాదక్షరయాథాత్మ్యానుసన్ధానపూర్వకం తదాపరోక్ష్యజ్ఞానమవాత్మహితత్వే విశిష్యతే। ఆత్మాపరోక్ష్యజ్ఞానాదప్యనిష్పన్నరూపాత్ తదుపాయభూతాత్మ-**

*తత్ర చిత్తం సమావేష్టుం న శక్నోతి భవాన్యది। తదభ్యాసపరస్తస్మిన్ కురు యోగం దివానిశమ్।తత్రాప్యసామర్థ్యవతః క్రియాయోగో మహాత్మనః। బ్రహ్మణా యస్సమాఖ్యాతస్తత్పరస్సతతం భవ। కరోషి యాని కర్మాణిదేవదేవే జగత్పతౌ। సమర్పయస్వ భద్రం తే తతః కర్మప్రహాస్యసి। ప్రధానం కారణం యోగో విముక్తేర్దితేజేశ్వర। క్రియాయోగశ్చ యోగస్య పరమం తస్య సాధనమ్॥ (వి.ధ.81.29) ఇతి। *మద్భక్తిం లభతే పరామ్ (18.54) ఇతి వక్ష్యమాణఫలస్య కర్మయోగహేతుకత్వం ప్రకరణసిద్ధమితి జ్ఞాపనాయ- * **స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విన్దతి మానవః ఇత్యారభ్యే**త్యుక్తమ్॥ 11 ॥

12.తా.చం.॥ అథావ్యవహితోపాయానధికారనిమిత్తఖేదనివృత్త్యర్థం రజనీకరబిమ్బలిప్సోదస్తహస్త-స్తనన్ధయవదశక్యే ప్రవృత్తిపరిహారార్థం చ వ్యవహితానేవోపాయాన్యథాధికారం సౌకర్యాతిశయేన ప్రశంసన్నుక్తముప-

**తత్రాప్యసామర్థ్యవతః క్రియాయోగో మహాత్మనః। బ్రహ్మణా యస్సమాఖ్యాతః తత్పరస్సతతం భవ॥**
**కరోషి యాని కర్మాణిదేవదేవే జగత్పతౌ। సమర్పయస్వ భద్రం తే తతః కర్మప్రహాస్యసి॥**
**ప్రధానం కారణం యోగః విముక్తేః దితిజేశ్వర!। క్రియాయోగశ్చ యోగస్య పరమం తస్య సాధనమ్॥**
(వి.ధ.81.29)

(ఆ పరమాత్మయందు మనసునుంచి భక్తినికలిగియుండటం మీకుసాధ్యంకాకపోతే ఆ పరమాత్ముడి గుణాలను రాత్రింబగళ్ళు చింతించటమనే అభ్యాసయోగాన్ని అనుష్ఠించండి. దానికికూడా శక్తిలేని ఉపాసకుడికి కర్మయోగమే అనుష్ఠించదగినదని పరమాత్మచేతనే చెప్పబడినది. మీరును దానిని ఎల్లప్పుడును అనుష్ఠించుడు. అసురుల నాయకుడా! మీరుచేసే కర్మలనన్నింటిని దేవదేవుడూ లోకస్వామీ అయిన పరమాత్మవద్ద సమర్పించుడు. దానివలన మీకు మంగళమగును. అది కారణముగా, మీరు పుణ్యపాపములనుండి విడిపడుదురు. ముక్తికి భక్తియోగమే ముఖ్యమైన కారణము. ఆ భక్తియోగమునకు కర్మయోగం ఉత్తమమైన సాధనము.) అని ఈ విషయం విష్ణుధర్మంలోకూడా విస్తారంగా వివరించబడినది. ఈవిధంగా, ఈ శ్లోకంవలన భక్తియోగంలో శక్తిలేనివాడు దానిని సాధించియిచ్చు ఉపాయపరంపరలో చిట్టచివరిదైన కర్మయోగాన్ని అనుష్ఠించవలెనని విధించేడన్నమాట. 11

12.ప్రతిపదార్థం: ***అభ్యాసాత్*** = (ప్రీతిలేని) గుణానుసంధానముకంటె ***జ్ఞానం*** = దానికి ఉపాయమైన ఆత్మను నేరుగాచూచుట అను జ్ఞానమే, ***శ్రేయః హి*** = శ్రేష్ఠముగదా! ***జ్ఞానాత్*** = (పూర్తిని పొందని)ఆ ఆత్మసాక్షాత్కారముకంటెను, ***ధ్యానం*** = (దానికి ఉపాయమైన) ఆత్మను ధ్యానించుట ***విశిష్యతే(హి)*** = శ్రేష్ఠము గదా! ***ధ్యానాత్*** = (పూర్తినిపొందని) ఆత్మధ్యానముకంటె ***కర్మఫలత్యాగః*** = (దానికి ఉపాయమైన) ఫలత్యాగముతో అనుష్ఠించబడు కర్మమే ***(విశిష్యతే హి)*** = శ్రేష్ఠముగదా! ***త్యాగాత్*** = ఫలమందు కోరికనువదలి అనుష్ఠించబడు కర్మయోగమునుండి ***అనన్తరం*** = తరువాత ***శాన్తిః*** = మనశ్శాంతి(కలుగుచున్నది)

వ్యా. 8వ శ్లోకంలో భక్తిని విధించి దానికి శక్తిలేనివాడికి 9వ శ్లోకంలో గుణానుసంధానమనే అభ్యాస యోగాన్ని విధించి, దానికీ శక్తిలేనివాడికి భగవత్కర్మలను 10వ శ్లోకంలో విధించి, అందుకుకూడా శక్తిలేకపోతే, వెనుకటి శ్లోకంలో కర్మయోగాన్ని విధించేడు. వీటిలో ప్రత్యక్షమైన ఉపాయాల్లో అధికారం(అర్హత) లేదుగనుక సాధకుడికి కలగగల శ్రమని పోగొట్టేందుకు, చంద్రుడిని పట్టుకొనాలని ప్రయత్నించే చంటిపిల్లవాడివలె సాధ్యంకాని కార్యంకొఱకు ఆశపడకుండా చేసేందుకున్నూ, వారివారి శక్తికి తగినట్లు పరంపరగా ఉపాయాలయేవాటినే

**ధ్యానమేవాత్మహితత్వే విశిష్యతే; తద్ధ్యానాదప్యనిష్పన్నరూపాత్తదుపాయభూతం ఫలత్యాగేనానుష్ఠితం కర్మైవ విశిష్యతే। అనభిసంహితఫలాదనుష్ఠితాత్ కర్మణోనన్తరమేవ నిరస్తపాపతయా మనసశాన్తిర్భవిష్యతి,**

పాదయతి- *శ్రేయో హీతి। యథావస్థితవేషేణాభ్యాసాత్తదుపాయస్య శ్రేయస్త్వం వక్తుమయుక్తం, వైపరీత్యాత్; అతోఽనధికారిణా క్రియమాణో భగవదభ్యాసః పరిపక్వఫలరసలోలుపవటుకరమృదితశలాటువద్విరస ఏవ స్యాదితి తదపేక్షయా యథావస్థితరసాభ్యాసహేతోశ్శ్రేయస్త్వముచితమేవ భవేదిత్యభిప్రాయేణ **అత్యర్థప్రీతివిరహితా-**దిత్యుక్తమ్। తత ఏవ చ పిత్తోపహతపయఃపానవదక్షీణపాపస్యదుష్కరతామాహ-**కర్కశరూపాది**తి। అత్ర పరమాత్మాభ్యాసోపాయత్వేన విహితం జ్ఞానం జీవాత్మవిషయమేవ యుక్తమ్; తచ్చ ధ్యానసాధ్యత్వేన వివక్షితత్వా-దపరోక్షాకారమిత్యభిప్రాయేణ **అక్షరయాథాత్మ్యానుసన్ధానపూర్వకం తదాపరోక్ష్యజ్ఞాన**మిత్యుక్తమ్। *శ్రేయః ఇత్యస్య *విశిష్యతే ఇత్యస్య చ సమానార్థత్వజ్ఞాపనాయ **హితత్వే విశిష్యత** ఇత్యుక్తమ్ । వ్యవహితోపాయస్యాపి సౌకర్యాతిశయలక్షణమత్ర హితత్వమ్; న తు ముఖ్యత్వాదిరూపమ్। **అనిష్పన్నరూపా**దిత్యస్యాపి పూర్వవదభిప్రాయః। కర్మణో రజస్తమోమూలరాగద్వేషాదినివృత్తిరూపశాన్తిజనకత్వేఽవాన్తరవ్యాపారమాహ-**నిరస్తపాపతయే**తి। నను

సౌకర్యాధిక్యంతో వారివారికి శ్రేష్ఠమైనదని పొగడి, వెనుకటి నాలుగుశ్లోకాల్లో చెప్పినవాటినే వివరిస్తున్నాడు. (**శ్రేయో హి జ్ఞానమభ్యాసాత్**) పెద్దగా ఇష్టంలేని గుణానుసంధానంకంటే దానికి ఉపాయమైన ఆత్మని ప్రత్యక్షంగా దర్శించటమనే జ్ఞానమే శ్రేష్ఠమైనదిగదా! మహాప్రీతితోచేసే గుణానుసంధానం, దానికి ఉపాయమైన ఆత్మసాక్షాత్కారంకంటే నిజానికి శ్రేష్ఠమైనదిగనుక, ఇక్కడ విరుద్ధంగా చెప్పటం కుదరదు. కనుక, పండుని తినాలనుకొని కాయని కొరికే పిల్లవాడి ప్రయత్నంవలె, అర్హతలేనివాడిచేత చెయ్యబడే గుణానుసంధానం రుచిలేనిదే అవుతుందిగనుక, దానికంటే మహాప్రీతితోనున్న గుణానుసంధానాన్ని కలిగించే ఆత్మసాక్షాత్కారం శ్రేష్ఠమైనదని ఇక్కడ చెప్పుతున్నట్లు గ్రహించాలి. ఈ ఆత్మసాక్షాత్కారమూ ఆత్మస్వరూపాన్ని అనుసంధించటమనే జ్ఞానయోగంతో కలిగేది అన్నది మొదటిషట్కంలోనే చెప్పబడింది. జ్ఞానయోగంవలన ఆత్మసాక్షాత్కారాన్ని సాధించి దానివలన పాపం తొలగినవానికి మహాప్రీతితోనున్న గుణానుసంధానం కలుగుతుందని భావం. ఇక్కడ జ్ఞానమని సామాన్యంగా చెప్పినప్పటికీ, ఇది గుణానుసంధానానికి ఉపాయంగా చెప్పబడటంవలన, తరువాత ధ్యానంతో కలిగేదని చెప్పబడటంవలనను, జీవాత్మని యథావస్థితంగా అనుసంధించటమనే ధ్యానంవలన కలిగేదై, భక్తియోగానికి కారణమైనదిగా మొదటి షట్కంలో చెప్పబడిన ఆత్మసాక్షాత్కారమే ఇక్కడ జ్ఞానమని చెప్పబడుతున్నదని తెలుస్తున్నది. మొదటిపాదంలో "**శ్రేయః**" అనీ, రెండోపాదంలో "**విశిష్యతే**"అనిన్నీ చెప్పటం ఒకే అర్థంగలవి కావాలి. కనుక "**శ్రేయః**" అన్నది ఆత్మకి హితాన్ని కలిగించటంలో శ్రేష్ఠమైనదని అర్థం వస్తున్నది. పరంపరగా, ఉపాయంకావటం, సౌకర్యాధిక్యతవలన ఆత్మకి ముఖ్యోపాయంకంటే హితాన్ని కలిగించేదైంది. పరంపరోపాయంగురించి ఇక్కడ చెప్పబడినవన్నీ తరువాత 2,3 పాదాల్లో వచ్చే పరంపరోపాయాలకి తగినవి. (**జ్ఞానాత్ ధ్యానం విశిష్యతే**)పూర్తికాని ఆ ఆత్మసాక్షాత్కారంకంటే దానికి ఉపాయమైన ఆత్మని ధ్యానించటం గొప్పది. (**ధ్యానాత్ కర్మఫలత్యాగః**) పూర్తిని పొందని ఆత్మధ్యానంకంటే దానికి ఉపాయమైన ఫలత్యాగంతో అనుష్ఠించబడే కర్మమే మంచిది. రెండవ పాదంలో నున్న "**విశిష్యతే**" అనే పదాన్ని ఇక్కడకూడా చేర్చుకొని చెప్పుకొనవలెను. 11వ శ్లోకంలో ఫలత్యాగాన్ని చెప్పటం ఫలత్యాగంతో అనుష్ఠించబడే కర్మయోగాన్ని చెప్పుతున్నట్టు అర్థంవస్తున్నట్లు ఇక్కడకూడా తీసుకొనవలెను. (**త్యాగాత్ శాన్తిః అనన్తరం**) ఫలంమీది ఆశనివదలి అనుష్ఠించబడే కర్మయోగంనుండి తరువాతిదిగా మనశ్శాంతి కలుగుతున్నది. కర్మచేత పాపం తొలగి, ఆకారణంచేత రజస్తమోగుణాలు తగ్గి, దానివలన ఇష్టానిష్టాలు మొదలైనవి లేకపోవటమనే మనశ్శాన్తి కలుగుతున్నదని అర్థం. మనశ్శాంతి కలిగినప్పుడు ఆత్మధ్యానం కలుగుతుంది. ఆ ధ్యానంవలన ఆత్మసాక్షాత్కారం కలుగుతుంది. ఆ సాక్షాత్కారంవలన పరభక్తి కలుగుతుంది. కనుక భక్తియోగంలో అలవాటవటానికి శక్తిలేనివాడికి ఆత్మధ్యానం చేయటమే మంచిది. ఆత్మధ్యానం చేసేటప్పుడు మనశ్శాంతి కలగలేదంటే ఆత్మధ్యానం సిద్ధించటానికి ఆత్మజ్ఞానం అంతర్భవించిన, ఫలసంగంలేని కర్మయోగాన్ని ఆశించటమే

**శాన్తే మనసి ఆత్మధ్యానం సంపత్స్యతే, ధ్యానాచ్చ తదాపరోక్ష్యం, తదాపరోక్ష్యాత్ పరాభక్తిరితి భక్తియోగాభ్యాసాశక్తస్య ఆత్మనిష్ఠైవ శ్రేయసీ। ఆత్మనిష్ఠస్యాప్యశాన్తమనసో నిష్ఠాప్రాప్తయేన్తర్గతాత్మజ్ఞానా-నభిసంహితఫలకర్మనిష్ఠైవ శ్రేయసీత్యర్థః॥ 12 ॥**

**భా॥ అనభిసంహితఫలకర్మనిష్ఠస్యోపాదేయాన్ గుణానాహ-**

**అద్వేష్టా సర్వభూతానాం మైత్రః కరుణ ఏవ చ।**

త్యాగాచ్ఛాన్తిరిత్యత్రాపి పూర్వవచ్ఛ్రేయస్త్వవిధానమేవోచితమ్, అన్యథా రీతిభఙ్గప్రసఙ్గాత్, ధ్యానస్య కరమసాధ్యతయా వివక్షితత్వేన తతోఽన్యస్య కర్మసాధ్యత్వనిర్దేశాయోగాత్ శాన్తివ్యవహితస్య చ కథం వైశిష్ట్యమిత్యత్రాహ- **శాన్తే మనసీ**తి। అయమభిప్రాయః- *అనన్తరమితి నిర్దేశేనైవ రీతిస్త్యక్తేతి ప్రతీయతే; తతశ్చ యదనన్తరం యద్దృశ్యతే, తస్య తత్కార్యత్వమేవ వ్యక్తమ్; ధ్యానం ప్రతి శాన్తేర్హేతుతయా ధ్యానస్య కర్మసాధ్యత్వాత్తద్వైశిష్ట్యాభిప్రాయానురూపమేవ చేదం ఇతి। అత్ర *త్యాగాచ్ఛాన్తిరనన్తరమితి హేతుకార్యభావనిర్దేశ ఉపలక్షణతయా ధ్యానాదిష్వప్యభిమత ఇతి జ్ఞాపనాయ **ధ్యానాచ్చే**త్యాదికముక్తమ్॥ 12 ॥

మంచిది అని అర్థం. ఇక్కడ ఒక ఆక్షేపం వస్తున్నది- అదేమిటంటే- "**త్యాగాత్ శాంతిః**" అని ఆరంభమయే నాలుగవపాదంలోకూడా మొదటి మూడుపాదాల్లోవలెనే "త్యాగంకంటే శాంతి గొప్పది" అని అర్థం చేసుకొనటమే ఉచితం. మరోవిధంగా అర్థం చెప్పుకొన్నట్లైతే రీతిభంగం అనే దోషం వస్తున్నది. ధ్యానానికి, దానికి ఉపాయమైన కర్మఫలత్యాగానికీ మధ్యని శాంతిని ప్రవేశపెట్టితే ధ్యానంకంటే కర్మఫలత్యాగం గొప్పదని చెప్పటం కుదరదే అని ఆ ఆక్షేపం. దానికి సమాధానం- "**త్యాగాత్ శాన్తిర్విశిష్యతే**" అని పదాలని ప్రయోగించకుండా "**త్యాగాత్ శాన్తిరనన్తరమ్**" అనే పదాలని ప్రయోగించటంనుండి వెనుకటి మూడుపాదాల్లోనూ అనుసరించబడిన రీతి ఇక్కడ వదలివేయబడింది అని తెలుస్తున్నది. "**అనన్తరం**" అనే పదాన్నిబట్టి కర్మఫలత్యాగంవలన మనశ్శాంతి కలుగుతున్నదని తెలుస్తున్నది. 3,4 పాదాలని చేర్చిచూసినప్పుడు కర్మఫలత్యాగమనేది మనశ్శాంతిని కలిగించటంద్వారా ఆత్మధ్యానాన్ని సాధించి ఇస్తున్నదని తెలుస్తున్నది. కనుక తప్పులేదు. ఇక్కడ ఈ క్రిందివిధంగా మరొక ఆక్షేపం వస్తున్నది. ఈ శ్లోకంలో "అభ్యాసంకంటే జ్ఞానం గొప్పది. జ్ఞానంకంటే ధ్యానం గొప్పది. ధ్యానంకంటే త్యాగం గొప్పది" అని తరువాతతరువాత గొప్పతనాన్ని చెప్పటం స్పష్టంగా తెలుస్తున్నప్పుడు, అలా చెప్పకుండా, ముఖ్యోపాయంకంటే పరంపరోపాయం గొప్పదని బాధించి అర్థం చెప్పటానికి కారణమేమిటి? అన్నదే ఆ ఆక్షేపం. దానికి సమాధానం- 9వ శ్లోకంలో తనమీద మనసును పెట్టటం అనే భక్తియోగానికి శక్తి లేనివాడికి అభ్యాసయోగాన్ని విధించేడు. 11వ శ్లోకంలో ఆ అభ్యాసయోగానికి కారణమైన 10వశ్లోకంలో చెప్పబడిన భగవత్కర్మకీ శక్తిలేదుగనుక సర్వకర్మఫలత్యాగాన్ని చేయాలని విధించేడు. ఈ శ్లోకంలో "**శ్రేయో హి జ్ఞానాభ్యాసాత్**" అని ఆరంభించి "**ధ్యానాత్ కర్మఫలత్యాగః**" అని ఆవిషయం స్మరించబడుతున్నది. ఇట్లా "అభ్యాసయోగంలో శక్తిలేనివాడికే కర్మఫలత్యాగం" అని వెనుకటి శ్లోకంలో చెప్పబడిన విషయమే ఇక్కడ వివరించబడుతున్నదని తెలుస్తున్నది. ఈ శ్లోకంలో రెండింటికీ మధ్యన చెప్పబడే జ్ఞానధ్యానాలు అభ్యాసానికి ముందరివని, కర్మకి తరువాతిదనీ తెలియటంవలన అభ్యాసంలో అశక్తుడికి జ్ఞానమూ, దానికీ అశక్తుడైనవాడికి ధ్యానము, దానికీ అశక్తుడైనవాడికి త్యాగమూ గొప్పవని ఇక్కడ చెప్పుతున్నట్లు తీసికొనటమే తగినది. ఈవిధంగా ఇంతవరకూ "**అశక్తస్యాత్మనిష్ఠతా**" (16) అని గీతార్థసంగ్రహంలో భక్తియోగానికి శక్తిలేనివాడు కర్మయోగంతో ఆత్మనిష్ఠకి అలవాటు చేసుకోవాలని చెప్పిన అర్థం పూర్తిని చెందింది. 12.

13,14.ప్రతిపదార్థం:**సర్వభూతానాం అద్వేష్టా** = అన్ని జీవరాసులను ద్వేషించనివాడు, **మైత్రః** = వారియందు స్నేహముగలవాడు **కరుణః ఏవ చ** = (వారు దుఃఖమున పొందినపుడు) కరుణను చూపువాడును, **నిర్మమః** = మమకారము లేనివాడును, **నిరహఙ్కారః** = అహంకారములేనివాడును, **సమదుఃఖసుఖః** = సుఖదుఃఖములను సమముగా భావించువాడును **క్షమీ** = ఓర్పుగలవాడును **సన్తుష్టః** = తృప్తిచెందినవాడును,

నిర్మమో నిరహఙ్కారస్సమదుఃఖసుఖః క్షమీ॥ 13

సన్తుష్టస్సతతం యోగీ యతాత్మా దృఢనిశ్చయః।
మయ్యర్పితమనోబుద్ధిర్యో మద్భక్తస్స మే ప్రియః॥ 14

భా॥ అద్వేష్టా సర్వభూతానాం- విద్విషతామపకుర్వతామపి సర్వేషాం భూతానామద్వేష్టా- మదపరాధానుగుణమీశ్వరప్రేరితాన్యేతాని భూతాని ద్విషన్త్యపకుర్వన్తి చేత్యనుసందధానః, తేషు ద్విషత్స్వపకుర్వత్సు చ సర్వభూతేషు మైత్రీం- మతిం కుర్వన్ మైత్రః, తేష్వేవ దుఃఖితేషు కరుణాం

13,14తా.చం.॥ ఏవం *భక్తేశ్శ్రైష్ఠ్యముపాయోక్తిరశక్తస్యాత్మనిష్ఠతా (గీ.సం.16) ఇత్యేతావదుక్తమ్; *తత్ప్రకారాస్త్వతిప్రీతిర్భక్తే ద్వాదశ ఉచ్యతే ఇత్యుక్తముభయమవశిష్టమ్; తత్రాపి *యే తు ధర్మ్యామృతమి-త్యధ్యాయాన్తిమశ్లోకేనాతిప్రీతిరుచ్యతే; తతః పూర్వైః *అద్వేష్టేత్యాదిభిస్సప్తభిశ్శ్లోకైరాత్మనిష్ఠప్రకారా ఉచ్యన్త ఇత్యాహ-**అనభిసంహితే**తి। *తత్ప్రకారాః అనేనేతికర్తవ్యతావిశేషరూపాః ప్రకారా వివక్షితా ఇతి జ్ఞాపనాయోక్తమ్-**ఉపాదేయాన్ గుణానాహే**తి। నను కర్మనిష్ఠస్యోపాదేయాన్ గుణానాహేతి కథం సంగచ్ఛతే? ఏషు హి శ్లోకేషు *మయ్యర్పితమనోబుద్ధిర్యో మద్భక్తస్స మే ప్రియః(17), *అనికేతః స్థిరమతిర్భక్తిమాన్మే ప్రియో నరః(19) ఇతి భక్తినిష్ఠ ఏవ ప్రియత్వేన పునఃపునరుచ్యతే। *ప్రియో హి జ్ఞానినోత్యర్థమహం స చ మమ ప్రియః(7.17) ఇతి సప్తమోక్త ఏవ జ్ఞానీ ప్రియశబ్దేన ప్రత్యభిజ్ఞాయతే; తత్సమానాధికరణానాం చ *అద్వేష్టేత్యాదీనాం తదుపాయ-భక్త్యఙ్గపరత్వం యుక్తమితి। అత్రోచ్యతే-*ధ్యానాత్కర్మఫలత్యాగః(12) ఇతి కర్మప్రసఙ్గానన్తరమేవ పఠితానాం

**సతతం యోగీ** = ఎల్లప్పుడును ఆత్మస్వరూపమును అనుసంధించువాడును, **యతాత్మా** = మనసును నియమించు వాడును, **దృఢనిశ్చయః** = (శాస్త్రములలోచెప్పబడిన అర్థములలో)దృఢమైన జ్ఞానముగలవాడును **మయి అర్పితమనోబుద్ధిః** = నాయందుంచబడిన మనసుతో నిశ్చయజ్ఞానముగలవాడై **యః మద్భక్తః** = ఎవడు కర్మయోగమును అనుష్ఠించి) నాపై ప్రీతిగలిగియుండునో **సః** = అతడు **మే** = నాకు **ప్రియః** = ఇష్టమైనవాడు.

వ్యా. ఈ అధ్యాయం ఆరంభంనుంచి ఇంతవరకు "**భక్తేః శ్రైష్ఠ్యం ఉపాయోక్తిః అశక్తస్యాత్మనిష్ఠతా**"(16) అని గీతార్థసంగ్రహంలో చెప్పబడిన మూడు విషయాలు తెలుపబడినాయి. "**తత్ప్రకారస్తు అతిప్రీతి ర్భక్తే ద్వాదశ ఉచ్యతే**"(16) అని రెండు విషయాలు మిగిలియున్నాయి. వాటిలోభక్తుడిమీద అతిప్రీతి అనే చివరివిషయం ఈ అధ్యాయపు చివరి శ్లోకమైన 20వ శ్లోకంలో చెప్పబడనున్నది. ఇది మొదలు 19వ శ్లోకంవరకు ఉన్న ఏడు శ్లోకాలలో '**తత్ప్రకారాః**" అని చెప్పబడిన ఫలంమీద కోరికలేక చెయ్యబడే కర్మయోగంలో ఊనికతోనున్నవాడు స్వీకరించవలసిన గుణాలు చెప్పబడుతున్నవి. ఇక్కడ ఈక్రిందివిధంగా ఆక్షేపం ఒకటి వస్తున్నది. - ఇక్కడ కర్మయోగనిష్ఠుడికి స్వీకరించవలసిన గుణాలని చెప్పటం ఎలా కుదురుతుంది? 14, 16వ శ్లోకాల్లో "**మద్భక్తః**" అని, 17, 19 శ్లోకాల్లో "**భక్తిమాన్**" అనిన్నీ ఇతడిని భక్తినిష్ఠుడని చెప్పబడింది. ఈ అన్ని శ్లోకాల్లోనూ కృష్ణపరమాత్మ అతడిని తనకి ప్రియమైనవాడుగా చూపించేడు. కనుక, "**ప్రియో హి జ్ఞానినోత్యర్థం అహం స చ మమ ప్రియః**" (7.17) అని చెప్పబడిన ప్రియమైన భక్తినిష్ఠుడే ఇక్కడకూడా చెప్పబడుతున్నట్టుగా తీసికొని, "**అద్వేష్టా**" మొదలైన గుణాలు భక్తినిష్ఠుడు స్వీకరించవలసినవని చెప్పటంకదా తగినది?" అని ఆ ఆక్షేపం. దీనికి సమాధానం - "**ధ్యానాత్ కర్మఫలత్యాగః**"(12) అని కర్మయోగాన్ని గురించి చెప్పినవెంటనే పఠించబడే ఈ గుణాలు కర్మయోగానికి అంగమైనవే అని తెలుస్తున్నది. అంగమైన ఈ గుణాలవలన కలిగే ఉపకారం "**త్యాగాత్ శాంతిరనన్తరమ్**" అని చూపబడింది. ఈ గుణాలు కర్మయోగానికి అంగంగా ఇదివరకే చూపబడ్డాయి. ఇతడిని భక్తుడిగా చెప్పటంకూడా కర్మయోగంలో భాగమైన భక్తితోనే అని అక్కడక్కడ వ్యాఖ్యానంలో తెలుపబడుతుంది. భక్తిలేని కర్మజ్ఞానయోగాలు లేవు. ఇదే విషయాన్ని యామునాచార్యులవారు "**త్రయాణామపి యోగానాం త్రిభిరన్యోన్యసఙ్గమః**" (గీ.సం.24)

**కుర్వన్ కరుణః, నిర్మమః-దేహేన్ద్రియేషు తత్సంబన్ధిషు చ నిర్మమః, నిరహఙ్కారః-దేహాత్మాభిమానరహితః; తత ఏవ సమదుఃఖసుఖః-సుఖదుఃఖాగమయోః సాఙ్కల్పికయోః హర్షోద్వేగరహితః, క్షమీ-స్పర్శప్రభవయోరవర్జనీయయోరపి తయోర్వికారరహితఃచ సంతుష్టః- యదృచ్ఛోపనతేన యేనకేనాపి**

తదఙ్గత్వం ప్రతీయతే। అఙ్గభూతానాం చైషాముపకారః *త్యాగాచ్ఛాన్తిరనన్తరమిత్యుక్తః। ప్రాగపి కర్మయోగాఙ్గతయా చైతే ప్రతిపాదితాః। యా తు స్వవాక్యే మద్భక్త ఇత్యాదిభిః ప్రతీతా భక్తిః, సా కర్మయోగాన్తర్భూతభక్తిరేవేతి తత్రతత్ర శ్లోకే వ్యాఖ్యాస్యతి। న హి భక్తిగన్ధరహితౌ కర్మజ్ఞానయోగౌ; యథోక్తం- *త్రయాణామపి యోగానాం త్రిభిరన్యోన్యసంగమః (గీ.సం.24) ఇతి। సాక్షాద్భక్తినిష్ఠాస్తు *యేతు (20) ఇతి శ్లోకేన వక్ష్యన్తే। తత్ర హి తుశబ్దేన, మత్పరమా భక్తా ఇతి మత్పరమశబ్దవిశేషణేన, *అతీవ మే ప్రియాః ఇతి ప్రియత్వాతిశయవర్ణనేన చ భక్తాన్తరప్రతిపత్తి-ర్దృఢతరా జాయతే। తతశ్చ తత్పూర్వం ప్రియత్వమాత్రేణ నిర్దిష్టస్త్వర్వాచీనా ఏవ భక్తా ఇతి సంగ్రహవిస్తరకృతోరాశయః। ప్రసక్తప్రతిషేధాయ *సర్వభూతానామితి సవిశేషణనిర్దేశాభిప్రేతమాహ-**విద్విషతా- మపకుర్వతామపీ**తి। విశేషణో తాత్పర్యమితి జ్ఞాపనాయ**సర్వేషామి**తి వ్యాసః। **విద్విషతామి**తి మానసః, **అపకుర్వతామి**తి వాచికః కాశికశ్చ వ్యాపారః। న కేవలం తేష్వద్వేషమాత్రమ్, అపితు మైత్రీచేత్యాహ-**మైత్ర** ఇతి। మైత్రీహేతుం దర్శయతి-**మదపరాధే**తి। అయమేవాద్వేషస్యాపి హేతుః। **మైత్రీం మతిం కుర్వ**న్నితి సామాన్యవిషయే తద్ధితాభిప్రేతవిశేషోక్తిః। **మైత్రీం** హితైషిణీమిత్యర్థః। కరుణాయా నిరుపాధికత్వాయాహ-**తేష్వేవ దుఃఖితేష్వి**తి। **కరుణాం కుర్వ**న్నితి

(కర్మజ్ఞానభక్తియోగాలు ఒక్కొక్కదానిలోనూ మిగతా రెండూ కలసియున్నాయి) అని చూపించేరు. 20వ శ్లోకంలో సాక్షాత్ భక్తియోగనిష్ఠులు చెప్పబడుతారు. ఆ శ్లోకంలో "**తు**"శబ్దంతోనూ, "**మత్పరమా భక్తాః**" అనే విశేషణంతోనూ "**అతీవ మే ప్రియాః**" అని చాలా ఇష్టమైనవారని చూపటంవలననూ ఇదివరకు చెప్పబడిన కర్మయోగనిష్ఠులైన భక్తులకంటే శ్రేష్ఠులైన భక్తియోగనిష్ఠులైన భక్తులు వీరని తెలుపబడుతున్నది. కనుక దానికిముందు ఏడు శ్లోకాల్లో చెప్పబడే భక్తులు భక్తియోగనిష్ఠులకంటే తక్కువదైన కర్మయోగనిష్ఠులైన భక్తులేనని తెలుస్తున్నది. (**అద్వేష్టా సర్వభూతానాం**) మనసుచేత అసహ్యించుకొనేవారును, వాక్కుచేతను, చేతలచేతను తనకు చెడుని చేసేవారును అయిన ఏజీవరాసులనూ ద్వేషించుకొననివాడు. తనని ద్వేషించుకొననివారిని ద్వేషించకపోవటం మంచివారందరికీ ఉంటుంది. కనుక కర్మయోగనిష్ఠుడికి అది ఇక్కడ గొప్పదిగా చెప్పదగినది కాదు. కనుక, ఇక్కడ సర్వశబ్దం తన విషయంలో మనసులో ద్వేషించుకొనేవారూ, ఆకారణంచేతనే మాటలతో, చేతలతో తనకు చెడు చేసే జీవరాసులనే చూపుతున్నదని గ్రహించాలి. వీరిమీదకదా ద్వేషం కలిగే అవకాశమున్నది! ఈ విధంగా ద్వేషం కలగకపోవటమే కాదు, వారిమీద స్నేహమున్నదని తరువాతి పదం (**మైత్రః**).అంటే వారికి మంచినే కోరుతున్నవాడన్నమాట. దీనికి కారణమేమిటి? అంటే, "నేను చేసిన పూర్వకర్మలకారణంగా సర్వేశ్వరుడిచేత ప్రోత్సహించబడి ఈ జీవరాసులు నామీద ద్వేషంతో, అపకారాన్ని చేస్తున్నవి" అని అనుసంధించుకొంటున్నాడు గనుక, తనమీద ద్వేషంతో అపకారం చేసే జీవరాసులని ద్వేషించకపోవటమే కాదు వాటికి మంచి జరగాలనే కోరుతున్నాడితడు. ఈవిధంగా వారికి మంచే జరగాలని కోరటమేకాకుండా వారికి కష్టం కలిగినప్పుడు తానుకూడా వారితోబాటు దుఃఖించటమనే కరుణని చూపుతున్నాడన్నమాట. తరువాతిదిగా (**కరుణ ఏవ చ**)వారి విషయంలో కరుణించేవాడుగా ఉంటాడన్న మాట. "**వ్యసనేషు మనుష్యాణాం భృశం భవతి దుఃఖితః**"(రా.అ. 2.40) (మనుష్యులకు కష్టంవచ్చినపుడు వారికంటే ఎక్కువగా రాముడు బాధపడుతాడు ) అని వాల్మీకి కరుణాంతరంగుడైన రాముడి కరుణని తెలుపటం ఇక్కడ గమనించదగును. "**మైత్రః కరుణ ఏవ చ**" అనే పదసమాహారంలో ఏవకారంచేత ఇదివరకు ఎత్తుకొనబడిన అపకారులవిషయంలోకూడా ఇతడు స్నేహాన్నీ కరుణనీ చూపుతాడని తెలుస్తున్నది.(**నిర్మమః**) తనది అని భావించే అవకాశమున్న దేహంమీదను, ఇంద్రియాలమీదను వాటితోసంబంధమున్న బంధువులు, సంపదలు మొదలైనవాటి యందును తనది అనేభావం లేనివాడు. దీనికి కారణాన్ని చూపుతున్నది తరువాతిపదం (**నిరహఙ్కారః**). తానుకాని

**దేహధారణద్రవ్యేణ సన్తుష్టః। సతతం యోగీ- సతతం ప్రకృతివియుక్తాత్మానుసన్ధానపరః, యతాత్మా- నియమితమనోవృత్తిః, దృఢనిశ్చయః-అధ్యాత్మశాస్త్రోదితేష్వర్థేషు దృఢనిశ్చయః, మయ్యర్పితమనోబుద్ధిః- భగవాన్ వాసుదేవ ఏవానభిసంహితఫలేనానుష్ఠితేన కర్మణా ఆరాధ్యతే, ఆరాధితశ్చ మమాత్మాపరోక్ష్యం**

కరుణాశబ్దనిర్వచనమ్। నామధాతోః ణిజన్తాత్పచాదిత్వాదచ్ప్రత్యయః, అర్శ ఆదిత్వాద్వా మత్వర్థీయః। ఏవం మైత్రశబ్దే। ద్విషత్స్వపకుర్వత్స్వేవేతి చైవకారాభిప్రాయః। నిరహఙ్కారత్వం నిర్మమత్వే హేతుః। మమకారప్రసఙ్గస్థలే హి నిర్మమత్వం విధేయమిత్యభిప్రాయేణాహ-**దేహేన్ద్రియేషు తత్సంబన్ధిషు చే**తి। అనాత్మన్యాత్మబుద్ధిర్వ్యాత్ర నిషేధ్యోహంకార ఇత్యభిప్రాయేణాహ-**దేహాత్మాభిమానరహిత** ఇతి। ఏతేన *నిర్గతాహంప్రత్యయ ఇతి పరవ్యాఖ్యా దూషితా, అహమర్థస్యైవాత్మత్వసమర్థనాత్। తత ఏవేతి నిర్మమత్వనిరహంకారత్వాభ్యామిత్యర్థః। **క్షమీ**తి- నాపకర్తృషు క్షమా వివక్షితా, *అద్వేష్టేత్యాదినా గతార్థత్వాత్। తతశ్చ *తాంస్తితిక్షస్వేతి(2.14) ప్రాగుక్తావర్జనీయ సాంస్పర్శికద్వన్ద్వతితిక్షా స్మార్యతే। తత్పౌనరుక్త్యపరిహారాయ *సమదుఃఖసుఖః ఇత్యేతదాభిమానికవిషయమ్। తథా సతి నిర్మమత్వనిరహంకారత్వానన్తరోక్తిశ్చ సంగచ్ఛత ఇత్యభిప్రాయేణ **సాంకల్పికయో**రిత్యుక్తమ్। అహంకారమమకారప్రయుక్తయోరిత్యర్థః, *సంతుష్టో యేనకేనచిత్ (19)ఇతి వక్ష్యమాణత్వాత్,

దేహాన్ని తాననిభావించే అభిమానం లేనివాడు. దేహాన్ని తాననిభావిస్తేనే దేహంతోసంబంధమున్న వాటిని తనవి అని భావిస్తాడు. "**నిరహఙ్కారః**" శబ్దానికి "**నిర్గతాహంప్రత్యయః**" (అహం అనే భావన తొలగినవాడు) అని శంకరులు భాష్యం చెప్పటం సరికాదని దీనివలన చూపబడుతున్నది. '**అహం**'శబ్దంచేత చెప్పబడేది ఆత్మ అనిఎన్నో ప్రమాణాలవలన స్పష్టమౌతున్నది.

**"అనాత్మన్యాత్మబుద్ధి ర్యా చాస్వే స్వమితి యా మతిః। సంసారతరుసంభూతి బీజమేతత్ ద్విధా స్థితమ్॥**
**పఞ్చభూతాత్మకే దేహే దేహీమోహతమోవృతః।అహమ్మైతద్యుచ్చైః కురుతే కుమతిర్మతిమ్॥** (వి.పు. 6.7.11,12)

(ఆత్మకానిదైన దేహాన్ని ఆత్మ అని భావించటం, ఆత్మతో సంబంధమున్న పుత్రపౌత్రగృహక్షేత్రాదులయందు తనది అనే భావమూ సంసారమనే వృక్షం పెరగటానికి కారణమైన రెండువిధాలైన బీజమగును. పంచభూతములైన దేహంమీద భ్రాంతిఅనబడే తమస్సులో మునిగియున్న అజ్ఞానియైన జీవుడు, తాననిన్నీ తనదనిన్నీ నిశ్చయమైన భావాన్ని పెట్టుకొనుచున్నాడు) అని ఆరంభించి శ్రీ విష్ణుపురాణంలోనూ అహంకారమమకారాల యథార్థాన్ని తెలుపటాన్ని ఇక్కడ అనుసంధించదగును. ఈ అహంకారమమకారములు లేనందున కలిగే లక్షణాన్ని తరువాత చెప్పున్నాడు- (**సమదుఃఖసుఖః**) అహంకారమమకారములచేత సుఖదుఃఖాలు కలిగినందువలన ఆనందమో భయమో పొందనివాడు. (**క్షమీ**) శీతోష్ణములు మొదలైనవాటివలన కలిగే తప్పించటానికి వీలులేని సుఖదుఃఖాలు వస్తే వాటివలన కలిగే ఆనందమో భయమో పొందనివాడు. "**క్షమీ**" అన్నదానికి అపకారం చేసేవారిమీద సహిష్ణుత గలవాడు అని చెప్పదలచుకొన్నచో, "**అద్వేష్టా సర్వభూతానాం**" అన్నదానితో పునరుక్తి కలుగుతుంది. కనుక, సమదుఃఖసుఖః అన్నదానికి అహంకారమమకారములు అనే సంకల్పంవలన కలిగే సుఖదుఃఖాలను క్షమించగలవాడు అనిన్నీ "**క్షమీ**" అన్నదానికి "**మాత్రాస్పర్శస్తు**"(2.14) అన్న శ్లోకంలో చెప్పినట్లు శీతోష్ణాలు మొదలైన స్పర్శచేత కలిగే తప్పించలేని సుఖదుఃఖాలనీ ఓర్చుకొని (సహించి) వాటివలన వికారంచెందకుండా ఉన్నవాడు అనే అర్థం గ్రహించబడింది. అహంకారమమకారాలను చెప్పినవెంటనే **సమదుఃఖసుఖః** అని చెప్పటంకూడా ఈవిధంగా అర్థంచెప్పటమే తగినదని చూపుతున్నది. (**సంతుష్టః**) ఆకస్మికంగా లభించే, ప్రాణాలని నిలబెట్టే ఏ పదార్థాలతోనైనా తృప్తి చెందేవాడు. "**సంతుష్టో యేనకేనచిత్**" అని 19వ శ్లోకంలో చెప్పబడేదీ, "**యదృచ్ఛాలాభసన్తుష్టః**" (4.22) అని ఇదివరకే చెప్పబడినది గనుక, ఆదరాతిశయంచేత అదే ఇక్కడకూడా చెప్పబడుతున్నదని తెలుస్తున్నది.

"**యేనకేనచిదాచ్ఛన్నః యేనకేచిదాశితః। యత్రక్వచనశాయీ చ తం దేవా బ్రాహ్మణం విదుః॥**"(భా.మో. 251.12)

**సాధయిష్యతీతి మయ్యర్పితమనోబుద్ధిః, య ఏవంభూతో మద్భక్తః-ఏవం కర్మయోగేన మాం భజమానో యః స మే ప్రియః॥ 13, 14 ॥**

యదృచ్ఛాలాభసంతుష్టః(4.12) ఇతి ప్రాగుక్తత్వాచ్చ స ఏవ సంతోషోऽత్రాప్యాదరార్థం సంగ్రహేణోక్త ఇత్యభిప్రాయేణాహ-**యదృచ్ఛోపనతేన యేనకేనాపీ**తి। అన్యత్రాపి హ్యుచ్యతే- ✱యేనకేనచిదాచ్ఛిన్నో యేనకేనచిదాశితః। యత్రక్వచనశాయీ (స్యాత్)చ తం దేవా బ్రాహ్మణం విదుః॥ (భా.మో.251.12) ఇతి। శాస్త్రీయేష్వయత్నోపనతేషు ప్రభూతాల్పసరసవిరసాదివైషమ్యం నానుసన్ధేయమితి భావః। యథోక్తమజగరేణ- ✱న సన్నిపతితం ధర్మ్యముపభోగం యదృచ్ఛయా। ప్రత్యాచక్షే న చాప్యేనమనురున్ధే సుదుర్లభమ్॥ (భా.మో.279.24) ఇతి। **సతతమి**తి। యోగకాలోపకారకవాసనాస్థైర్యార్థమ్। యోగశబ్దశ్చాత్ర యోగదర్శనానుగ్రాహకప్రాచీనానుసన్ధానపరః సాక్షాద్యోగస్య సర్వదా కర్తుమశక్యత్వాదిత్యభిప్రాయేణాహ-**సతతం ప్రకృతివియుక్తే**తి। సతతమాత్మ చిన్తనవదనాత్మచిన్తననివృత్తిరపి యోగాన్తరఙ్గమితి యతాత్మశబ్దేనోచ్యత ఇత్యాహ-**నియమితమనోవృత్తిరి**తి। అన్యేషాం యత్ర సందేహప్రసఙ్గః, తత్ర హ్యస్య నిశ్చయో వాచ్యః; స చాత్రానుష్ఠానోపకారక ఏవ గ్రాహ్యః; తదాహ- **అధ్యాత్మశాస్త్రే**తి। ✱మయ్యాత్యనేన ✱అహం హి సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభురేవ చ(9.24) ఇత్యుక్తమారాధ్యత్వం ఫలప్రదత్వం చాత్ర కర్మయోగనిష్ఠస్యమనోబుద్ధ్యర్పణార్థమపేక్షితమభిసంహితమిత్యభిప్రాయేణాహ- **భగవాని**తి। భగవచ్ఛబ్దేన

(ఏదోవిధంగా లభించినదేన్నో ఒకదానిని ధరించి, ఏది దొరికితే దానిని తిని, ఎక్కడపడితే అక్కడ పడుక్కొనేవాడెవడో అతడినే దేవతలు బ్రాహ్మణుడని తెలిసికొంటారు), "**న సన్నిపతితం ధర్మ్యం ఉపభోగం యదృచ్ఛయా। ప్రత్యాచక్షే న చాప్యేనమనురున్ధే సుదుర్లభమ్॥**"(భా.మో. 279.24) (ఏదో ఒకవిధంగా లభించేదీ ధర్మబద్ధమైనదీ అయిన భోగాన్ని నేను త్రోసిపుచ్చటంలేదు. లభించటానికికష్టమైన భోగాన్ని వెతకటానికి పరుగు పెట్టనూ లేదు) అని భారతంలో చెప్పినట్లుగా, శాస్త్రవిరుద్ధంగానిది అప్రయత్నంగా లభించినదానిని ఇది గొప్పదా తక్కువదా, రుచిగలదా, రుచిలేనిదా? అనే తేడాలని చూడకుండా (లభించినదానితో)తృప్తిపొందాలి అని భావం. (**సతతం యోగీ**) ప్రకృతి నుండి విడిపడిన ఆత్మను ఎల్లప్పుడును అనుసంధించుతూండేవాడు. యోగశబ్దంఆత్మసాక్షాత్కారాన్ని చెప్పేదే అయినా, దేహంతోనుండే కర్మయోగనిష్ఠుడు ఎల్లప్పుడు ఆత్మసాక్షాత్కారాన్ని పొందియుండటం సాధ్యంకాదుగనుక క్షణకాలంకలిగే ఆత్మసాక్షాత్కారాన్ని ఎల్లప్పుడూ అనుసంధించుకొంటూండేవాడు అనే అర్థం చెప్పుకోవాలి. ఇదిఆత్మసాక్షాత్కారానికి కారణమైనందున ఇక్కడ యోగమనబడుతున్నది. (**యతాత్మా**)ఆత్మకానివిషయాలమీదికి పోకుండా మనసును కట్టుబాటు చేసేవాడు. ఆత్మకానివాటిని తలుచుకొనటంనుండి తొలగటం, ఆత్మసాక్షాత్కారానికి ఉపకరించేదేగదా! అది ఇక్కడ చెప్పబడుతున్నది. (**దృఢనిశ్చయః**) ఆత్మనిగురించిన శాస్త్రములలో చెప్పబడిన విషయాలమీద దృఢమైన నిర్ణయం గలవాడు. సాధారణంగా "**దృఢనిశ్చయః**" అని చెప్పినా ఇతరులకు సందేహం వచ్చే అవకాశమున్నప్పుడే ఇతడు నిశ్చయాన్ని చెప్పాలి. అదికూడా ఇతడి ఆత్మసాక్షాత్కారానికి ఉపయోగించేదో చెందినదో అయి ఉండాలి. అటువంటిది ఆత్మనిగురించినశాస్త్రాల్లో నిశ్చయించినదే అవుతుందిగనుకఇక్కడ ఆ అర్థమే తగినది. (**మయ్యర్పితమనోబుద్ధిః**) "భగవానుడైన వాసుదేవుడే ఫలాన్ని ఆశించకుండా నాచేత అనుష్ఠించబడిన కర్మయోగంచేత ఆరాధించబడి నాకు ఆత్మసాక్షాత్కారాన్ని కలిగించేడు" అని భావించి సమర్పించబడిన మనస్సును బుద్ధిని కలిగినవాడు. "**అహం హి సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభురేవ చ**" (9.23) అని అన్నికర్మలచేతను ఆరాధించబడువానిగను, ఫలాన్నిచ్చేవాడుగను తనను కృష్ణపరమాత్మ చెప్పుకున్నాడుగనుక, కర్మయోగనిష్ఠుడు అతడికి మనస్సును బుద్ధిని సమర్పించటమంటే, అతడినే కర్మలచేత ఆరాధించబడేవాడుగను, ఫలప్రదుడుగను అనుసంధించటమే. భగవచ్ఛబ్దంచేత చెప్పబడే కల్యాణగుణపూర్తి, హేయప్రత్యనీకత అనే ఉభయలింగం, ఇతడే కర్మలకు ఫలాన్ని ఇయ్యగలవాడు అని చూపుతున్నది. ఇతడు సమస్తదేవతలకూ అంతర్యామిగానుండే వాసుదేవుడు గనుక అందరు దేవతలను గురించి చేసేకర్మలన్నీ ఇతడికే ఆరాధనగా అవుతున్నవని తెలుస్తున్నది. అన్నికర్మలచేతను

**యస్మాన్నోద్విజతే లోకో లోకాన్నోద్విజతే చ యః।**
**హర్షామర్షభయోద్వేగైర్ముక్తో యస్య చ మే ప్రియః ॥ 15**

**భా॥ యస్మాత్ కర్మనిష్ఠాత్ పురుషాన్నిమిత్తభూతాల్లోకో నోద్విజతే, యో లోకోద్వేగకరం కర్మ కిఞ్చిదపి న కరోతీత్యర్థః, లోకాచ్చ నిమిత్తభూతాద్యో నోద్విజతే-యముద్దిశ్య సర్వలోకో నోద్వేగకరం**

సకలఫలప్రదత్వోపయికోభయలిఙ్గత్వోక్తిః। వాసుదేవశబ్దేన సర్వకర్మారాధ్యత్వోపయికసర్వదేవతాన్తర్యామి- త్వోక్తిః। వక్తృరూపవివక్షా వా। ఆరాధ్యత్వేన చిన్తనమత్రమనసోऽర్పణమ్। ఫలప్రదత్వాధ్యవసాయో బుద్ధ్యర్పణమ్। యద్వా ద్వయోరపి చిన్తాధ్యవసాయౌ భావ్యౌ। మనసాऽధ్యవసాయో వా మనోబుద్ధిః। ఉద్దేశ్యాంశం నిష్కర్షయతి- **య ఏవంభూతో మద్భక్త** ఇతి। అశక్తస్య శక్యనిష్ఠాప్రతిపాదనప్రకరణత్వాత్సాక్షాద్భక్తియోగనిష్ఠాద్వ్యవచ్ఛిన్దన్ శ్లోకద్వయస్య పిణ్డితార్థమాహ-**ఏవం కర్మయోగేనే**తి। ఉద్దేశ్యవిశేషణేష్వపి తాత్పర్యం మీమాంసకైరేవాఙ్గీకృతమ్, యత్ర ధర్మివిశేషణప్రయోగస్యగత్యన్తరం నోపలబ్ధమితి భావః। ప్రియః ప్రీతివిషయః, ప్రీతోऽహం తదభిలషితం దదామీతి భావః ॥ 13, 14 ॥

15.తా.చం.॥ అథ నిర్మమత్వాదిఫలభూతం లోకోద్వేగకరకర్మత్యాగరూపం గుణం విదధత్తత్ఫలయోగం చ దర్శయతి- ✱యస్మాదితి శ్లోకేన। యచ్ఛబ్దావృత్తిమాత్రేణాధికార్యన్తరత్వశఙ్కానివృత్త్యర్థం **యస్మాత్కర్మనిష్ఠాది**

---

ఆరాధించబడేవాడుగా భావించటం ఇక్కడ మనస్సుని సమర్పించమన్నమాట. అతడే ఫలాన్ని ప్రసాదించేవాడని దృఢంగాచెప్పటమే బుద్ధిని సమర్పించటం. లేదా, అతడిని అన్నికర్మలచేత ఆరాధించబడేవాడని వాటికి ఫలాన్నిచ్చే వాడని భావించటమే మనస్సును సమర్పించటమనిన్నీ, ఆవిధంగా నిశ్చయించుకొనటమే బుద్ధిని సమర్పించటమని చెప్పవచ్చు. లేదా, '**మనోబుద్ధిః**' అనే సమాసం మనసులో నిశ్చయాన్ని చెప్పేదిగా చెప్పవచ్చు. (**యో మద్భక్తః స మే ప్రియః**)ఎవడు ఈవిధంగా కర్మయోగాన్ని అనుష్ఠించటంతో నాయందు ప్రీతిని కలిగియుంటాడో అతడు నాకు ఇష్టమైనవాడు. భక్తియోగంలో శక్తిలేనివాడికి ముమ్మందు పరంపరోపాయాలను విధించిన ప్రకరణంగనుక, ఇక్కడ భక్తియోగనిష్ఠుడిని చెప్పుతున్నటు చెప్పటం కుదరదు. కనుక కర్మయోగంద్వారా నామీద ప్రీతిని పొందేవాడు అనే అర్థం చెప్పాలి. "**భక్తః**" అనే ఇక్కడ విశేష్యపదం ఉన్నప్పటికీ, విశేషణపదాలు కర్మయోగనిష్ఠులనిచెప్పేవే అని తెలుస్తున్నందువలన విశేష్యపదంకూడా అతడినే చెప్పుతున్నదని గ్రహించవలెను. (**స మే ప్రియః**) అతడు నా ప్రీతికి విషయమైనవాడు. అతడంటే ప్రీతినిగల నేను అతడు కోరినది ఇస్తానని భావం. 13,14

15. ప్రతిపదార్థం:***యస్మాత్*** = ఏకర్మయోగనిష్ఠుడినుండి ***లోకః*** = ఈ లోకం ***న ఉద్విజతే*** = భయపడి వణకదో, ***యః*** = ఏ కర్మయోగనిష్ఠుడు ***లోకాత్*** = ఈ లోకమువలన ***న ఉద్విజతే*** = భయపడి వణుకును పొందడో, ***యః*** = ఎవడు ***హర్షామర్షభయోద్వేగైః ముక్తః*** = (అందుచేతనే ఒకనినిగురించి) ఆనందము, (ఒకనిని గురించి) కోపము (ఒకనిని గురించి) భయము, (ఒకనినిగురించి) వణుకును లేకుండపోయిన వాడో, ***సః చ*** = అతడును ***మే*** = నాకు ***ప్రియః*** = ఇష్టమైనవాడు.

వ్యా. ఇతడు లోకాన్ని భయపెట్టి వణికించే కార్యాలని చేయడని చూపి, వెనుకటి రెండుశ్లోకాల్లో చెప్పబడిన అహంకారమమకారరాహిత్యం మొదలైనవాటివలన కలిగే, ఈ గుణంతాలూకు ఫలాన్నికూడా చెప్తున్నాడు. (**యస్మాత్ లోకః న ఉద్విజతే**)ఏ కర్మయోగనిష్ఠుడికి ఈ లోకం భయపడి వణకదో. లోకంలో సాధారణంగా శక్తివంతులను చూచి,వారికి భయపడి, దానివలన కలిగేవణుకు ఈ కర్మయోగనిష్ఠుడిని చూచినంతలో కలగకపోవటాన్ని ఇతడినిబట్టి విధించటం కుదరదుగనుక, ఈ కర్మయోగనిష్ఠుడు లోకం భయపడివణికే కార్యం ఏదీ చెయ్యడని అర్థంచెప్పుకొనవలెను. ఇట్లు కర్మయోగనిష్ఠుడు మనోవాక్కాయములచేత లోకం భయపడి వణికే కార్యాన్ని దేనినీ చేయకూడదని స్పష్టమైంది. "**అద్వేష్టా**" అని ద్వేషరాహిత్యం చెప్పబడింది. ఇక్కడ భయంతో వణికించే కార్యాన్ని చెయ్యకపోవటం చెప్పబడుతున్నది. కనుక రెండింటికీ పునరుక్తి లేదు. 18వ శ్లోకంలో "**సమశ్శత్రౌ చ మిత్రే చ**" అని విధించబడిన శత్రుమిత్రులవిషయంలో

**కర్మ కరోతి, సర్వావిరోధిత్వనిశ్చయాత్; అత ఏవ కఞ్చన ప్రతి హర్షేణ, కఞ్చన ప్రత్యమర్షేణ, కఞ్చన ప్రతి భయేన, కఞ్చన ప్రత్యుద్వేగేన ముక్తః; ఏవంభూతో యః, సోఽపి మమ ప్రియః ॥ 15 ॥**

*అనపేక్షశ్శుచిర్దక్ష ఉదాసీనో గతవ్యథః।*
*సర్వారమ్భపరిత్యాగీ యో మద్భక్తస్స మే ప్రియః॥* **16**

-త్యుక్తమ్। లోకగతాయా ఉద్వేగనివృత్తేః కర్మనిష్ఠం ప్రతి విధాతుమశక్యత్వాదుద్వేగకారణభూతకర్మనివృత్తి-ర్విధేయత్వేనవివక్షితేతి దర్శయతి-**యో లోకోద్వేగకర**మితి। అపకారరూపత్వాభావేఽప్యశ్లీలభాషణాదిమాత్రేణాపి హి లోకోద్వేగో జాయత ఇత్యభిప్రాయేణ **కిఞ్చిదపీ**త్యుక్తమ్। ఏతేన ✱అద్వేష్టేత్యాదినా పూర్వోక్తాత్, ✱సమశ్శత్రౌ చ(18) ఇత్యాదినా వక్ష్యమాణాచ్చ వైషమ్యం సిద్ధమ్। ✱లోకాన్నోద్విజతే చ యః ఇత్యత్రాపి హేత్వభావే తాత్పర్యమ్, అన్యథా పూర్వోత్తరపౌనరుక్త్యప్రసఙ్గాత్, అస్మిన్నపి శ్లోకే ✱హర్షామర్షభయోద్వేగైర్ముక్తః ఇత్యుద్వేగాభావస్య విహితత్వాత్, ✱యస్మాన్నోద్విజతే ఇత్యనేన భిన్నరీతిత్వప్రసఙ్గాచ్చేత్యభిప్రాయేణాహ-**యముద్దిశ్యే**తి। లోకగతోద్వేగకరకర్మ-నివృత్తిరపి నాస్య విధేయేతి విధేయం దర్శయితుం లోకస్య తథావిధకర్మాకరణే హేతుమాహ-**సర్వే**తి। యథా సర్వావిరోధత్వేన కర్మనిష్ఠం లోకో నిశ్చినుయాత్, తథాఽసౌ కర్మనిష్ఠోవర్తేతేత్యుక్తం భవతి। ✱యో న హృష్యతి న ద్వేష్టి(17) ఇతి వక్ష్యమాణాదత్ర హర్షాదేర్విషయభేదేన నివర్తకభేదేన చ వైషమ్యజ్ఞాపనాయాహ-**అత ఏవ కఞ్చన ప్రతీ**తి। **అత ఏవే**తి- ఉపకారాపకారాదిహేతుభేదాభావాదిత్యర్థః। **కఞ్చన ప్రత్యుద్వేగేనే**తి-భయాదేః పృథగుక్తత్వా-ద్భయకార్యభూతం కర్మ వా జుగుప్సా వాఽత్రోద్వేగః। ✱యస్మాన్నోద్విజతే ఇత్యాదివాక్యత్రయార్థసఙ్కలనేనాహ-**ఏవంభూతో** య ఇతి। పూర్వశ్లోకోక్తమైత్రత్వకరుణత్వాదిగుణగణాభావేఽపి లోకోద్వేగకరకర్మనివృత్తిమాత్రేణాపి ప్రీతో భవామీతి ✱సచేత్యాదినోచ్యత ఇత్యాహ-**సోఽపీ**తి॥ 15 ॥

సమానమైనమనసుగలిగియుండటం కంటే ఇక్కడ చెప్పబడే “లోకం భయంతో వణికించే కార్యమేదీ చేయకపోవటం” భిన్నమైనదని స్పష్టం. (**యః లోకాత్ న ఉద్విజతే**) ఎవడు లోకాన్నిచూచి భయంతో వణకడో. ఇతడు ఎవరికీ శత్రువు కాడు అని లోకం నిశ్చయించుకొన్నది గనుక, ఇతడిని గురించి లోకమంతా, భయంతో వణికించే పనిని దేనినీ చెయ్యదని భావం. తరువాతిపదంలో “**ఉద్వేగైర్ముక్తః**” అని భయంతో వణకకపోవటం ప్రత్యేకంగా చెప్పబడుతున్నదిగనుక దానికంటే భేదాన్ని చెప్పటానికి ఇక్కడ ఈవిధంగా తాత్పర్యార్థం గ్రహించబడింది. “లోకం ఇతడు భయపడి వణికే కార్యాన్ని చెయ్యదు” అన్నదాన్నికూడా ఇతడిగురించి విధించలేదుగనుక, ‘ఇతడు ఎవరికీ విరోధికాడు’ అని లోకంభావించే విధంగా ఇతడు నడచుకొనవలెను అని అర్థం చేసుకొనవలెను. ఇక ఈవిధంగా ఎవరికీ ఇతడు విరోధికాడుగనుకను, ఇతడు భయంతోవణికే కార్యాన్ని లోకంచేయకపోవటంవల్ల కలిగేగుణాలని చెప్తున్నది తరువాతిపదం– (**హర్ష–అమర్ష–భయ–ఉద్వేగైః ముక్తః**) ఈ కర్మయోగనిష్ఠుడికి ఒకడివలన సంతోషం, ఒకడిమీద కోపం, ఒకడివలన భయం, ఒకడివలన వణుకు అనేవేవీలేనివాడని భావం. ఉద్వేగశబ్దం భయాన్ని చెప్పేదే అయినా, ఇక్కడ భయాన్ని వేరుగా ఎత్తుకోలేదుగనుక భయంవలనకలిగే వణుకునో విసుగునో అర్థంగా చెప్పుకోవాలి. (**స చ మే ప్రియః**) వెనుకటి శ్లోకంలోచెప్పిన స్నేహం, కరుణ మొదలైన గుణాలు లేకపోయినా లోకంభయపడి వణికేకార్యాన్ని దేన్నీ చెయ్యనివాడుగనుక దానివలననే ఇతడు నాకు ఇష్టమైనవాడు అని భావం. 15

16.ప్రతిపదార్థం: **అనపేక్షః** = ఆత్మని తప్ప ఇతరములైన వస్తువులని దేనినీ కోరనివాడు, **శుచిః** = ఆహారశుద్ధిగలవాడు, **దక్షః** = (శాస్త్రాల్లో చెప్పబడిన క్రియలను చేయటంలో)సమర్థుడు, **ఉదాసీనః** = (ఇతరక్రియల విషయంలో) ఉదాసీనుడు, **గతవ్యథః** = (శాస్త్రీయక్రియలను చేయటంవలన తప్పకుండా కలిగే కష్టాలవలన) బాధచెందనివాడు, **సర్వారమ్భపరిత్యాగీ** = (శాస్త్రీయమైన కర్మలను తప్ప)ఇతరకర్మలన్నింటినీ ఆరంభించకనే వదలివేయువాడు **యః** = అయిన కర్మయోగనిష్ఠుడెవడో, **మద్భక్తః** = నామీద భక్తిగలవాడో **సః** = వాడు **మే ప్రియః** = నాకు ఇష్టమైనవాడు.

**భా॥ అనపేక్షః-ఆత్మవ్యతిరిక్తే కృత్స్నే వస్తున్యనపేక్షః, శుచిః-శాస్త్రవిహితద్రవ్యవర్ధితకాయః, దక్షః- శాస్త్రీయక్రియోపాదానసమర్థః, అన్యత్రోదాసీనః, గతవ్యథః-శాస్త్రీయక్రియానివృత్తావవర్జనీయ-శీతోష్ణపరుషస్పర్శాది దుఃఖేషు వ్యథారహితః, సర్వారమ్భపరిత్యాగీ-శాస్త్రీయవ్యతిరిక్తకర్మారమ్భపరిత్యాగీ, య ఏవంభూతో మద్భక్తః, స మే ప్రియః ॥ 16 ॥**

---

16.తా.చం.॥ ఆత్మాపేక్షత్వేన శాస్త్రీయమాత్రజాగరూకత్వం తద్వ్యతిరిక్తేష్వత్యన్తనిరీహత్వం చాహ-*అనపేక్ష ఇతి శ్లోకేన। ప్రస్తుతాధికారవిరోధవ్యుదాసాయ సామాన్యం విశేషే నియమయతి-**ఆత్మవ్యతిరిక్త** ఇతి। అన్యేషు సఙ్కోచకాభావాత్ **కృత్స్న** ఇత్యుక్తమ్। ఫలభూతస్య శుచిత్వస్య స్వరూపేణ విధాతుమశక్యత్వాత్తద్ధేతౌ తాత్పర్యమిత్యాహ-**శాస్త్రవిహితే**తి। అన్యవిషయసామర్థ్యస్యానుపయుక్తత్వాత్తదుపయుక్తానుష్ఠానసామర్థ్యం దక్షశబ్దేనాభి-ధీయత ఇత్యాహ-**శాస్త్రీయే**తి। విరోధపరిహారాయౌదాసీన్యం విహితవ్యతిరిక్తవిషయమిత్యాహ- **అన్యత్రోదాసీన** ఇతి। అవిహితాప్రతిషిద్ధేష్విత్యర్థః। అపక్షపాతిత్వమిహౌదాసీన్యం వదన్తః సమశ్శత్రౌ చేత్యాదివక్ష్యమాణపౌనరుక్త్యా-న్నిరస్తాః। నిషిధ్యమానవ్యథాప్రసఙ్గం దర్శయతి-**శాస్త్రీయక్రియానివృత్తా**వితి। విహితయోగారమ్భాదివ్యవచ్ఛేదా-యాహ- **శాస్త్రీయవ్యతిరిక్తే**తి। సాభిసంధికపరిత్యాగస్యాత్ర వివక్షితత్వాత్ మాధ్యస్థ్యరూపాదాసీన్యాద్భేదః। యద్వా నిష్ప్రయత్నతారూపోదాసీనత్వఫలం సర్వకర్మారమ్భపరిత్యాగః। కర్మాత్ర వాక్కాయవ్యాపారః। స ఏవారభ్యమాణత్వా-దారమ్భః। తస్యోపాదానం వా। ఏతదఖిలమపి మద్భక్తివిశిష్టతయైవ ప్రియత్వకారణమితి మద్భక్తశబ్దేన వివక్షితమిత్యాహ-య ఏవంభూతో మద్భక్త ఇతి॥ 16 ॥

---

వ్యా. ఆత్మనొక్కదానినే కోరుతున్నవాడుగనుక శాస్త్రాలననుసరించిన విషయాలమీదనే గురిగలవాడై, దానికి విరుద్ధమైనవాటిని పూర్తిగా సవాసనగా సంగములేనివాడితడంటున్నాడు ఈ శ్లోకంలో. (**అనపేక్షః**) ఆత్మను తప్ప ఇతరములనువేటినీ కోరనివాడు. ఇతడు ఆత్మను సాక్షాత్కరించుకొనేందుకు కర్మయోగాన్ని అనుష్ఠిస్తున్నవాడు గనుక ఇది సామాన్యంగా '**అనపేక్షః**' (కోరనివాడు) అని ఉన్నప్పటికీ, ఈ విధంగా అర్థం చెప్పబడుతున్నది. (**శుచిః**) ఆహారశుద్ధిగలవాడు. శుద్ధమైనవాడని దీనికి అర్థమైనా, ఆశుద్ధిని విధించటం సాధ్యంకాలేదుగనుక, దానిని కలిగించేవీ, శాస్త్రవిహితమైన ద్రవ్యాలతోనే శరీరాన్ని పెంచుకొనటమనే ఆహారశుద్ధి ఇక్కడ అర్థంగా చెప్పబడుతున్నది. (**దక్షః**) శాస్త్రవిహితమైన క్రియలనుచేయటంలో సమర్థుడు. ఇతరవిషయాల్లో సామర్థ్యం ఆత్మసాక్షాత్కారానికి ఇతడికి ఉపకరించదుగనుక దానికి ఉపకరించే శాస్త్రీయకర్మలలో సామర్థ్యం దీనికి అర్థంగా చెప్పబడుతున్నది. (**ఉదాసీనః**) ఇతరకర్మలలో సంగములేనివాడు. సామర్థ్యాన్ని చెప్పినవెంటనే దానికివిరుద్ధమైన ఔదాసీన్యాన్ని చెప్పటంవలన ఏ విషయాల్లో సామర్థ్యం చెప్పబడిందో దానికి ప్రతిగానున్న విషయాలలో ఔదాసీన్యాన్ని గ్రహించాలి గనుక ఈవిధంగా అర్థం చెప్పబడింది. శాస్త్రాల్లో విధించబడనివీ, వ్యతిరేకంగానివీ అయిన క్రియలలో సంగంలేదని భావం. "**ఉదాసీనః**"పదం పక్షపాతంలేకపోవటాన్ని చెప్తున్నదని కొందరు వ్యాఖ్యానించేరు. 18వ శ్లోకంలో '**సమః శత్రౌచ మిత్రే చ**" అని పక్షపాతరాహిత్యం స్పష్టంగా చెప్పబడుతున్నదిగనుక ఇక్కడ ఈవిధంగా అర్థం చెప్పుకోవాలి. (**గతవ్యథః**) శాస్త్రీయకర్మలను చేసేటప్పుడు తప్పించలేనిశీతోష్ణములను సహించలేని పరుషమైన స్పర్శాది దుఃఖములలో దుఃఖాన్ని పొందనివాడు. కర్మయోగనిష్ఠుడికి ఈ మనస్థితి అత్యావశ్యకమైనదని మొదటి షట్కంలో ఎత్తుకొనబడింది గదా! (**సర్వారమ్భపరిత్యాగీ**) శాస్త్రీయకర్మలకంటే ఇతరమైన కర్మలన్నింటినీ ప్రారంభించకనే వదలువాడు. "**సర్వారమ్భ**" అని సర్వసామాన్యంగా చెప్పినప్పటికీ, ఇతడికి విధించబడినకర్మయోగాదులను ఆరంభించటం ఇతడు వదలలేదుగనుక విధించబడని ఇతరకర్మలవిషయంగానే ఇది గ్రహించబడింది. "ఉదాసీనః" అన్నప్పుడు అటువంటి కర్మలవిషయంలో సంగరహితుడుగా ఉండాలని చెప్పబడింది. ఇక్కడ మనఃపూర్వకంగా వాటిని త్యజించటం చెప్పబడుతున్నది. కనుక పునరుక్తి లేదు. ఇక్కడ కర్మమనబడేది వాక్కాయములతో చేయబడే క్రియ. ఆ క్రియయే ఆరంభదశలో నున్నప్పుడు ఆరంభమనబడుతున్నది. ఆ క్రియను స్వీకరించటం ఆరంభమనబడు తుందని అర్థమన్నమాట. (**యో మద్భక్తః స మే ప్రియః**) ఎవడు ఈ విధంగాఉంటూ నామీద ప్రీతినిగలవాడో అతడు నాకు ఇష్టమైనవాడు (ప్రియమైనవాడు). ఈ గుణాలన్నీ నామీద ప్రీతితోచేరినవిగనుకనే నాకు సంతోషాన్ని ఇస్తున్నవి అని భావం. 16.

**యో న హృష్యతి న ద్వేష్టి న శోచతి న కాంక్షతి ।**
**శుభాశుభపరిత్యాగీ భక్తిమాన్ యస్స మే ప్రియః ॥** 17

**భా॥ యో న హృష్యతి-యన్మనుష్యాణాం హర్షనిమిత్తం ప్రియజాతం తత్ప్రాప్య యః కర్మయోగీ న హృష్యతి; యచ్చాప్రియమ్, తత్ప్రాప్య న ద్వేష్టి; యచ్చ మనుష్యాణాం శోకనిమిత్తం**

17.తా.చం.॥ అథ దైవాదాగతేష్వపి ప్రియాప్రియేషు శోకహర్షాద్యభావోఽనాగతేషు నిషిద్ధవ్యతిరిక్తేష్వపి వాఞ్ఛారహితత్వం తత్కారణత్యాగశ్చోచ్యతే- *యో న హృష్యతీతి శ్లోకేన। *హర్షామర్షేతి పూర్వం పురుషవిశేష-నిమిత్తం హర్షాదికం నిషిద్ధమ్; ఇహ త్వర్థలాభాదినిమిత్తమితి విశేష ఇత్యభిప్రాయేణాహ-**యన్మనుష్యాణామితి**। యచ్ఛబ్దవ్యాఖ్యానరూపేణ కర్మయోగీత్యనేన హర్షాభావహేతుస్సూచితః। ఆత్మవ్యతిరిక్తనిస్పృహో హ్యయమితి భావః। *అద్వేష్టా సర్వభూతానామిత్యుక్తాద్విశేషజ్ఞాపనాయాహ-**యచ్చాప్రియం తత్ప్రాప్యేతి**। హేత్వనాగమనే హర్షద్వేషశోకాదేరభావస్య సర్వజనసాధారణత్వాద్వికారహేతౌ సతి నిర్వికారత్వం హ్యస్య విధేయవిశేష ఇతి జ్ఞాపనాయ తత్తన్నిమిత్తకథనమ్। *మిథిలాయాంప్రదీప్తాయాం నమే కించన దహ్యతే(భా.రా.17.19)ఇతివత్। ప్రాప్తే కాఙ్క్షణీయత్వాభావాత్ **అప్రాప్తమి**త్యుక్తమ్। తథావిధం-యద్వినాశే శోకస్స్యాత్, తథాభూతమిత్యర్థః। ఏతేన

17. ప్రతిపదార్థం:యః న హృష్యతి = ఏ కర్మయోగనిష్ఠుడు (ప్రియమైన విషయములను చూసి) సంతోషించడో, న ద్వేష్టి = (ఇష్టంలేనివిషయాలను చూచి) ద్వేషించడో, న శోచతి = (ఇష్టమైనవాటిని పోగొట్టు-కొన్నప్పుడు) దుఃఖించటం లేదో, న కాంక్షతి = (ఇష్టమైనవాటిని కొత్తగా పొందాలని) కోరుకొనడో, యః = ఎవడు శుభాశుభపరిత్యాగీ = పుణ్యపాపకర్మలను సంపూర్ణంగా త్యజించేడో భక్తిమాన్ = (ఎవడు) నాయందు ప్రీతిని కలిగియుంటున్నాడో, సః = అతడు మే ప్రియః = నాకు ఇష్ట(ప్రియ)మైనవాడు.

వ్యా. విధివశంచేత పొందిన మధురమైన విషయాల్లో, అనిష్టమైన విషయాల్లోనూ క్రమంగా సంతోషాన్నీ దుఃఖాన్నీ పొందనివాడు, శాస్త్రాల్లో తీసిపారవేయలేని విషయాలు లభించనప్పుడు వాటిని కోరనివాడు, ఈ సుఖదుఃఖాలు, కోరిక అనేవాటికి కారణమైన పుణ్యపాపకర్మలను చేయనివాడు ఇతడని ఈ శ్లోకంలో అంటున్నాడు కృష్ణపరమాత్మ. (యో న హృష్యతి) లోకంలోనున్న ప్రాకృతమనుష్యులు ఏ ప్రియమైన విషయాలను పొంది సంతోషిస్తారో ఆ విషయాలను పొంది కర్మయోగనిష్ఠుడయిన ఇతడు సంతోషించడని భావం. 15వ శ్లోకంలో "హర్షామర్ష" అని ఆరంభించిచెప్పబడిన పురుషునిగురించి ఇతడికి సంతోషంలేదని చెప్పబడింది. ఇక్కడ అచేతనమైన శబ్దాదివిషయాలనిచెప్పే సంపదమొదలైనవాటినిగురించి ఇతడికి సంతోషంలేదని చూపబడుతున్నది. కనుక పునరుక్తి లేదు. **యచ్ఛబ్దం**చేత, ఇతడు కర్మయోగనిష్ఠుడుగనుక, ఇతడికి ఆత్మకంటే భిన్నమైనవిషయాల్లో సంతోషం, దుఃఖం, శ్రమ మొదలైనవిలేవని తెలుపబడుతున్నది. (యః న ద్వేష్టి) లోకంలోనున్న ప్రాకృతమనుష్యులు ఏ అప్రియమైన విషయాన్ని పొంది ద్వేషిస్తున్నారో, ఆ విషయాన్ని పొంది, కర్మయోగనిష్ఠుడైన ఇతడు ద్వేషించడని భావం. 13వ శ్లోకంలో 'అద్వేష్టా సర్వభూతానాం" అని చేతనులను గురించి ఇతడికి ద్వేషం లేదని చూపబడింది. ఇక్కడ అప్రియమైన అచేతనపదార్థాలను ద్వేషించడని చూపబడుతున్నది. కనుక పునరుక్తిలేదు. (యః న శోచతి) ఇతరమనుష్యులు భార్య, పిల్లలు, గృహము, సంపద మొదలైనవాటిని పోగొట్టుకొనినప్పుడు బాధపడిట్లు ఈ కర్మయోగనిష్ఠుడు వాటిని పోగొట్టుకొనినందుకు బాధపడడు అని భావం. సామాన్యజనులు ఆనందానికో దుఃఖానికో బాధకో కారణంలేనపుడు వాటినిపొందరు. కారణమున్నప్పుడుకూడా ఇతడువాటిని పొందనే పొందడనేది ఇతడి విశిష్టత. 'వికారరహితౌ సతి విక్రియన్తే యేషాం న చేతాంసి త ఏవ ధీరాః" (వికారంచెందటానికి కారణమున్నపుడు ఎవరిమనసు వికారముచెందటంలేదో వారే ధీరులు)అని చెప్పబడుతున్నదిగదా! కర్మయోగనిష్ఠుడైన జనకచక్రవర్తి **కూడా** "**మిథిలాయాంప్రదీప్తాయాం న మే కించన దహ్యతే** (భార.రాజధర్మ. 17.19) అని చెప్పేడుకదా! (యః న కాఙ్క్షతి) ఏవస్తువును నష్టపోతే శోకం కలుగుతుందో ఆ వస్తువు లభించనప్పుడు దానిని కావాలని కోరడు. ఇది లభిస్తే తరువాత మరొకప్పుడు దీనిని నష్టపోయినపుడు బాధపడవలసి వస్తుందని తెలిసినవాడుగనుక

**భార్యాపుత్రవిత్తక్షయాదికం, తత్ప్రాప్య, న శోచతి; తథావిధమప్రాప్తం చ న కాంక్షతి; శుభాశుభపరిత్యాగీ- పాపవత్పుణ్యస్యాపి బన్ధహేతుత్వావిశేషాదుభయపరిత్యాగీ; య ఏవంభూతో భక్తిమాన్, స మే ప్రియః॥17॥**

***సమశ్శత్రౌ చ మిత్రే చ తథా మానావమానయోః ।***
***శీతోష్ణసుఖదుఃఖేషు సమస్సఙ్గవివర్జితః॥*** ***18***
***తుల్యనిన్దాస్తుతిర్మౌనీ సన్తుష్టో యేనకేనచిత్।***

శోకాదినివృత్తౌ హేతుస్సూచితః । యథోక్తం భగవతా పరాశరేణ-*యావతః కురుతే జన్తుస్సంబంధాన్మనసః ప్రియాన్। తావన్తోఽస్య నిఖన్యన్తే హృదయే శోకశఙ్కవః॥ (వి.1.17.66) ఇతి। శుభాశుభశబ్దయోర్మఙ్గలతదితరమాత్ర-విషయతయా **ప్రయోగేఽపి** మఙ్గలత్వాద్యాకారతాఽపి పుణ్యాద్యాకారరూపత్వేనైవేతి తన్నిషేధే తాత్పర్యమ్। తత్ర పాపస్య దూరనిరస్తత్వాత్ దృష్టాన్తార్థం తదుపాదానమిత్యభిప్రాయేణాహ- **పాపవత్పుణ్యస్యాపీ**తి। స్వర్గాదిహేతోః పుణ్యస్యాపి ముముక్ష్వపేక్షయా పాపత్వమేవేతి సూచితమ్। శాస్త్రవేద్యమనిష్టసాధనం హి పాపమ్। శ్రుతిశ్చ-*న సుకృతం న దుష్కృతమిత్యుక్త్వా సర్వే పాప్మానోతో నివర్తన్తే(ఛాం.8.4.1) ఇతి నిగమనేన సుకృతస్యాపి పాప్మతా మాహ ॥ 17 ॥

దానినికోరటం లేదని భావం. "**యావతః కురుతే జన్తుః సంబంధాన్ మనసః ప్రియాన్। తావన్తోస్య నిఖన్యన్తే హృదయే యోగశఙ్కవః॥**" (వి.పు. 1.17.66) మనుష్యుడు ఎంతవరకు మనసుకు ప్రియమైన సంబంధాలను కలిగించుకొంటాడో, అంతవరకు అతడు తనమనసులో బాధపడటానికి విత్తనంవేసుకొంటున్నాడు)అని పరాశర మహర్షికూడా సాదించేరు గదా! "**యాదనిన్ యాదనిన్ నీఙ్గి యాన్ నోతల్ అతనిన్ అతనిన్ ఇలన్** – ఏయే పదార్థాలమీద ఆశపెట్టుకొనటంనుండి విడిపించుకుంటాడో ఆయాపదార్థాలనుగురించి వాడు దుఃఖాన్ని పొందడు" (తిరుక్కురళ్–341)అని తిరువళ్ళువర్ కూడా దీన్నే చెప్పేరుకదా! ఈ విధంగా విధివశంచేతవచ్చిన ప్రియాప్రియమైన వస్తువులమీద సంతోషం, ద్వేషం, బాధ, లభించకపోయిన ఇష్టమైన వాటిమీద ఆశ, ఇవేమీ ఇతడికి లేవని చూపబడింది. ఇక తరువాతిపదంచేత ఈ ప్రీతి, ద్వేషం, బాధ, ఆశ అనేవి కలగటానికికారణమైన పుణ్యపాపకర్మలను ఇతడు త్యజించటాన్ని చూపుతున్నాడు– (**శుభాఽశుభ పరిత్యాగీ**) పుణ్యపాపకర్మలను పరిత్యజించినవాడు. ఇతడికి పాపకర్మలను చెయ్యటానికి అవకాశమే లేదుగనుక ఇక్కడ దాన్ని చెప్పటం కేవలం దృష్టాన్తానికే. ఇనుపసంకెల వంటిది పాపం, బంగారుగొలుసువంటిది పుణ్యం, సంసారబంధానికి తేడాలేకుండా కారణమౌతున్నవిగనుక రెండువిధాలకర్మలూ త్యజించవలసినవే అని భావం. పాపంవలెనే పుణ్యంకూడా ఇతడికి త్యజించదగినవేననే కారణంచేతనే ఛాందోగ్యోపనిషత్తు "**న సుకృతమ్ న దుష్కృతమ్**" అని పుణ్యపాపాలు రెండింటినీ అని ఆరంభించి "**సర్వే పాప్మానః అతో నివర్తన్తే**"(8.4.1) అన్నిపాపములు ఇతనికి తొలగుతున్నవి) అని పూర్తిచేయటంతో ఇతడికి ఇష్టమైన మోక్షానికి ఆటంకమేకావటంవలన పుణ్యపాపాలు రెండింటినీ పాపమనే నిర్దేశించింది. (**యః భక్తిమాన్ స మే ప్రియః**) ఈవిధంగా ఉంటూ నామీద భక్తికలిగియుంటున్నవాడు ఎవడో అతడు నాకు ప్రియమైనవాడు. 17.

18,19.ప్రతిపదార్థం: ***శత్రౌ చ మిత్రే చ సమః*** = (దగ్గరనున్న)శత్రువుమీదను, మిత్రుడిమీదను సమానముగా చూపే మనసుగలవాడు, ***తథా*** = ఆవిధముగా ***మానావమానయోః (సమః)*** = గౌరవమునూ, అవమానమునూ (సమానముగా భావించుమనసుగలవాడు) ***శీతోష్ణ సుఖదుఃఖేషు సమః*** = చల్లదనమును, వేడిగానుండుటను, ప్రీతిని, అప్రీతిని సమానముగాభావించు మనసుగలవాడు, (దీనికి కారణమేమనగా), ***సఙ్గవివర్జితః*** = దేనియందును ఆశ లేనివాడు ***తుల్యనిన్దాస్తుతిః*** = నిందలను, పొగడ్తలను సరిసమానముగాభావించు మనసుగలవాడును, ***మౌనీ*** = (ఇతరులు కీర్తించునపుడును, నిందించునపుడును) సమాధానము చెప్పకనుండువాడును, ***యేనకేనచిత్ సన్తుష్టః*** = ఆకస్మికముగా లభించిన అల్పవస్తువులచేతను తృప్తిని పొందువాడును ***అనికేతః*** = గృహము మొదలైనవాటియందు సంగము లేనివాడును, ***స్థిరమతిః*** = ఆత్మసాక్షాత్కారమును పొందవలెనను నిశ్చయముగలవాడును, ***భక్తిమాన్ నరః*** = నాపై ప్రీతిగలవాడునగు మనుష్యుడు ***మే ప్రియః*** = నాకు ప్రియమైనవాడు.

**అనికేతస్స్థిరమతిర్భక్తిమాన్మే ప్రియో నరః** 19

**భా॥ అద్వేష్టా సర్వభూతానాం(13) ఇత్యాదినా శత్రుమిత్రాదిషు ద్వేషాదిరహితత్వముక్తమ్; అత్ర తేషు సన్నిహితేష్వపి సమచిత్తత్వం తతోఽప్యతిరిక్తో విశేష ఉచ్యతే। ఆత్మని స్థిరమతిత్వేన**

---

18,19.తా.చం.॥ *సమశ్శత్రౌ చేత్యాదినా శ్లోకద్వయేన బహువిధం సహేతుకం సామ్యముచ్యతే; తత్ర పునరుక్తిమాశఙ్క్య పరిహరతి **అద్వేష్టే**తి। సన్నిహితస్వరూపమానావమానాదిద్వన్ద్వాన్తరసహపాఠవశాదత్ర శత్రుమిత్రయోరపి సన్నిహితయోర్వివక్షా। సన్నిధిర్హి వికారమతిశయేన జనయతి। **తతోఽప్యతిరిక్త** ఇతి। దూరస్థసన్నసాధారణాత్ అద్వేషమాత్రాదతిరిక్త ఇత్యర్థః। క్వచిదపి సఙ్గవర్జితత్వాచ్ఛీతోష్ణాదిషు సమత్వమ్। నిన్దాస్తుత్యోః ఫలభూతామర్షానురాగాదిరహితత్వాన్నిష్ఫలత్వవేషేణ తుల్యత్వమ్। *మౌనీతి నాత్ర మననం వివక్షితమ్, స్థిరమతి-రిత్యనేనైవ సిద్ధత్వాత్; మునిర్మననశీలః, తస్య భావో మౌనమిత్యప్రసిద్ధార్థతా చ స్యాత్; నాపి సమస్తశబ్దానుచ్చారణం, తస్యాత్యన్తాపేక్షాభావాత్, సఙ్కీర్తనాదివిధేశ్చ; న చ కాలవిశేషాదినియతమౌనవ్రతం, తస్యోపయుక్తత్వేఽపి పూర్వోత్తర-సంగత్యభావాత్; నిన్దన్తం హి నిన్దన్తి లౌకికాః, స్తువన్తం చ స్తువన్తి; తతః ప్రసక్తనిన్దాస్తోత్రప్రతిక్షేపపరత్వమేవోచితమ్।

---

వ్యా. ఈ రెండు శ్లోకాల్లోనూ, స్నేహితులు, శత్రువులు, మానావమానాలు, శీతోష్ణాలు, సుఖదుఃఖాలు, నింద, స్తుతి అనే పలురకాలద్వంద్వాల్లో సమానబుద్ధిగలవాడుగా ఉండటం, వాటికి కారణం వివరించబడు తున్నాయి. (**సమః శత్రౌ మిత్రే చ**) దగ్గరనున్న స్నేహితులు, శత్రువుల విషయంలోకూడా ఇష్టమో ద్వేషమో చూపకుండా సమమనస్కుడై యుండేవాడు. "**అద్వేష్టా సర్వభూతానామ్**"(13)తో ఆరంభించి, సాధారణంగా శత్రువులమీద ద్వేషం, స్నేహితులమీద ఇష్టం అనేవి లేనివాడు అని చెప్పబడింది. ఇక్కడ దగ్గరగానున్న శత్రువులు, మిత్రులవిషయంలోకూడా ఇచ్ఛాద్వేషాలు లేకపోవటమనే విశేషం చెప్పబడుతున్నది. కంటికి కనబడని వీరిమీద చాలామందికి ఇచ్ఛాద్వేషాలు లేకపోవటం ఉండవచ్చు. దగ్గరగానున్న వీరి విషయంలో ఇచ్ఛాద్వేషాలు లేకపోవటం అరుదైనదిగదా! ఆ విశేషంకూడా ఇతడికి ఉన్నదని చెప్పబడుతున్నది. కనుక, 13వ శ్లోకంతో దీనికి పునరుక్తి లేదు. "**సమః శత్రౌ చ, మిత్రే చ**" అని ఇక్కడ శత్రుమిత్రులు సాధారణ్యంగా ఎత్తుకొనబడినప్పుడు దగ్గరనున్న శత్రుమిత్రులే చెప్పబడటమేమిటి? అంటే మానావమానాలు, శీతోష్ణాలు, సుఖదుఃఖాలు, నిందాస్తుతులు, అనేవి దగ్గరగానున్న ద్వంద్వాలతోకలిపి చెప్పబడటంవలన శత్రుమిత్రశబ్దంకూడా దగ్గరగానున్నవారిని చెప్పటమే ఉచితం. (**తథా మానావమానయోః సమః**) ఆవిధంగానే ఇతరులుతమను గౌరవించటాన్నీ, అవమానించటాన్నీ సరిసమానంగా భావించే మనస్సుగలవాడు. (**శీతోష్ణ సుఖదుఃఖేషు సమః**) శీతోష్ణాలు, సుఖదుఃఖాలు అనేవాటిలోకూడా సమదృష్టితోనే ఉండేవాడన్నమాట. వీటన్నింటికీ కారణాన్ని చెప్పుతున్నది తరువాతి పదం- (**సంగవివర్జితః**) స్వేతరములైనవాటన్నింటియందును సంగములేనివాడు. శబ్దాదివిషయాల్లో సంగముంటే వాటినివదలి, శత్రుమిత్రుల విషయంలో, మానావమానాలవిషయంలో శీతోష్ణసుఖదుఃఖాలవిషయంలో అతడు సమానమైన దృష్టిగలవాడు కాకపోవచ్చు.సంగం లేనందువలన దానికి అవకాశంలేదని భావం. (**తుల్యనిందాస్తుతిః**) నిందలకీ, స్తుతులకీ కూడా సమానమైన దృష్టిగలవాడు. తనని నిందించటంవలన కోపమో, స్తుతించటంవలన ఆదరమో లేవుగనుక నిందాస్తుతులకు ఫలంలేకపోవటాన్నిబట్టి వాటిలో సమానమైన దృష్టిగలవాడని భావం. దీనివలన కలిగేదాన్ని చెప్పున్నది తరువాతిపదం-(**మౌనీ**) ఇతరులు స్తుతించినప్పుడు, నిందించినప్పుడూ సమాధానంచెప్పకుండా యుండేవాడు. లౌకికులు తనను నిందించినవాడిని నిందిస్తారు. స్తుతించినవాడిని స్తుతిస్తారు. నిందాస్తుతులలో సమానమైన మనస్సుగలవాడయితే ఇతడు అలా చెయ్యలేదని భావం. "**మౌనీ**" అనే పదంచేత ఆత్మవిషయమైన మనస్సును చెప్పవచ్చుకదా అంటే, ముస్ముందు "**స్థిరమతిః**' అనే పదంతోనే అది సిద్ధించబోతున్నది గనుక, ఇక్కడ దాన్ని చెప్పవలసిన అవసరం లేదు. అంతేకాక "**మునిః మననశీలః, తస్య భావః మౌనమ్**" అని మననంచేసే మునియొక్క లక్షణంగా మౌనాన్నిచెప్పటం అప్రసిద్ధమైన అర్థం. ఏమాటనీ చెప్పకుండా ఉండటమే ఇక్కడ మౌనం అని చెప్పబడుతున్నదని చెప్దామనుకుంటే, అలాచెప్పటంలో ఇక్కడ ప్రయోజనమేమీలేదు. సంకీర్తనం మొదలైనవాటిని

**నికేతనాదిష్వసక్త ఇత్యనికేతః తత ఏవ మానావమానాదిష్వపి సమః; య ఏవం భూతో భక్తిమాన్, స మే ప్రియః॥ 18,19 ॥**

**భా॥ అస్మాదాత్మనిష్ఠాద్భక్తియోగనిష్ఠస్య శ్రైష్ఠ్యం ప్రతిపాదయన్ యథోపక్రమముప-సంహరతి-**

---

*సన్తుష్టో యేనకేనచిదితి మౌనిత్వే హేత్వన్తరపరత్వమ్; అన్యథా *సన్తుష్టస్సతతం యోగీతి పూర్వోక్తేన పునరుక్తి-ప్రసఙ్గాత్। యదృచ్ఛయాఽఽగతైర్యత్కిఞ్చిద్ద్రవ్యైరసన్తుష్టో హి సాపేక్షతయా స్తుతిపూర్వం కఞ్చన యాచతే, అదాతారం చ ద్విష్యాద్వా, అన్యస్తుతితాత్పర్యేణ వా నిన్దతి। స్థిరమతిత్వస్య ప్రకరణవిశేషితం విషయం దర్శయన్ సర్వస్యోపరి నిర్దిష్టస్య తస్య సాక్షాత్పరంపరయా వా పూర్వోక్తసమస్తహేతుత్వం చ దర్శయతి-**ఆత్మనీ**తి। నికేతననిషేధస్య క్షేత్రాదినిషేధోపలక్షణతయా ఆదిశబ్దః। అత్ర *సమ ఇతి ద్వౌ పరివ్రాడ్విషయావితి **యాదవప్రకాశో**క్తస్య న లిఙ్గం పశ్యామః। శత్రుమిత్రసామ్యాదిగుణానాం ముముక్షౌ గృహస్థేఽప్యవశ్యంభావాత్; అనికేతత్వస్య చ *నచాపి రమ్యావసథప్రియస్య (ఆప.10.6) ఇత్యాదిన్యాయేన నిస్సఙ్గతయాఽపి నిర్వాహాత్। గృహస్థాదిషు నికేతసద్భావ-నిషేధస్యానుపకారకత్వాత్, తత్సద్భావస్య క్వచిద్యోగాద్యుపకారకత్వసంభావనయా చ తత్సఙ్గమాత్రమేవ నిషేధ్యతయా వివక్షితమితి దర్శయితుమ్ అసక్త ఇత్యుక్తమ్। అత ఏవ *అద్వేష్టేత్యాదీనాం సర్వేషామప్యక్షరోపాసక-సంన్యాసివిషయత్వం శఙ్కరోక్తం నిరస్తమ్। క్వచిత్సక్తస్య హి స్వరూపతస్సుకత్వరహితైర్మానాదిభిః ప్రీత్యాదికమ్; అతః క్వచిదపి సఙ్గాభావాన్మానాదిషు సమత్వమిత్యాహ-**తత ఏవే**తి। పూర్వశ్లోకేష్వివాత్రాపి। యత్తచ్ఛబ్దాధ్యాహారే-ణోద్దేశ్యవిధేయాంశవిభాగం దర్శయతి-**య ఏవంభూతో భక్తిమాన్స మే ప్రియ** ఇతి॥ 18,19 ॥

---

ఇతడికి విధించటమున్నది. కొన్ని దేశకాలాల్లో దానికి ప్రయోజనమున్నప్పటికీ, పూర్వాపరపదాలతో చేరదు. కనుక, పూర్వాపరపదాలననుసరించి వెనుక చెప్పినట్టు అర్థం చెప్పాలి. ఇతడు మౌనిగాఉండటానికి మరొక కారణాన్ని చూపుతున్నది తరువాతి పదం- (**సన్తుష్టో యేనకేనచిత్**) అనుకోకుండా లభించిన అల్పవస్తువులతోకూడా తృప్తిపొందేవాడు. ఇలా తృప్తిపొందనివాడైతే ఒకవస్తువుని కోరి ఒకడిని స్తుతించి యాచించబోతాడు. ఇలా ఇది పూర్వపదానికి కారణాన్ని చూపేదిగనుక, "**సన్తుష్టస్సతతం యోగీ**" అని 14వ శ్లోకంలో చెప్పినదానితో పునరుక్తి లేదు. (**అనికేతః**) ఈవిధంగా అల్పపదార్థాలతో తృప్తిచెందేవాడైనా, తరువాతి పదంలో చెప్పినట్టు ఆత్మయందు మనస్సుని స్థిరంగా పెట్టేవాడుగనుక గృహం, భూమి, మొదలైనవాటిలో సంగంలేనివాడు. ఈ గొప్పతనాలన్నింటికీ కారణాన్ని చెప్తున్నది తరువాతి పదం-(**స్థిరమతిః**) ఆత్మయందు నిశ్చయంగా స్థిరంగా ఉండేవాడు. ఇందుచేతనే, ఇతడు, గృహాదులలో సంగంలేనివాడుగా, అల్పసంతోషిగా, మౌనిగా, శత్రుమిత్రులు, మానావమానాలు, శీతోష్ణాలు, సుఖదుఃఖాలు, నిందాస్తుతులు అనేవాటిలో సమమనస్కుడని భావం. ఈ రెండు శ్లోకాలనీ సన్యాసి విషయంగా యాదవప్రకాశులు వ్యాఖ్యానించటం ఏవిధంగా చూసినా సమర్థనీయంగా లేదు. ఇక్కడ చెప్పడిన ద్వంద్వాల్లో సమమనస్కుడవటం మోక్షాన్నికోరే గృహస్థుడికీకావలసినదే కదా! "**అనికేతః**" అని గృహంలేని సన్యాసినే చెప్తున్నదని చెప్పటమూ సరికాదు. "**న చాపి రమ్యావసథప్రియస్య**" (ఆపస్తంబధర్మ) (అందమైన ఇంటిమీద సంగమున్నవానికి (మోక్షము లేదు)) అని చెప్పినట్లు ఇంటిమీద పట్టున్నవాడినికూడా ఆ పదం చెప్పవచ్చు. ఇక్కడ అనికేతత్వం(ఇంటిపై సంగం లేకపోవటం) చెప్పటంలో ప్రయోజనమేమీ లేదు. గృహస్థులకికూడా మోక్షాదులు కర్మజ్ఞానయోగాలకు ఉపకరిస్తున్నవి. కనుక, ఇక్కడ అనికేతశబ్దంచేత గృహాదులయందు సంగంలేకపోవటాన్నే అర్థంగా గ్రహించటం తగియుంటుంది. ఆ కారణంగానే 13వ శ్లోకంనుండి ఇంతవరకు ఉన్న అన్ని శ్లోకాలూ అక్షరోపాసకుడైన సన్యాసినిగురించినవని శంకరులు చెప్పటం నిరసించబడుతున్నది. (**భక్తిమాన్ మే ప్రియో నరః**) ఈవిధంగా నున్న కర్మయోగంచేతనే నామీద భక్తిని ఎవడు కలిగియుంటాడో అతడు నాకు ప్రియమైనవాడు. వెనుకటిశ్లోకాల్లోవలెనే **యత్తచ్ఛ**బ్దాలను అధ్యాహరించుకొని ఉద్దేశ్యవిధేయాలను ఈవిధంగాగ్రహించవలెను. 18,19

**యే తు ధర్మ్యామృతమిదం యథోక్తం పర్యుపాసతే।**
**శ్రద్ధధానా మత్పరమా భక్తాస్తేఽతీవ మే ప్రియాః ॥** **20**

**॥ ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు భక్తియోగో నామ ద్వాదశోఽధ్యాయః ॥ 12 ॥**

**భా॥ ధర్మ్యం చామృతం చేతి ధర్మ్యామృతం, యే తు ప్రాప్యసమం ప్రాపకం భక్తియోగం, యథోక్తం- *మయ్యావేశ్య మనో యే మాం (2) ఇత్యాదినోక్తేన ప్రకారేణ, ఉపాసతే; తే భక్తాః అతితరాం మమ ప్రియాః ॥ 20 ॥**

---

20.తా.చం.॥ అధ్యాయోపక్రమే ప్రశ్నపూర్వకం భక్తియోగనిష్ఠస్య అక్షరనిష్ఠాచ్ఛ్రైష్ఠ్యం హ్యుక్తమ్; భక్తియోగా-శక్తిప్రసఙ్గేన అక్షరయోగస్య పరంపరయా భక్తియోగసాధనత్వం తదపేక్షితగుణాశ్చోక్తాః; అథాధ్యాయారమ్భగతప్రశ్నో-త్తరం ప్రపఞ్చితం నిగమయతీత్యాహ-**అస్మాదితి**। *మయ్యావేశ్య మనో యే మామ్(2)ఇతి శ్లోకోఽయం చైకార్థ ఏవ హ్యుపలభ్యత ఇత్యభిప్రాయేణ-**యథోపక్రమ**మిత్యుక్తమ్। తత్ర *నిత్యయుక్తాః ఇత్యుక్త ఏవార్థోఽత్ర *మత్పరమాః ఇత్యుచ్యతే। తత్ర *శ్రద్ధయా పరయోపేతాః ఇత్యుక్తమ్; అత్ర తు *శ్రద్ధధానాః ఇతి। తత్ర *తే మే యుక్తతమా మతాః ఇత్యుక్తమ్; అత్ర తు తత్ఫలిత్వేన *భక్తాస్తేఽతీవ మే ప్రియాః ఇత్యుచ్యతే। అతస్స ఏవార్థోఽత్రోపసంహ్రియతే। అస్య చాధికార్యన్తరపరత్వే తుశబ్దవిశేషణాదయో హేతవః పూర్వమేవోక్తాః। అనేనైవ చ శ్లోకేన మధ్యమషట్కప్రధానార్థభక్తియోగోపసంహారశ్చ కృతో భవతి। *ధర్మ్యామృతమిత్యనేన వివక్షితమాకారద్వయం వక్తుం తదుపయుక్తం కర్మధారయత్వం దర్శయతి-**ధర్మ్యం చామృతం చే**తి। ధర్మాదనపేతం ధర్మ్యమ్। అతోఽత్ర

---

20.ప్రతిపదార్థం: ***యే తు*** = ఎవరైతే ***ధర్మ్యామృతం ఇదం*** = ప్రాపకముగను, ప్రాప్యముగను ఉన్న ఈ భక్తియోగమును ***యథోక్తం*** = ఈ అధ్యాయపు రెండవశ్లోకములో చెప్పినట్లు ***పర్యుపాసతే*** = బాగుగా అనుష్ఠించు చున్నారో, ***శ్రద్ధధానాః*** = శ్రద్ధగలవారై ***మత్పరమాః*** = ఎల్లప్పుడును నన్ను చేరియుండుటనే కోరుతున్న ***తే భక్తాః*** = ఆ భక్తులు ***మే*** = నాకు ***అతీవ ప్రియాః*** = చాలా ప్రియమైనవారు.

వ్యా. ఇంతవరకు ఏడు శ్లోకాలతో ఆత్మనిష్ఠుల లక్షణాలు చెప్పబడినాయి. ఆరంభంలో చెప్పినదానివలె ఈ ఆత్మనిష్ఠుడికంటె భక్తియోగనిష్ఠుడి శ్రైష్ఠ్యం చెప్పి, ఈ అధ్యాయపు 2వశ్లోకంలో చెప్పినట్లుగనే ఈ శ్లోకంలోకూడా చెప్పి అధ్యాయాన్ని పూర్తి చేస్తున్నాడు. మధ్యను ప్రాసంగికంగా భక్తియోగంలో శక్తిలేనివాడికి ఆత్మనిష్ఠ అనేది భక్తియోగాన్ని సాధించియిస్తుందని చెప్పి, ఆత్మనిష్ఠుడికి కావలసిన గుణాలనీ చెప్పేడన్నది గుర్తించదగును. 2వశ్లోకంలో "**నిత్యయుక్తాః**" అని చెప్పినదానినే ఇక్కడ "**మత్పరమాః**" అని చెప్తున్నాడు. "**శ్రద్ధయా పరయోపేతాః**" అని అక్కడచెప్పినదానినే ఇక్కడ "**శ్రద్ధధానాః**"అని చెప్తున్నాడు. అక్కడ "**తే మే యుక్తతమాః**" అన్నదాన్నే "**భక్తాస్తే అతీవ మే ప్రియాః**" అని ఇక్కడ వివరిస్తున్నాడు. ఈవిధంగా ఆరంభంలో చెప్పినదాన్నే ఇక్కడ పూర్తిచేస్తున్నాడని తెలుస్తున్నది. (**యే తు**) ఎవరు అయితే. **తు**శబ్దం వెనుకటి ఏడు శ్లోకాలతో చెప్పబడిన ఆత్మనిష్ఠుడికంటే భిన్నమైన వాడితడని చూపుతున్నది. మున్ముందు ఇతడికి ఈ శ్లోకంలో చెప్పబడిన గొప్పదనాలు, ఇదివరకు చెప్పబడిన ఆత్మనిష్ఠుడికంటే గొప్పవాడైనభక్తియోగనిష్ఠుడే ఇతడని స్పష్టంచేస్తున్నవి. మధ్యమషట్కంలో చివరిశ్లోకమైన ఇది, మధ్యమషట్కంలో ముఖ్యంగా చెప్పబడే భక్తియోగపు ఉపసంహారముకూడ అవుతున్నది. (**ధర్మ్యామృతం ఇదం**) "**ధర్మ్యం చ అమృతం చ ధర్మ్యామృతమ్**" అనే కర్మధారయసమాసంచేత ప్రాపకంగానూ, ప్రాప్యంగానూ ఉండేది ఈ భక్తియోగం అని అర్థాన్నిస్తున్నది. "**ధర్మాత్ అనపేతం ధర్మ్యమ్**" అని ధర్మాన్ని అతిక్రమించనిది "**ధర్మ్యం**" అనబడుతున్నది గనుక, ఈ పదం సాధనాన్ని చెప్తున్నది. కనుక "**అమృతమ్**" అనే మరొకపదం మోక్షసాధనాన్ని చెప్పకుండా అమృతంవలె మధురమైన ప్రాప్యమును చెప్తున్నది. (**యథోక్తం పర్యుపాసతే**) "**మయ్యావేశ్య మనో**

॥ ఇతి శ్రీభగవద్రామానుజవిరచితే శ్రీమద్గీతాభాష్యే ద్వాదశోऽధ్యాయః ॥ 12 ॥

ధర్మ్యశబ్దేన సాధనత్వవచనాదమృతశబ్దేనామృతసాధనత్వాత్ఫలవదేవ భోగ్యత్వం వివక్షితమిత్యాహ-**యే తు ప్రాప్యసమమితి**। **యథోక్త**మితివ్యాఖ్యేయపదోపాదానమ్। ప్రసఙ్గాగతకర్మయోగోక్తేర్వ్యుదాసాయ **మయ్యావేశ్యే**త్యాదికముక్తమ్। పూర్వోక్తానామన్యేషామపి భక్తత్వమస్తీతి తద్వ్యవచ్ఛేదాయ **తే భక్తా** ఇతి విశిష్యతే। పూర్వేషు ప్రియత్వముదారత్వప్రయుక్తమ్? అస్మింస్తు స్వాభిమతాన్తరాత్మత్వప్రయుక్తమ్। అతో హ్యతీవ ప్రియత్వమిహోక్తమ్। ఉక్తం చ ప్రాగేవ-ఉదారాస్సర్వ ఏవైతే జ్ఞానీ త్వాత్మైవ మే మతమ్(7.18) ఇత్యాద్యుపక్రమ్య, ✱స మహాత్మా సుదుర్లభః(7.19)ఇతి। ఏతేన ✱అద్వేష్టేత్యాదినా ప్రక్రాన్తం ధర్మజాతం ✱యే తు ధర్మ్యామృతమితి శ్లోకేనోపసంహ్రియత ఇతి పరోక్తం నిరస్తమ్, భిన్నాధికారవిషయత్వస్య వ్యక్తితత్వాత్ ॥ 20 ॥

ఇతి శ్రీమద్గీతాభాష్యటీకాయాం తాత్పర్యచన్ద్రికాయాం ద్వాదశోऽధ్యాయః॥ 12 ॥

---

**యే మామ్**" అని 2వ శ్లోకంలో చెప్పబడినట్లు భక్తియోగాన్నిబాగా అనుష్ఠిస్తున్న భక్తియోగనిష్ఠులెవరో అని వివరిస్తున్నది. మధ్యన ఆత్మనిష్ఠమొదలైనవి ప్రాసఙ్గికంగా వచ్చినవే గనుక, "**యథోక్తం**" అని ప్రధానంగా చెప్పబడిన భక్తియోగాన్ని ఎత్తుకొనటమే ఉచితం. (**శ్రద్ధధానాః**) "**శ్రద్ధయా పరయోపేతాః**" అని 2వ శ్లోకంలో చెప్పినట్లుగనే గొప్పశ్రద్ధతోనున్నవారు. (**మత్పరమాః**) "**నిత్యయుక్తాః**" అని 2వశ్లోకంలో చెప్పినట్లు నాతో సర్వదా చేరియుండాలని కోరుతున్నవారు అన్నమాట. ఐశ్వర్యకైవల్యనిష్ఠులవలెనే సర్వేశ్వరుడిని వీరు, సాధనంగామాత్రమే కోరకుండా మోక్షమందు సర్వదాపొందదగిన ప్రాప్యంగానూ, ప్రాపకంగానూకూడా పరమాత్మని ఆరాధిస్తున్నవారు. (**తే భక్తాః**) వెనుకచెప్పిన ఆత్మనిష్ఠులకు, ఐశ్వర్యాదినిష్ఠులకు భక్తి ఉన్నా, వీరే అసలైన సిసలైన భక్తులు. (**మే అతీవ ప్రియాః**) నాకు చాలాప్రియమైనవారు. తమప్రాప్యానికి నన్నుసాధనంగా భక్తియోగాన్ని అనుష్ఠిస్తున్న వీరు, నాకు ప్రియమైనవారు. నన్ను ప్రాప్యంగా గలవారుగనుక, వీరు నాకు చాలా ప్రియమైనవారు. "**ఉదారాస్సర్వ ఏవైతే జ్ఞానీత్వాత్మైవ మే మతమ్**" (7.18) అని చెప్పినట్లుగా, తాము కోరుతున్న నన్ను పొందటానికి నన్నే ఆశ్రయించే ఉదారులుగనుక వారు నాకు ఇష్టులు. నన్నుతప్ప వేరొకరిని తెలియనివారు, నాకే ధారకులు అయిన ఆత్మలై యున్నారు గనుక, వీరు నాకు చాలా ఇష్టమైనవారు. "**స మహాత్మా సుదుర్లభః**"(7.19) అని నాకును లభించటానికి అరుదైనవారుకదా వీరు అని భావం. ఈ విధంగా "**తు**"శబ్దంచేతనూ, విశేషణములచేతను ముందరి ఏడుశ్లోకాలతో చెప్పబడేవారికంటే వీరువేరైనవారని తెలియటంవలన, "వెనుకటి ఏడు శ్లోకాల ఉపసంహారమే ఈ శ్లోకం' అని శంకరులు వ్యాఖ్యానించటం ఈ విధంగా కుదరదని తెలుస్తున్నది కదా! 20

ఈ విధంగా ఈ అధ్యాయంలో ఆత్మనిష్ఠకంటే భక్తియోగంతాలూకు శ్రేష్ఠతని, భక్తియోగానుష్ఠానానికి శక్తిలేనివాడు స్వీకరించవలసిన గుణాలనూ, వాటికీ శక్తిలేనివాడికి కర్మయోగంతో ఆత్మదర్శనానికి ప్రయత్నించాలనిన్నీ, కర్మయోగాన్ననుష్ఠించేవాడు స్వీకరించవలసిన గుణాలను, ఆత్మనిష్ఠుడికంటే భక్తినిష్ఠుడిమీదనే పరమాత్మకి చాలాప్రీతి అనిన్నీ చెప్పబడినవి. ఈవిధంగా ఈ మధ్యమషట్కంలో మనస్వామియైన సర్వేశ్వరుడి యథార్థమైన అనుభవం కలగటానికి, జ్ఞానంతోనున్న కర్మయోగంచేత కలిగే భక్తియోగం చెప్పబడినట్లయ్యెను.

శ్రీకృష్ణస్వామిదాసునిచేత సులభమైన తమిళంలో రచించబడి, శ్రీభాష్యం అప్పలాచార్యస్వామివారి శిష్యపరమాణువు శ్రీనివాసరామానుజదాసుడిచేత తెలుగులో అనువదించబడిన, గీతార్థవివరణంలో పన్నెండవ అధ్యాయం సంపూర్ణమైనది.

# గీతాశ్లోకార్థసంగ్రహం
## పన్నెండవ అధ్యాయం.

| శ్లో. | అర్థం |
|---|---|
| 1. | "భగవదుపాసకులు,ఆత్మోపాసకులు అనే రెండురకములవారిలో ఎవరు తమఫలాన్ని తొందరగా పొందుతారు?" అనే అర్జునుడి ప్రశ్న. |
| 2. | " నన్నే ప్రాప్యంగా భావించి ఉపాసించేవారు ఆత్మోపాసకులకన్న శ్రేష్ఠులు" అని కృష్ణపరమాత్మ సమాధానం. |
| 3-5. | వెనుక చెప్పిన జ్ఞానికంటే కైవల్యనిష్ఠుడి అల్పత్వాన్ని కృష్ణుడు వివరించటం. |
| 6,7. | తనను ఉపాసించేవారు శ్రేష్ఠులు అని వెనుక చెప్పినదానిని కృష్ణుడు దృఢీకరించటం. |
| 8. | "నువ్వు నామీద భక్తితోనుండు" అని అర్జునుడికి విధించటం. |
| 9. | "నామీద దృఢంగా మనసుపెట్టటం సాధ్యంకాకపోతే నా కల్యాణగుణాలను అనుసంధించటమనే అభ్యాసయోగంద్వారా భక్తిని పొందవచ్చును" అని చెప్పటం. |
| 10. | "అభ్యాసయోగానికి శక్తిలేకపోతే, నా విషయమైన కర్మలను చేయటంలో అభినివేశంకలిగియుంటే తొందరలో అభ్యాసయోగం పొంది భక్తిని కలిగియుండి నన్ను పొందవచ్చును" అని చెప్పటం. |
| 11. | "భక్తియోగానికి శక్తిలేనివాడు దానిని సాధించియిచ్చే ఉపాయపరంపరలో పరాకాష్ఠయైన కర్మయోగాన్ని అనుష్ఠించవలెను" అని చెప్పటం. |
| 12. | 9,10,11 శ్లోకాలను వివరించటం. |
| 13-19. | ఫలంమీద కోరికలేకుండా, చేయబడే కర్మయోగంలో ఊనికతోనున్నవాడు స్వీకరించవలసిన గుణాలను వివరించటం. |
| 20. | భక్తినిష్ఠుడు తనకు చాలా ఇష్ట(ప్రియ)మైనవాడు అని చెప్పటం. |
| | **పన్నెండవ అధ్యాయంలోని గీతాశ్లోకాల అర్థసంగ్రహం పూర్తియైనది** |